
TELUGU

VOLUME ELEVEN

# The Voice of Truth

# సత్యవాణి

## International




దేవుని అంత్య క్రియలు
పేజి - 12

దేవుడు నిద్రపోవునా
పేజి - 19

సువార్తతో వెళ్ళు
పేజి - 27

మత-శాఖములకు సంబధములేని క్రైస్తవ్యము
పేజి - 40

దేవుడిచ్చిన బహుమానము
పేజి - 58

మన భవిష్యత్ శరీరము
పేజి - 64

జాలరియైన పేతురు
పేజి - 75



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL


## STAFF

*Editor-in-Chief:* J.C. Choate

*Managing Editor:* Byron Nichols

*Layout Editors:* Betty Burton Choate
Joshuva Goutam

*Art Consultant:* Steven B. Choate

*Computer Consultant:* Bradley S. Choate

*Associate Editors for Foreign Editions:*

Roger Dickson, South Africa

Sunny David, India

Joshuva Goutam

Henry Kong, Singapore

Reuben Emperado, Phillippines

Stephen Randall, Australia

Rod Kyle, New Zealand

## STAFF WRITERS:

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Bames
Wayne Barrier
Roy Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carer
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Colley
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dedersheck
David Deffenbaugh
Clarence DeLoach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Jerry Dyer
Earl Edwards
Demar Elam
Reuben Emperado
A. Flaxman
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Gary C. Hampton
Jack Harriman
John Harris
W. Douglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May. Jr.
Bill McFarland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northem
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
William Woodson



**THE VOICE OF TRUTH INTERNATIONAL** is published by churches of Chirst as a non-profit effort. J.C. Choate (editor) P.O. Box 72, Winona, MS 38967, U.S.A.; Phone: 601-283-1192; Fax: 601-283-1191.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్**

Telugu Edition
Managing Editor : Joshua Gootam
P.O.Box - 80, Kakinada.
A.P. - 533001, India


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.


FOREIGN EDITONS:
All -Africa, South Africa, Malawi, India, Srilanka, New Zealand, Australia, Philippines, Singapore, Malaysia and Trinidad.

# విషయ సూచిక

## దేవుడు


| | | |
|---|---|---|
| దేవుడున్నారు | - | 9 |
| నేనెందుకు దేవుని నమ్ముదును | - | 10 |
| దేవుని అంత్య క్రియకు వెళ్లుట | - | 12 |
| దైవ దుఃఖము | - | 14 |


## ఋజువులు


| | | |
|---|---|---|
| విశ్వం యొక్క క్రమం | - | 16 |
| దేవుని ఉనికి ప్రత్యేకత | - | 17 |
| దేవుడు నిద్రపోవునా? | - | 19 |


## యేసుక్రీస్తు


| | | |
|---|---|---|
| గొప్ప నైతిక బోధకుడు మాత్రమేనా? | - | 20 |
| యేసును ఆరాధించుట | - | 22 |


## దేవుని గ్రంథము


| | | |
|---|---|---|
| బైబిలు ఒక ప్రత్యేక వర్తమానము | - | 25 |
| లేఖనములు ఆత్మీయావేశములా? | - | 26 |
| సువార్త | - | 27 |
| వాక్యమును ప్రకటించుట | - | 29 |


## క్రైస్తవ జీవితము


| | | |
|---|---|---|
| క్రీస్తుబోధలో నిలిచియుందము | - | 28 |
| సువార్తతో వెళ్లు | - | 31 |
| దానినుండి తొలగకూడదు | - | 33 |
| క్రొత్త నిబంధన లేఖకులు | - | 34 |
| శ్రేష్టమైన వాగ్దానములు | - | 36 |

నీవు క్రీస్తు వాడవా? - 38
మతశాఖలకు సంబంధించని క్రైస్తవ్యము - 40
దేవుని ప్రజలను వర్ణించుట - 42
నీవు క్రైస్తవునిగా ఎందుకు వుండాలి? - 44

## సంఘము

స్థానిక సంఘముకై దేవుని నమూనా? - 46
క్రొత్త నిబంధన సంఘము, దాని ఆరాధన - 48
నిజసంఘము ఏది? - 49
పరలోకాశీర్వాదము - 50
నీవురాజ్య విత్తనము విత్తుచున్నావా? - 52

## క్రైస్తవ కుటుంబము

కుటుంబ విలువలు ప్రాముఖ్యమా? - 53
ఒక కుటుంబ నిశ్చయత - 55
పరలోక రాజ్య పౌరులు - 56
దేవుడిచ్చిన బహుమానము - 58
బిడ్డలను పెంచుట ఎట్లు - 59

## క్రియలో క్రైస్తవ్యం

దేవుని ప్రత్యేక ప్రజలు - 60
పరిశుద్ధ పరచబడుట అనగా నేమి? - 62
మన భవిష్యత్ శరీరము - 64
దేవుడు పాపిని ఎట్లు ఆకర్షించును? - 66
అపొస్తలులు ఎందుకు కనిపెట్టిరి? - 68
అహంకారము యొక్క మూల్యము - 70
బేషరతు ప్రేమ యొక్క పరిమితులు - 72

**బైబిలు వ్యక్తులు**


కొర్నేలీ: "ఇక్కడ కూడి యున్నాము" – 74

జాలరియైన పేతురు – 75

యోనా – 78


**ప్రత్యేక అంశములు**


"అది నీ యిష్టం" – 81

మానవుని ఆకలి – 83

విశ్వాస మూలికలు – 84

ఎవరు గమనించుచున్నారు? – 87

గొప్ప ఆజ్ఞ – 90

Grace and Truth - 4

What should We Preach - 7

In the circle of my arms - 11

Happy Mourners - 15

All the grass will wither - 18

Was the Message spoken by God - 24

Don't Quit Preaching - 32

There is naught this side of Heaven - 37

I have Finished the race - 45

Christ is - 73

A Father's Prayer - 86



# GRACE AND TRUTH

*J.C.CHOATE*
*EDITOR-IN-CHIEF*

Grace simply defined is unmerited favor, a gift not earned or even deserved.

Chirst explained grace in these well-known words, "For God so loved the world, that he gave his only begotten Son, that whosoever believeth in him should not perish, but have everlasting life. For God sent not his Son into the world to condemn the world; but that the world through him might be saved" (John 3:16,17). Paul explained it like this, "But God commendeth his love toward us, in that, while we were yet sinners, Christ died for us" (Romans 5:8).

The Apsotle continued by saying, "For all have sinned and come short of the glory of God; Being justified freely by his grace through the redemption that is in Christ Jesus..."(Romans 3:23,24). "For as by one man's disobedience many were made sinners, so by the obedience of one shall many be made righteous. Moreover the law entered, that the offense might abound, But where sin abounded, grace did much more abound: That as sin hath reigned unto death, even so might grace reign through righteousness unto eternal life by Jesus Christ our Lord" (Romans 5:19-21). "For sin shall not have dominion over you: for ye are not under the law, but under grace" (Romans 6:14). Along with this, remember that John wrote, "For the law was given by Moses, but grace and truth came by Jesus Christ" (John 1:17). Reading on with the words of Paul, he said, "For you know the grace of our Lord Jesus Christ, that, though he was rich, yet for your sakes he became poor, that ye through his poverty might be rich"(2 corinthians 8:9).

In other words, all of these verses are saying that we were in sin, lost, without hope, unable to save ourselves or to do enough good works to earn our salavation. Furthermore, keeping the law (law of moses) or living alone could not save us. Rather, it took the death of Christ, the shedding of His blood, and the grace and mercy extended through that gift to make it possible for us to be saved in this world and in the world to come.

Paul explained it like this: "For by grace are ye saved through faith; and that not of yourselves: it is the gift of God: Not of works, lest any man should boast" (Ephesians 2:8,9). Please note that he says we are saved by grace **(God'part)** through faith **(man's part).**

But someone might argue that while God's part is grace, man doesn't really have a part. Certainly, as Paul went on to state, we cannot save ourselves or be saved by doing the works of the law, but still man has a part. The Bible nowhere teaches that salvation is by grace alone or by faith alone. God's Grace is there in that He has provided the means of salvation is by grace alone or by faith alone. God's grace is there in that He has provided the means of Faith is also thare in that we must believe in God, and accept the sacrifice that Christ made for us , to the extent that we will obey the Lord's will and remain faithful to Him.

Even when we have obeyed His commands to be saved and to be added to His church, so that we can worship Him in sprit and in truth and live the faithful Christian life, these things alone are not enough to save us. After we have done all that God requires, still, if we are saved, it will be by the grace of God.

But even all the grace of God cannot save us if we refuse to obey His will and walk in His ways all the days of our life. Paul not only says in Ephesains 2:8,9 that we are saved by grace through faith, but he goes on to say in Ephesains 2:10, "For we are his workmanship created in Christ Jesus unto good works, which God hath before ordained that we should walk in them"

In Titus 3:37, Paul wrote, "For we ourselves also were sometimes foolish, disobedient, deceived, serving divers lusts and pleasures, living in malice and envy, hateful, and hating one another. But after that the kindness and love of God our saviour toward man appeared, Not by works of righteousness which we have done, but according to his mercy he saved


us, by the washing of regeneration and renewing of the Holy Ghost; Which he shed on us abundantly through Jesus Christ our saviour; That being justified by his grace, we should be made heirs according to the hope of eternal life." The inspired writer is saying that man was lost, but because of the love, grace, and mercy of God, and because of man's obedience to God in being washed (baptized) and receiving the gift of the Holy Spirit (Mark 16:1; Acts 2:38), then he is saved by the grace of God and has the hope of eternal life. Paul also stresses that this is not accomplished by the works of our own righteousness but by the mercy and grace of God. Again, that grace covers us only as we comply with the Lord's will.

Some are prone to teach that we are saved by the grace of God only separate and apart from anything that we might do. There are others who reason that the religious world is not perfect, and neither are we as the Lord's people, and therefore, God's grace will finally save everyone, regardless of their error. These are false views of the Lord's teaching. There is a great deal of difference between the way God deals with His imperfect children who have been scripurally born into His family, and with thsoe who have not ever experienced that new birth.

Paul could have used the same reasoning in his time concerning false teachers, and all of those in error, but he did not. Rather, he said of the Galatians, "I marvel that ye are so soon removed from him that another; but there be some that trouble you, and would pervert the gospel of Chirist. But though we, or an angel from heaven, preach any other gospel unto you than that which we have preached unto you, let him be accursed. As we said before, so say I now again, If any man preach any other gospel unto you than that you have received, let him be accursed"(Galatians 1:7-9).

From these scriptures we must conclude that grace will not cover ignorance of the truth, our failure or refusal to obey it, religious error, or unfaithfulness.

God has therefore extend His grace to us and provided salavation for us, but we must believe in Him enough to accept the salavation He offers. Even after we do all that He requires of us, still it will take His grace to give us a home in heaven. If we refuse to comply with His will, however, not even His grace can give us that eternal reward.



# WHAT SHOULD WE PREACH

***Byron Nichols***
***Managing Editor***

As people belonging to God, having been bought with the blood of His Son, we will undoubtedly want to please and honor Him wiht our preaching and teaching. But the qustion is - just what does He want preached?

In trying to answer this question, I don't want to be guilty of being overly simplistic, but I do believe that there is a very simple answer to this vitally important question. The apsotle Paul furnishes the answer:

"I charge you therefore before God and the Lord Jesus Christ, who will judge the living and the dead at His appearing and His kingdom: **Preach the word!** Be ready in season, out of season. Convince, rebuke, exhort with all longsuffering and teaching. for the time will come when they will not endure sound doctine, but according to their own desires, because they have itching ears, they will heap up for themselves teacheres; and they will turn their ears away from the turth, and be turned aside to fables' (2 Timothy 4:1-4).

Here we have our answer - **"Preach the Word!"** But almost immediately another question arises - why preach the word? there are three good reasons which come to mind at once. (1) Because God said to. That ought to be sufficient by God, it reveals to some extent the mind of the Lord (2 Timothy 3:16). The other reason that we will mention here is (3) because the Word is for our benefit (2 Timothy 3:17). The inspired Scriptures have been given to us so that, as men of god, we can be complete, mature, fully developed, "thoroughly equipped for every good work".

People of God must be people of God's Word. Preachers who faithfully preach the Word help their hearers become able to rightly devide the Word, to hadle it properly (2 Timothy 2:15). The Word has the power to mould and shape our lives in such a way that we can be an honor to Him. The Word is able to save our souls (James 1:21). This happens when we become submis-

sive and obedient to the Word as it instructs us.

The Word is what we need to hear, and once we learn to let it govern our lives, we will actually **desire** to hear the Word, rather than the flowery speeches of men who are willing to compromise themselves and the truth in order to attract and please people.

Why would one who loves god prefer to listen to messages that do not come from the Word, especially when Jesus makes the emphatic point that His words willl be the basis for judgment in the last day (John 12:48)? Paul certainly understood the significance of what Jesus said. In Galatains, chapter one, he strongly warned against the preaching of any gospel which was different from what he had been preaching. It isn't hard at all to determine what he had been preaching. We can read it for ourselves in the book of Acts, and in the New Testament letters which he wrote. He faithfully and consistently preached the Word and only the Word! This made it possible for Paul to honestly say to the elders of the church in Ephesus, 'Therefore tesify to you this day that I am innocent of the blood of all men. For I have not shunned to declare to you **all the counsel of God** " (Acts 20:26,27).

Some object, saying that those who emphasize the Word tend to be hard, intolertant, inconsiderarte, and unloving. There is absoluetly no excuse for abusing the Word (or the hearers) by using it as a club or a weapon with wich to hurt people. Nothing could be further from the purpose of God. But, friends, it is very possible to preach the Word in such a way as to be properly described as kind, compassionate, tender, and loving. I know this is true. Go with me back to Acts 20 and notice verses 36-38. These men to whom Paul had declared "all the counsel of God" were now weeping greatly, falling on his neck and kissing him, and showing their great sorrow after learning that they would apparently never see him again in this life. Through his preaching and his life Paul had shown them that he cared very deeply for them, and that feeling was then returned to him. So it is very possible to boldly "preach the Word" and not be unloving, unkind, uncaring. Rather, I believe that truly preaching the Word is indeed being caring, kind and loving .

Preachers, love the Lord and those to whom you preach enough to "preach the Word," doing so with courage, conviction, and boldness, but always with love (Ephesians 4:15). Elders, insist that nothing but the Word be preached, and see to it that your congregations once again perodically hear sermons on basic, fundamental Bible doctrines. Christians, study the Word, and commend those preachers and elders who are faithful in preaching and standing for the same.

# దేవుడున్నారు
## (God is!)

-Flavil Nichols

శూన్యము నుండి శూన్యము వచ్చునను నది వాస్తవము. దీనిని నిరూపించ వసరం లేదు. యేమీలేని సమయం ఒకప్పుడు ఉంటే, ఇప్పుడు కూడ యేమీ ఉండ కూడదు. గాని యేదో ఒకటి వున్నది! గనుక యేదో ఒకటి ఎల్లప్పుడు ఉండెను.

నిర్జీవమైన, మృతమైన, శక్తిహీనమైన, జ్ఞాన శూన్యమైన 'పదార్థము' ఎల్లప్పుడు యుండెనని నాస్తికులు మనలను నమ్మింప జూస్తారు.

దీనికి భిన్నముగా బైబిలు సూచించు యెహోవా దేవుడే ఎల్లవేళల యుండెనని బైబిలు బోధించు చున్నది. "దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు తన్ను వెదకువారికి ఫలములు దయచేయు వాడ నియు నమ్మవలెను" (హెబ్రీ 11.6). "యుగ యుగములు నీవే దేవుడవని'' బైబిలు ప్రకటించుచున్నది (కీర్తన 90:2). ఆయన శాశ్వతుడైన దేవుడు (ద్వితీ 33:27).

అవును బైబిలు సూచించుదేవుడు గతంలో ఎంత నిత్యుడో, భవిష్యత్తులో కూడ అంతే నిత్యుడు. "నేను, నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేడని'' ఆయన చెప్పెను (యెషయా 43:11). అందువలన "నీ దేవుడైన యెహోవాకు మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింప వలెనని'' ఆయున ఆజ్ఞాపించెను (మత్తయి 4:10).

ఆది ఎప్పుడుండెనో అప్పుడే దేవుడుండెను. నాస్తికులకు భిన్నంగా "ఆదియందు దేవుడు" ఉండెనని నమ్ముట న్యాయబద్ధమైనది. తనకుతానే యున్నవాడు సర్వజ్ఞానియు, సర్వశక్తిమంతుడునైయుండి భూమ్యాకాశములను సృజించెను (ఆదికా 1:11).

బైబిలు బోధించు దేవుడీయన. పాపులను రక్షించుటకు యేసు క్రీస్తు మానవావతారియై ఈ లోకమునకు రాక ముందు పాతనిబంధనలో ఆయన తన్ను తాను బయలు పరచుకొనెను. అదే దేవుడు ఈ లోకంలో యున్న సర్వ సృష్టికి, మానవులందరికీ తన కుమారుడైన యేసు క్రీస్తు ద్వారా నేడు మాటలాడుచున్నారు (హెబ్రీ 1:1-2).

-ఫ్లేవిల్ నికల్స్

# దేవుని నేనెందుకు నమ్ముదును?

## (Why I Believe in God?)

- Roy Palmer

వాస్తవానికి అనేకులు దేవుని యందు నమ్ముదురు. వారు బ్రతికి యుండుట ఎంత వాస్తవమో దేవుడున్నాడనుట కూడ వారికి అంతే వాస్తవం. "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని బైబిలు చెప్పుచున్నది. (కీర్తన 53:1). అయితే దేవుని యందు నమ్ముటకు బలమైన కారణాలున్నాయా? దేవుడు లేడను కొనుటకు కూడ వాస్తవాలు లేవా?

మొదటిగా, దేవుని గూర్చి మాట్లాడు కొనునప్పుడు మన అభిప్రాయ మేమిటి? "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను'' అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా 1:1). అందువలన దేవుడు మన సృష్టికర్త. "యుగ యుగములు నీవే దేవుడవు" అని కీర్తనా కారుడు వ్రాసాడు (కీర్తన 90:2). ఆయన నీతి యుగ యుగములు నిలుచును. ఆయన మన తీర్పరి, మనకు ధర్మ శాస్త్రము నిచ్చినవాడు కూడ. "యెహోవా అనంత జ్ఞాని యగు దేవుడు. ఆయనే క్రియలను పరీక్షించువాడు" (I సమూ 2:3).

"యెహోవా మనకు న్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మనరాజు. ఆయన మనలను రక్షించును" (యెషయా 33:22). "దేవుడు ఆత్మయై యున్నాడు" (యోహాను 4:24). "దేవుడు వెలుగై యున్నాడు'' (I యోహాను 1:5). "దేవుడు ప్రేమయై యున్నాడు" (I యోహాను 4:16).

అయితే సర్వశక్తియు, సృష్టి కర్తయు, నీతిమంతుడును, నిత్యము వుండు దేవుని యందు నమ్ముటకు గల కారణాలేమిటి? ఈ విశ్వము, భూమి, మానవుని ఉనికి మొదలగు నవియే వాటి సృష్టికర్తను తెలియజేయు చున్నవి. గనుక ఆద్యంతములు లేని ఎవరో ఒకరు ఎల్లవేళలా యున్నారు. ఏలయనగా ఏదీలేని ఒకానొక కాలమున్నది. అటు తరువాతనే సృష్టి అంతయు కలిగింది. ఏమీ లేకుండా యేదీరాదు. అట్లనుట సమంజసం. అందువలన కారణ సంభూతుని ఉనికి అత్యవసరం. ఆయనే దేవుడు.

రెండో కారణం యేమంటే, ఈ విశ్వంలోను, ఈ లోకంలోను యున్న క్రమ పద్ధతియే. క్రమపద్ధతి యొక్క ఉనికిని ఎవరు కాదన లేరు. ఈ విశ్వంలో సూర్యుడు, చంద్రుడు, భూమి, నక్షత్రము, కోటానుకోట్ల అట్టి గ్రహములు, వాటి క్రమ ప్రకారమైన చలనం ఆశ్చర్యం. సమయ ప్రకారమైన వాటిచలనంతో ఏ గడియారము సరిపోదు. ఒక గడియారము లోని వివిధ భాగము

లన్నియు వాటంతట అవే కలిగి అవి ఖచ్చితంగా సమయాన్ని సూచించే యంత్రము వలె ఏర్పడెననుట ఎంత అసమంజసమో అట్లే ఈ విశ్వము, దానిలోని సంగతులన్నీ సృష్టికర్త లేకుండా కలిగెననుట కూడా.

మానవుని నైతిక జ్ఞానమే దేవునియందు విశ్వాసముంచుటకు మరొక కారణం. తప్పు ఒప్పుల పరిజ్ఞానం పశువు లకు లేదు. మానసిక వికాసం, సంస్కృతుల ప్రభావం ఇందులో యున్నను, అది సార్వజనికం.

ఈ బ్రహ్మాండమైన భౌతిక ప్రపంచాన్ని కలిగించగల శక్తి, లేక వ్యక్తి ఎవరో ఒకరు ఉండి యుండాలి. పరిజ్ఞానం వున్నది గనుక దాన్ని యిచ్చిన సర్వజ్ఞాని ఒకరు ఉండి యుండాలి. క్రమము, పద్ధతి, జ్ఞానము, అంతరాత్మ మొదలగునవి యున్నాయి గనుక వాటిని కలుగ జేసిన వారెవరో యున్నారు. ఆయనే దేవుడు. ఇందు విషయమై బైబిలు యిచ్చుజవాబు ఖచ్చితం!

– రోయ్ పామర్

## In the Circle of My Arms

You came into the circle
of my arms
Those many years ago
And I held you there.
And loving you.
Drying Your tears
And brushing away the hurt.
Life decrees that children
must grow up
And leave a mother's care
I cannot reach you now
So, instead.
I trust you to the circle of
God's
greater arms....
But the ache is there for you,
The loneliness, the love,
And I feel an emptiness
without you near
In my hurting heart
I think of God who also holds
His children
In his care.
No law demands that
Ever
Must His own outgrow His
arms
Yet, some, in blindness
Wander off into the world
And wrap themselves in sin
Beyond His reach.
I think of how I hurt
In longing
For those beyond my care;
And I think
How God must hurt
When those He loves
Walk on.
Beyond the circle of His arms,
Beyond His furthest reach
And die somewhere out there
Alone

**- Betty Burton Choate**
**A World Apart**

# "దేవుని అంత్య క్రియలకు వెళ్ళుట!"

## (Going to God's Funeral)

- Ancil Jenkins

మార్టిన్ లూథరు తరచు నిస్పృహకు (depression) గురియవుతు యుండేవాడు. సవరణోద్యమమును గూర్చిన ఒక సందర్భములో అతడు బహు దుఃఖా క్రాంతుడై నిస్సహాయునివలెయుండెను. అతని భార్య దాన్ని చూచి అంత్యక్రియలలో ధరించే నల్లటి వస్త్రములు ధరించి ఏడ్చుట మొదలు పెట్టెను.

మార్టిన్ లూథరు ఆశ్చర్యపడి "ఎందుకు ఏడ్చుచున్నావు?'' అని ఆమెనడిగెను. అందుకామె "ఆయనతో బహుగా చింతించ వలసిన కారణం ఒకటి యున్నది. పరలోక మందున్న దేవుడు చనిపోయెనని" చెప్పెను!

వెంటనే లూథరు అసలు సంగతి గ్రహించగలిగెను. ఆ మాటలకు తన భార్యను గద్దించవలెనని అనుకొనుచుండగా, నిజానికి అతడే ఆమె వలె ప్రవర్తించు చుండెనని గ్రహించాడు. అతని సంశయము లు, నిస్పృహ, నిస్సహాయత, దుఃఖము ఇవన్నీ దేవుని యందు, ఆయన శక్తి ప్రేమలయందు కొరవడిన విశ్వాసము వలననే కలిగెను. దేవుడు చనిపోయినట్లు అతడు ప్రవర్తించు చుండెను.

దేవుడు చనిపోయెనని దీనిని చదివే వారు ఎవరు అంగీకరించరు. ఆయన సజీవుడై పాలించుచున్నాడని మనం నమ్ముచు న్నాము. 1960లలో "దేవుడు చనిపోయెననే" సిద్ధాంతమొకటి బయల్వెడలెను. అట్టి దేవదూషణను అనేకులు వ్యతిరేకించిరి. మార్షల్ కీబుల్ అను క్రీస్తు సంఘ సువార్తకుని ఒకడు ''దేవుడు చనిపోయెనని'' నీవు విన్నావా? యని అడుగగా, "ఆయన రోగియై యుండెనని కూడ నేను వినలేదే!" యని జవాబిచ్చెను.

అయినను, నేడు మనం దేవుని అంత్యక్రియలకు వెళ్లుచున్నామా? లేదు, లేదు అను మాటలతో మనం నివారించుచున్నను, లూథరు వలె మన క్రియలను బట్టి ఆయన మరణించినట్లు చెప్పుటలేదా? ఆయన సజీవుడు, ప్రేమించుచున్నాడు, మనలను నడిపించుచున్నాడని మనం చెబుతాం. గాని మన క్రియలు దానికి భిన్నముగా యుంటే, ఆయన మృతి జెంది యుండియుండాలి లేదా మనం మేషధారులం! ఆయన చనిపోయినట్లు గానే ఈ లోకం జీవించుచున్నది. అది విచారం. గాని ఆయనను ప్రేమించుచు

న్నామని చెప్పుకొనే మనం ఈలోకస్థుల వలెనే జీవిస్తే అది ఇంకెంత విచారకరం? ఆయన సజీవుడై యున్నాడని నమ్ముచు, ఆయన మృతి జెంది నట్లే మనం ప్రవర్తిస్తే, మనం దేవుని అంత్య క్రియలకు వెళ్లుచున్నట్లు ప్రవర్తించు చున్నాము.

ఆయనను మనం ఎంత మట్టుకు ఘన పరుచుచున్నాము? ఎంతమట్టుకు స్తుతించు చున్నాము? మనం స్తుతి గీతములను పాడకుండా యుంటే, ఆయనకు అవఘనత కాదా? వారం అంతా మనం వాడుకొని, ఆయననారాధించుటకు కేటాయించిన సమయాన్ని కూడ దొంగిలించితే, ఆయనకు అవఘనత కాదా? మన క్రియల ద్వారా ఆయనను ఘనపరచుచున్నామా? మన మాటలు, చేతలు, శరీరములోని ప్రతి అవయువము ఆయన నామమును ఘనపరచుచున్నదా? (రోమా 12:1-2, I కొరింథీ 6:19-20; 10:31).

అన్నీ మంచికే జరుగునని చెప్పడం సులభమే. నిజానికి రోమా 8:28లో చెప్ప బడినది యిదికాదు. "దేవుని ప్రేమించు వారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" అని చెప్పబడియున్నది. ఈ వచనము యొక్క మూల భాషలో "మేలు కలుగుటకై దేవుడు సమస్తమును సమకూర్చి జరిగించుచున్నాడని" యున్నది (Foot Note చూడుము). "దేవుడు జరిపించుచున్నాడు" అనునది ముఖ్యం. ఆయనను ప్రేమించి, ఆయన చిత్త ప్రకారము జీవించువారి జీవితాలలో ఆయన సజీవుడై యున్నారు. చురుకుగా పాల్గొనుచున్నారు. ఆయనను వెంబడించుటకు ఇష్టపడువారికాయన ద్వారము తెరచును. తన బిడ్డల అవసరాలను ఆయన తరుచు తీర్చును. ఆయన సజీవుడై యున్నారు!

గతంలో కంటే నేడాయన వేరుగా పనిచేయుచుండుటవలన ఆయన మారి పోయినట్లు కాదు. తమస్థానములో నక్షత్ర ములను నిలిపి వాటన్నిటిని పేర్లు పెట్టి పిలుచుచున్నవాడు ఇంకను పాలించు చున్నాడు. ఈ విశ్వాన్ని ఆయనే అదుపులో యుంచినవాడు. నేడు ఆయా ప్రభుత్వాలను, వాటి సిద్ధాంతాలలోను కలుగుచున్న మార్పులు ఇంకెవరు సాధించగలరు?

ఆయన ఇంకను సజీవుడై యున్నట్ల యితే, క్రైస్తవులు ఆయన సజీవుడైనట్లుగానే ప్రవర్తించాలి, జీవించాలి, ప్రకటించాలి. దానికి భిన్నంగా ప్రవర్తిస్తే ఆయన మరణించి నట్లే యగును!

– ఏన్సిల్ జెంకిన్స్

# దైవదుఃఖము

(Divine Grief))

- Frank Chesser

దేవుడు తాను సృజించిన మానవులను గూర్చి ఏమాత్రము చింతలేక, పట్టించు కొనకుండా, యున్నవాడుకాదు. ఆయన పరలోకంలో యుంటు తన బిడ్డల నుండి వేరు పరచుకొని యున్నవాడు కాదు. మానవుల యెడల ఆయనకున్న భావములు లోతైనవి.

అందువలన "యేసు కన్నీళ్లు విడి చెనని" మనం చదువుతాము (యోహాను 11:35). యేసు పరిసయ్యుల యొక్క అవిశ్వాసమును గూర్చి ఆందోళన జెంది "వారి హృదయకాఠిన్యమునకు దుఃఖపడెను" (మార్కు 3:15). "ఆయన మన బలహీనతల యందు సహానుభవము కలిగినవాడు" (హెబ్రీ 4:15). "పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి" యని పౌలు క్రైస్తవులను హెచ్చరించెను (ఎఫెసీ 4:30). నిజానికి చెప్పాలంటే దేవుడు కన్నీళ్లు విడుచుచున్నారు.

ఆహ్వానము మేరకే హోషేయ దేవుని హృదయంలో ప్రవేశించాడు. "నీవు పోయి వ్యభిచారము చేయు స్త్రీని పెండ్లాడుమని" దేవుడతనికి చెప్పెను (హోషేయ 1:2). వ్యభిచారము వల్ల పుట్టిన పిల్లలను అతడు తీసికొనవలెను. కొంతకాలనికి అది ఫలించెను. హోషేయ పెండ్లి చేసికొనిన గోమెరు ముగ్గురు పిల్లలనుకని వారిని, అతనిని కూడ విడిచి పెట్టి పాపపు మార్గమున ప్రవర్తించెను. తత్ఫలితముగా తన యౌవ నమును, అందమును కోల్పోయి ఒక బానిస యొక్క విలువ ఆమెకు కట్టబడెను (హోషేయ 3:1-2).

హోషేయ గోమెరును ప్రగాఢముగా ప్రేమించెను. అతడు క్షమాహృదయం గలభర్త, శ్రద్ధ గల తండ్రి. గాని గోమెరు అతని ప్రేమను నిర్లక్ష్యం చేసి దుఃఖపు మేకులను అతని హృదయంలో గ్రుచ్చెను. నిజానికి ఆమె ప్రవర్తన యొక్క రోదనము రాత్రంతా వీధులలో వినబడుచు యుండెను.

దేవుడు ఇశ్రాయేలీయులను ప్రేమిం చెను. జాతి జన్మ రక్తములో పడియుండగా దేవుడామెను చూచెను. ఆయన ఆమెను కడిగి, దైవాశీర్వాదములతో ఆమెను కప్పెను. వయస్సు వచ్చినప్పుడామెను ఆయన తన భార్యనుగా స్వీకరించెను (హోషేయ 16:1-14). దేవుడు పరిపూర్ణుడైన భర్త. మానవులం దరివలె ఆయన ఇశ్రాయేలును ప్రగాఢమైన రీతిలో ప్రేమించెను. తన కనుపాపను వలె వారిని కాపాడెను (ద్వితీ 32:10).

ఇశ్రాయేలీయులు దేవుని ప్రేమను నిరాకరించిరి. వారు గర్విష్టులై "నా విట కాండ్రను నేను వెంటాడుదునను కొనిరి" (హోషేయ 2:5). బయలు దేవతకు మ్రొక్కిరి. దేవుని హృదయాన్ని గాయపరచిరి. నీ మొదటి ప్రేమకు మరలుమని చెప్పు దేవుని హెచ్చరికలనది మన్నన చేయక, "అన్యులను మోహించితిని, వారి వెంబడి పోదునని" చెప్పెను (యిర్మీయా 2:25).

చివరకు పాపం అంతా దేవునికి వ్యతిరేకమైనదే. దావీదు దీనిని గ్రహించి, "నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను. నీ దృష్టి యెదుట నేను చెడుతనము చేసియున్నానని" చెప్పెను (కీర్తన 51:4). పోతీఫరు భార్య యొక్క కామ వాంఛను నిరాకరిస్తు యోసేపు "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని" ఆమెతో చెప్పెను (ఆది.కా 39:9). నీవు దేవుని కన్నీటికి కారకుడవుదువా?

-ఫ్రేంక్ ఛెస్సర్

## Happy Mourners

Were there is no night
We could not read
the stars;
The heavens would
turn into a blinding
glare;
Freedom best seen is
Through the prison
bars
And rough seas make
The haven passing fair

We cannot measure
joys
But by their loss;
When blessings fade
away,
We see them then;
Our richest clusters
Grow around the cross
And in the high time
Angels sing to men

- Author Unknown

# విశ్వం యొక్క క్రమం

## (The Orderliness of the Universe)

- G. F. Raines

ఆశ్చర్యకరంగా యున్న విశ్వంలో యున్న క్రమం మనకు గొప్ప ఆసక్తిని కలిగిస్తాది. "ఈ విశ్వం ఒక గొప్ప యంత్రం కంటే గొప్ప మేధావికి దగ్గరగా యున్నదని" సర్ జేమ్స్ జీన్ అను నాయన చెప్పాడు.

భూమి చుట్టు చంద్రుని యొక్క చలనాన్ని బట్టి ఉద్భవించే కెరటాల సమయం ఎంత ఖచ్చితమంటే, సముద్ర తీరాన్ని జీవించే ప్రజల దైనందిన జీవితాన్ని అవి చలింప జేస్తాయి.

సూర్యునికి భూమికి మధ్యనున్న దూరాన్ని బట్టియున్న ఉష్ణోగ్రత ఖచ్చితం అంటే, అది భూమిపై జీవనాధారమయ్యింది. ఆ ఉష్ణోగ్రత 80 డిగ్రీలు తక్కువైనా, ఎక్కువైనా ఈ భూమిపై సకల జీవరాసులు తుడుచుకు పోతాయి.

ఆయా జంతుజాలము యొక్క వర్ణం, శరీరాకృతి ఈ విశ్వం యొక్క ఆశ్చర్యక్రమాన్ని సూచిస్తున్నాయి. కొన్ని జలజరములు సముద్రపు వర్ణం కలిగి శత్రువులకు కనబడ కుండా నీటిలోనే చలిస్తాయి.

అడవి బాతులు గాలిలో ఎగురు నప్పుడు త్రిభుజాకారంలో ఎగురుతాయి. వాటి నాయకుడు ఆ త్రికోణాకారంలో ముందుంటాడు. మిగతా పక్షులు వానినను సరిస్తాయి.

మనం ఆయా వృక్షములను, పుష్పములను గమనిస్తే, మానవ జ్ఞానమున కతీతమైన సర్వజ్ఞానిని గుర్తుచేసుకొంటూ, "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయ ములో అనుకొందురు" అని చెబుతాం (కీర్తన 14:1). యేసు ఇట్లు చెప్పారు: "ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటి కంటె బహుశ్రేష్ఠులు కారా? .... అడవి పువ్వులు ఏలాగు ఎదుగుచున్నవో ఆలోచించుడి, అవి కష్టపడవు, ఒడకవు, అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదాని వలెనైనను అలంకరింప బడలేదు" (మత్తయి 6:26-29).


ఈ విశ్వంలో యున్న ఆశ్చర్యమైన క్రమమంతా ఒక సర్వజ్ఞునిచే నడిపింపబడు చున్నదని గ్రాహ్యమగు చున్నది. అది ఆశ్చర్య రీతిగా దేవుని మహిమను ఆయన చేతిపనిని ప్రచురు పరచుచున్నది. ఆయన యందే మనము బ్రతకుచున్నాము, చలించు చున్నాము, ఉనికిని కలిగి యున్నాము.

- జి. యఫ్. రెయిన్స్

# దేవుని ఉనికి యొక్క ప్రత్యక్షత

(God, The Persistence of His presence)

- Betty Choate



నేనొక మానవురాలను. నేనెంత ప్రాముఖ్యమైన దాననో! నాలోకానికి కేంద్రం నేను, ప్రతివారిని, ప్రతిదానిని వారితో నాకు గల సంబంధముతో చూస్తాను. నేను వాస్తవం. నా ఆలోచనలు వాస్తవం. నా అనుభవాలు వాస్తవం.

నేనొకమానవురాలను. నేనెంత సూక్ష్మ మైనదాననో! నా చుట్టు నలుదిశల వ్యాపించి యున్న మైళ్ల కొలది విస్తీర్ణమును చూస్తాను. గంభీర పర్వతమును తిలకిస్తాను. మహా సముద్రములను పరికిస్తాను. నిశీధరాత్రిలో ఆకాశ వైశాల్యమును అంతరిక్షమును చూచి ఆశ్చర్యపోతాను. నా చుట్టూ యున్న ఈ విశ్వాన్ని గమనించి దీనియంతటిలోను నేనొక నలుసువంటి దానిననే వాస్తవం అంగీకరిస్తాను. అంతేకాదు దీనినంతటినీ సృష్టించి చలిపం జేయుచున్న ఆ గంభీర మూర్తి యొక్క ఉనికిని నా ఆత్మ కాదన లేకపోవుచున్నది. "నీవు కలుగ జేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?" (కీర్తన 8:4).

దేవుని యందు విశ్వాసముంచు మానవులనేకులున్నారు. ఆయన లేడనుట కంటే ఆయన యున్నాడనుటకు తమ ప్రాణ ములను సయితము వారు అర్పిస్తారు. అలాగే దేవుడు లేడని గట్టిగా ఎదిరించి వాదించే వారు కూడ యున్నారు. వారి సంఖ్య స్వల్పమే.

అయితే దేవుని ముఖాన్ని చూచిన మానవులెవరు లేక పోయినను, భూమి మీద

సంభవించే ప్రతి సంఘటనలోను, చరిత్ర లోను, ప్రజలలోను అన్ని యుగాలలోను ఆవరించియున్నమూర్తి ఆయన ఒక్కడే! భూమిపై ఉద్భవించిన ప్రతిమానవుడు ఆయన ఉనికిని గూర్చిన ప్రశ్నను ఎదుర్కొన వలసినదే. ఈ వాస్తవం ఆశ్చర్యం!

దీనిని ఆలోచించుము. నేడు ప్రపంచం లో యున్న కోట్లాది ప్రజలు, సంస్కృతులు, భాషలు, సవాళ్ళు మొదలైన వాటన్నిటిలో ఉద్భవించే ప్రశ్న – దేవుడున్నాడా? యనునది.

మానవుల మనసులలో ఆయన ఉనికిని గూర్చిన ప్రత్యక్షత ఎల్లప్పుడు యుంటాది. అదే ఆయన ఉన్నాడనుటకొక గొప్ప నిదర్శనము. ఆయన యందలి విశ్వాసము మూఢనమ్మకమే అయివుంటే, మానవజాతి దానినెప్పుడో పారద్రోలి యుందురు.

గాని ఆయన ప్రతీ మానవ హృదయ ద్వారము యొద్ద ఉన్నారు. ఆయన ఉనికిని గూర్చిన ప్రశ్నను మనం ఎదుర్కోవాలని కోరుచు నిలుచున్నారు!

– బెట్టీ ఫోట్

## All the Grass Will Wither

Who has measured all the waters
In the hollow of His hand?
And meted out the heavens
In one great and sweeping span?
Who can comprehend the measure
Of the dust upon the earth?
And then, Just for His Pleasure,
Weigh the mountains for their girth?

To whom can we compare Him
Who the storms of life can tame?
Who counts the stars in heaven,
And then calls them all by name?
oh, all the grass will wither,
And the flowers will all fade,
But God's word will live forever
His foundations have been laid!

Let us be His fruitful servants,
Knowing He, the faithful prutnes,
For He heals the broken hearted,
And He binds up all their wounds.
Let us praise His name forever,
worship, glorify, adore;
There's no other who is worthy:
Let us praise our matchelss lord.

- James E. Tate

# దేవుడు నిద్రపోవునా?

## ( Does God Sleep?)


- Shan Jackson

బైబిలులో అలంకార రీతిగ చెప్పబడిన అనేక సంగతులున్నాయి. కొన్ని సంగతులు నొక్కి చెప్పడానికి, కొన్నింటితో పోల్చడానికి, కొన్ని సంబంధాలు తెలియజేయడానికి అలంకార భాష వాడబడింది. యేసు ప్రభువు ఇట్టి భాషను శక్తివంతముగా వినియోగించారు. ప్రకటన గ్రంథంలో చదువరికి ఇట్టి భాష ఒక సవాలుగా యుంటాది. పాతనిబంధనలో ప్రవక్తలు, కీర్తనాకారుడు ఈ అలంకార భాషను విరివిగా ఉపయోగించారు.

దేవుడు నిద్రపోవునా? అను ప్రశ్న కూడ ఈ కోవకు చెందినదే. "నిద్రపోడు" అని ఖచ్చితంగా మనం జవాబీయవచ్చును. గాని కీర్తనకారుని వర్ణనను గమనించుము: "మేలు కొనినవాడు తాను కన్న కల మరచిపోవునట్లు ప్రభువా, నీవు మేలుకొని వారి బ్రతుకు తృణీకరింతువు" (కీర్తన 73:20). మనం నిద్రమేలుకొని ఆయా పనులకు వెంటనే ఎట్లు ఉపకరిస్తామో అట్లే దేవుడు తమదుష్టత్వాన్ని బట్టి అభివృద్ధి జెందిన వారిని శిక్షించుటకుపకరిస్తాడని కీర్తనకారుని భావం. దేవుని దీర్ఘశాంతం అంతమొందేసరికి భక్తిహీనులు నిశ్చయముగా కాలుజారు చోటుననే యుందురు (కీర్త 73:18), క్షణమాత్రములోనే వారు పాడైపోవుదురు, కడముట్ట నశించుదురు (19వ).

ఇట్టి భక్తిహీనులు నిజానికి దేవుని దీర్ఘశాంతమును బట్టియే జీవించగల్గుదురు. వారి విషయంలో దేవుడు నిద్రించు చున్నట్ల గుపడును. అయితే నిద్రించు చున్నవాడు మేల్కొనగానే కలఎట్లు కరిగిపోవునో, అట్లే దుష్టుల దుష్టత్వముపై దేవుని తీర్పు వచ్చును. దేవుడు న్యాయము తీర్చుటకు మేల్కొని నప్పుడు ఆయనను అపహసించువారు అపహసించబడుదురు. అరుణోదయం కలుగ గానే, భక్తిహీనులు కలవలె కరిగిపోవుదురు. "కల యెగసిపోవునట్లు వారు గతించి కనబడక పోవుదురు. రాత్రి స్వప్నము దాటి పోవునట్లు వారు తరిమి వేయబడుదురు. వారిని చూచిన కన్ను ఇకను వారిని చూడదు" (యోబు 20:8-9).


-షాన్ జేక్సన్



# గొప్పనైతిక బోధకుడు మాత్రమేనా?

## (Only a great Moral Teacher?)

-Tom Kelton



ఈ లోకం ఎరిగిన మహోన్నతమైన ఏకైక వ్యక్తి యేసుక్రీస్తు. ఎవడు చేయలేని రీతిగా ఈయన తన బోధలతో లోకాన్ని ప్రభావితం చేసారు.

ఆయన తనకు తానేసాటియైన గొప్ప నైతిక బోధకుడు. ఆయన గొప్ప అధికారము తో బోధించారు. ఫలానా సంగతి చెప్పబడుట మీరు విన్నారు గదా, అయితే "నేను చెప్పున దేమనగా..." యని బోధించేవారు. సామాన్య ప్రజలు అర్థంచేసి కొనునట్లు ఆయన చాలా సులభశైలిలో బోధించారు. గంభీరమైన లోతైన భావాలను ఆయన బోధించారు. "మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును ద్వేషించు వారికి మేలు చేయుడి" (లూకా

6:27). ఆయన ప్రజ్ఞవలన తరచు తన శత్రువులను సద్దణపారు: "కైసరువి కైసరుకు దేవునివి దేవునికిని చెల్లించుడి" (మత్త 22:21). ఆయన బోధ ఖచ్చితం, అనుసరణీయం. మంచి సమరయుని గూర్చిన ఉపమానము చెప్పి యేసు "నీవును వెళ్ళి ఆలాగు చేయుమని" తనను ప్రశ్నించిన వానికి ఉపదేశించారు (లూకా 10:37).

యేసు బోధలను విన్నవారు ఆశ్చర్యపోయేవారు. ఆయన ఎక్కడకు వెళ్ళినా ఆయన వెంట వెళ్లేవారు. "ఆయన మాట్లాడినట్లు ఏమనుష్యుడు ఎన్నడు మాట్లాడలేదని" చెప్పుకొనేవారు. (యోహాను 7:46). వారి యభిప్రాయము సరియైనదే.

యేసుబోధలో మరొక సంగతి ప్రత్యేకమైనది. మానవ జాతికి అత్యున్నత ప్రమాణములనుపదేశించుటయే గాక, వాటిని ఆయనే అనుసరించేవారు. ప్రజలు తమ శత్రువులను ప్రేమించుమని చెప్పుటయే గాక, తనను సిలువ వేసిన వారిని ఆయన క్షమించారు. తమ మిత్రుల కొరకు ప్రాణము పెట్టాలని బోధించుటయేగాక నిజానికి ఆయనే తన ప్రాణమును వారి కొరకు అర్పించెను. అందువలన ఆయన బోధకులకు బోధకుడాయెను.

అయితే యేసు కేవలము నైతిక బోధకుడు మాత్రమే కాదు. అంతకన్నా ఆయన గొప్పవాడు. ఆయన మనుష్యుల పాపములను క్షమించువాడనని చెప్పేవారు. ఆయన ఆరాధనీయుడని, ఆయన మాత్రమే దేవుని ప్రతినిధియని, తాను మాత్రమే దేవుని యొద్దకు మార్గమని, జీవమని, సత్యమని, నశించిన పాపులను వెదకి రక్షింప వచ్చితినని, అనేకుల పాపవిమోచన కొరకు తన ప్రాణము నర్పింతునని, చనిపోయి తిరిగి లేతునని, తీర్పు దినమున మానవులందరూ ఆయనకు జవాబు చెప్పవలసి యుండునని బోధించారు.

క్రొత్త నిబంధనలోని నాలుగు సువార్తలు యేసు మానవాతీతుడనే రుజువులతో నిండియున్నవి. ఆయన ఆరోపణలు సత్యమా? అట్లయితే ఆయన గొప్ప బోధకుని కంటే గొప్పవాడు, అతీతుడు. ఆయన మానవ శరీరాకారములో వచ్చిన దేవుని కుమారుడు. ఆయన అసత్యవంతుడైతే ఆయన గొప్ప బోధకుడెట్లువుతారు?

ఆయన ఎవరు? ఆయన బోధనలను, ఆరోపణలను అంగీకరించాలి లేదా తిరస్కరించాలి. ఆయన తన్ను గూర్చి చెప్పిన సంగతులను నిరాకరిస్తే ఆయన గొప్ప బోధకుడని, రక్షకుడని కూడా నిరాకరించాలి.

-టామ్ కెల్టన్

# యేసును ఆరాధించుట

## (Worshipping Jesus)

\- Ray Hawk

యోహాను సువార్త ఆరంభములోనే యేసు యొక్క పూర్వపు ఉనికిని గమనించ గలము. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను..... ఆ వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను" (యోహాను 1:1,14).

యేసు దేవుడు గనుక, దేవుని వలె ఆరాధింపబడెను. తూర్పు దేశము నుండి వచ్చిన జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి "యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ నున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రమును చూచి ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి" (మత్తయి 2:2). తరువాత వారు యేసు ఉన్న చోటికి వచ్చి "అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి తల్లియైన మరియను ఆ శిశువును చూచి సాగిలపడి ఆయనను పూజించి తమ పెట్టెలు విప్పి బంగారమును, సాంబ్రాణిని, బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి" (మత్త 2:11).

మానవులు యేసును ఎందుకు ఆరాధించాలి? అపవాదిచే ఆయన శోధింప బడినప్పుడు, యేసు సాతానుతో "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని చెప్పెను (మత్త 4:10). యేసు దేవుడా? దేవుడు కాకపోతే ఆయనను మనం ఆరాధించనే కూడదు. ఆయన దేవుడైతే మనం ఆయనను ఆరాధించ డమేగాక, ఆయనను ఆరాధింప బాధ్యులం!

యేసు దేవుడైతే ఆయనకర్పింపబడు ఆరాధనను ఆయన స్వీకరిస్తారు. ఆయన దేవుడు కాకపోతే ఆయననారాధించడం దేవ దూషణయే. ఏలయనగా దేవుడొక్కడే ఆరాధ నీయుడు. మొదటి శతాబ్దములో యేసును దేవుడని గుర్తించి ప్రజలు ఆయనను ఎందుకు ఆరాధించారు? నేడు కొందరు ఆయన వారమనే చెప్పుకొంటారు గాని ఆయనను ఆరాధించుటకు నిరాకరిస్తారు. యిదేల?

మొదటి శతాబ్దములో కుష్ఠరోగి ఒకడు ఆయన యొద్దకు వచ్చి ఆయనకు మ్రొక్కాడు (మత్త 8:2). ఆ కుష్ఠరోగి తడబడలేదు. ఆయన నారాధించుటలో అతడు ఏకాకి కాదు. మరొక సందర్భములో ఒక అధికారి వచ్చి ఆయనకు మ్రొక్కాడు (మత్తయి 9:18). ఆయననారాధించిన వారు "నిజముగా నీవు

దేవుని కుమారుడవు" అని పలికారు (మత్త 14:33). మరొక సందర్భములో కానాను స్త్రీ ఒకతె వచ్చి ప్రభువా, నన్ను కరుణింపుమని పలుకుచూ ఆయనకు విజ్ఞాపన చేసింది (మత్త 15:25). మనం ప్రార్థనలలో దేవునికి ఎట్లు విజ్ఞాపన చేస్తామో అట్లే ఆమె ఆయనకు విజ్ఞాపన చేసింది. ఇతరులు కూడా ఆయనను ఆరాధించారు (మత్త 18:26; 20:20).

యేసు మృతులలో నుండి లేచిన తరువాత శిష్యులైన కొందరు స్త్రీలకు ఆయన కనబడ్డారు. వారాయనకు నమస్కారములు చేసి (ఆరాధించి) మహానందముతో యెరూష లేముకు తిరిగి వెళ్ళిరి (లూకా 24:52).

మనం హెబ్రీ పత్రికను తెరిస్తే అది బాహాటముగా ఇట్లు చెప్పుచున్నది. "నీవు నా కుమారుడవు. నేను నేడు నిన్ను కనియు న్నాను అనియు, ఇదియుగాక నేను ఆయనకు తండ్రినైయుందును. ఆయన నాకు కుమారుడై యుందును అనియు ఆ దూతలలో ఎవని తోనైన ఎప్పుడైనను చెప్పెనా? మరియు ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు. తన దూతలను వాయువులు గాను తన సేవకులను అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన దూతలను గూర్చి చెప్పుచున్నాడు గాని తన కుమారుని గూర్చి యైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది, నీ రాజదండము న్యాయార ్ధమైనది" (హెబ్రీ 1:4-8).

ఏదైనా సంగతి యదార్థమనడానికి దాన్ని గూర్చి దేవుడు ఎన్ని సార్లు చెప్పాలి? ఒక్కసారి! సంఘస్థాపనము తరువాత సహోదరులు ఆదివారమున కూడుకొన్నట్లు ఎన్ని సందర్భాలున్నాయి? ఒక్కటి! (అపో కా. 20:7). దానిని మనం అనుసరించదగు ఉదాహరణగా తీసికొని, యేసు ప్రభువును ఆరాధించే సందర్భాలను ఎందుకు విస్మరి స్తాము? మొదటి శతాబ్ధములో ప్రజలు, దూతలు యేసును ఆరాధించుట సరియైతే, అది నేడు కూడా మనకు సరియే.

ఆయన నా ప్రభువు. "నా ప్రభువా, నా దేవా" అని తోమా పలికెను (యోహాను 20:28). ఆయన నీ ప్రభువా?

ఆయన నా రాజు. "ఆయన ప్రభువుల కు ప్రభువు; రాజులకు రాజు" (I తిమో 5:15; ప్రక 17:14; 19:16) ఆయన నీ రాజా?

ఆయన నా రక్షకుడు (లూకా 2:11; యోహా 4:42; అపో.కా. 5:31; ఎఫెసీ 5:23; తీతు 2:13), ఆయన నీ రక్షకుడా?

ఆయన నా శిరస్సు (ఎఫెసీ 1:22-23, కొలస్స 1:18, 24; ఆయన నీ శిరస్సా?

ఆయన నా దేవుడు (యోహా 10:28; తీతు 2:13) ఆయన నీ దేవుడా?

ఆయన నా ప్రధాన యాజకుడు. (హెబ్రీ 3:1; 4:14; 5:15;6:20; 9:11). ఆయన నీ ప్రధాన యాజకుడా?

ఆయన నన్ను తన స్వరక్తమిచ్చి కొనెను (అపొ.కా. 20:28). ఆయన నిన్ను అట్లు కొన్నారా?

అపొస్తలులు యేసును ఆరాధించుట సరియే. అపొస్తలుల మాదిరిననుసరించి మనం యేసును ఆరాధింపబాధ్యులం.

- రేహోక్.

## Was the message spoken by God?

There are many books which claim to be massages from God. Among all of them, though, the Bible is unique.

Though 40 writers were inspired by God, spanning more than 1500 years of time, the message of the Bible is one unified story. Like a jig-saw puzzle, the pieces fit together. The Bible tells us of man's origin, of his fall from righteousness, of God's outreach to him, and of how man can ultimately be restored to God.

Wherever the Bible alludes to history, science, archaeology, the nature of man , or to any other body of facts, it has proven itself to be true. Enemies of the Bible have never discredited it.

" All scripture is given by inspiration of God, and is profitable for doctrine, for reproof, for instruction in righteousness, that the man of god may be complete, thoroughly equipped for every good work" (2 Timothy 3:16,17). Those who are inspired by God for their direction in his life and for preparation for eternal life with him.

# బైబిలు ఒక ప్రత్యేక వర్తమానము

## (The Bible, a Special Message)

- Hollis Miller

నీవు క్రీస్తును గూర్చిగాని, క్రైస్తవ విశ్వాసమును గూర్చి గాని ఎన్నడు వినలేదను కొందాము. అట్లయినప్పుడు బైబిలు యొక్క ప్రాధమిక ఉపదేశమును గూర్చి నీవేమీ ఎరిగి యుండవుగదా?

ఒకానొక దినమందు ఎవరో నీకొక బైబిలు బహూకరించి దానిలో గొప్ప వర్తమానమును కనుగొందువని చెప్పారనుకొందాము. భూమి ఎట్లు ఆరంభమాయెనో, మానవుని ఆరంభము గమ్యములను గూర్చి అది చెప్పెను. భూమినంతటినీ నీట ముంచిన గొప్ప జలప్రళయమును గూర్చి, ఇశ్రాయేలు జనాంగమును గూర్చి, భవిష్యత్తులో సంభవింపబోవు సంగతులను ఖచ్చితముగా ప్రవచించిన ప్రవక్తలను గూర్చి దానిలో కనుగొందువు. విశ్వాసము, మారు మనస్సు, బాప్తిస్మము, ప్రభు రాత్రిభోజనము, కానుకలు, ప్రార్ధన, సువార్త, పునరుత్థానము మొదలగు అనేక విషయములను నీవు దానిలో కనుగొందువని ఆ గ్రంధాన్ని బహూకరించిన వ్యక్తి నీతో చెబుతారు. అంత ఆశ్చర్యమైన కధనం మానవ కల్పితమెట్లవును? అని నీవు ఆశ్చర్యపడ్తావు.

అట్టి ఊహాజనితం నుండి వాస్తవానికి వద్దాం. బైబిలు ఒక వింత పుస్తకం కాదు. అది చెప్పే వర్తమానం నీకిదివరకే తెలుసు.

అయితే ఒక సమస్య ఉన్నది. బైబిలు చెప్పే సంగతులను అక్కడక్కడా నమ్మే వారున్నారు. అంటే దానిలోని కొన్ని సంగతులను మాత్రమే వారు నమ్ముదురు. కాని ఎందువలన? బైబిలు వాస్తవం కాదని ఎవరైనా నిరూపించారా? ఎప్పుడైనా నిరూపించారా? లేదుగాని దానిని గూర్చిన మానవుల సిద్ధాంతాలు మాత్రం అనేకం. సత్యము మాత్రం ఎన్నడు శాంతిని భంగపరచదు.

దీనిని చదివిన తరువాత బైబిలు నీ చేతిలోయున్నపుడు ఒక ఏకైక గ్రంధాన్ని నీవు చదువుచున్నావని గ్రహించుకో, నీ కొరకైన దేవుని ప్రత్యేక వర్తమానం అది!


- హోలిస్ మిల్లర్



# లేఖనములు ఆత్మీయావేశములా?

## (Are the Scriptures Inspired?)

- Jimmy Jividen



క్రైస్తవులమని చెప్పుకొను కొందరు లేఖనములే మన విశ్వాసమునకు ఖచ్చితమైన ప్రమాణములను దానిని ప్రశ్నించుచున్నారు. నైతిక స్వాతంత్ర్యము, సాంస్కృతికాను గుణము, రాజకీయావుసరత మొదలైన సంగతులను బట్టి లేఖనములను సమర్థించు వారిని భయపెట్టుదురు.

యిలా ప్రశ్నించేవారు మతపరమైన మాటలనే వాడుదురు గాని వారి విశ్వాసాను సారముగా వాటిని నిర్వచిస్తారు. ఒకని సంశయములను దాచిపెట్టుట వేషధారణ యగును. సత్యము వెలుగునకు భయపడదు.

సందేహశీలురు లేఖనములు ఆత్మావేశములని చెప్పునప్పుడు విశ్వాసులకు భిన్నముగా మాట్లాడుదురు. ఒక కావ్యమును వ్రాయుటకు కవి ఎట్లు ప్రభావితుడవుతాడో, అట్లే బైబిలు లేఖకులు కూడాయని వారు నమ్ముదురు. భగవద్గీత, ఖురాన్‌ల వలె బైబిలు కూడా గొప్ప ఆత్మీయ సాహిత్యమని వారు నమ్ముదురు.

ఈ సందేహశీలురు బైబిలునందలి సంగతులు ఆనాటికే గాని ఈనాటికి వర్తించవని చెబుతారు. లేఖనాలు నాటి సాంస్కృతిక బంధకములతో నిండియున్నవని వారు చెబుతారు. అందులో ఒక భాగము ఒకనికి ఆత్మావేశముగా కనబడవచ్చును, మరొకనికి కనబడకపోవచ్చునని చెబుతారు.

అవిశ్వాసము పలు విధాలుగా రావచ్చును. పైన చెప్పబడిన అవిశ్వాస కారణాలు అనేక మతశాఖల సంఘాలలో చూడవచ్చును. నేటి ప్రాధమిక అంశము రాజకీయము, సిద్ధాంతము మొ॥నవి కాదు గాని లేఖనములు మన విశ్వాసానికి ఆచరణకు మార్గదర్శియా కాదా యనునది. బైబిలు కొరకు జరిగే పోరాటములో మనమున్నాము.

లేఖనముల ఆత్మీయావేశమును సందేహించుట క్రీస్తు యొక్క దైవత్వాన్ని శంకించుటయే. ఏలయనగా లేఖనముల ద్వారా మాత్రమే మనం యేసుక్రీస్తును తెలిసికొనగలం.

– జిమ్మీ జివిడెన్

# సువార్త

## (The Gospel)

- Dalton Key

సువార్త దైవావేశము వలన కలిగినది. జీవనాధారమైన శుభవార్త మానవుని యోచన వలనగాక యేసుక్రీస్తు బయలుపరచుట వలన కలిగినది (గలతీ 1:11,12). దీన్ని గూర్చి పౌలు అమోతికి ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని చెప్పాడు (2 తిమో 3:16). I కొరింధీ 2:13 ప్రకారము, సువార్తలోని ప్రతిమాట ఆత్మ యొక్క మాటయై యున్నది.

సువార్త దేవుని శక్తియైయున్నది. మానవులు అణువులో కనుగొనిన శక్తి కాదది, లేదా ఆధునిక మానవుడు కనుగొనిన ఎలక్ట్రానిక్ శక్తి కూడా కాదది. సువార్త దేవుని యొక్క శక్తియై ఉన్నది. అంధకారములో యున్న వానిని వెలుగులోనికి నడిపించే శక్తి సువార్తలో యున్నది (రోమా 1:16).

సువార్త వలన దేవుని కుమారులు జనింపజేయబడుదురు. విత్తువాని ఉపమానము యొక్క భావాన్ని చెబుతు విత్తువాడు దేవుని వాక్యాన్ని విత్తునని, విత్తనము దేవుని వాక్యమని వివరించారు. (మార్కు 4:14; లూకా 8:11). పౌలు కొరింథీయులకు వ్రాస్తూ "క్రీస్తుయేసు నందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని" యని చెప్పాడు (I కొరింధీ 4:15).

సువార్త నిత్య సువార్తయైయున్నది. "ఆకాశమును, భూమియు గతించునుగాని నా మాటలు ఏ మాత్రము గతింపవు" అని క్రీస్తు చెప్పారు (మత్తయి 24:35). శతాబ్ధముల తరబడి క్రీస్తు యొక్క సువార్తను కోట్లాది ప్రజలు అంగీకరించుచునేయున్నారు.

తన దాసుడైన పేతురు ద్వారా దేవుడిట్లనుచున్నారు "సర్వశరీరులు గడ్డిని పోలిన వారు, వారి అందమంతయు గడ్డిపువ్వు వలె యున్నది; గడ్డి ఎండును దాని పువ్వు రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (I పేతురు 1:25).

-డాల్టన్ కీ

# క్రీస్తు బోధనలో నిలిచియుందము

## (Let us abide in the Doctrine of Christ)

G.F. Raines

యేసుక్రీస్తు, ఆయన సంఘము ఘనపరచబడవలెననియు, మానవకల్పిత సిద్ధాంతములకు బదులు క్రీస్తు యొక్క సువార్త అభివృద్ధి జెందవలెననియు నా హృదయాభిలాషయు దేవునికి నేను చేయు ప్రార్థనయునై యున్నది. క్రీస్తు సంఘమునుగాక మతశాఖలను, వాక్యసత్యమునుగాక మానవ విశ్వాస ప్రమాణపుస్తకములను హెచ్చించే కొలది క్రైస్తవ లోకము విపరీతముగా విభజింపబడి యుండును.

"హృదయాన్ని మార్చి, మనస్సాక్షిని శుద్ధిచేసి, ఆత్మను రక్షించే ఏకైక వర్తమానము క్రొత్త నిబంధన క్రైస్తవ్యము మాత్రమే. దానిని పవిత్రముగా, సూక్ష్మంగా బోధించాలి. క్రైస్తవులు బైబిలు మాట్లాడుచోట మాట్లాడాలి. బైబిలు మౌనియైనచోట మౌనియై యుండాలని" C.C. క్రాఫార్డ్ అనునాయన పలికారు. "మీ దేవుడైన యెహోవా..... మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి యేమీ తీసివేయకూడదని" ఇశ్రాయేలీయుల కాజ్ఞాపింపబడెను (ద్వితీ 4:2).

పౌలు ఇట్లనుచున్నాడు "దైవజనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2తిమో 3:16-17).

రక్షింపబడుట కేమిచేయాలో నీవు తెలిసికొనగోరుచున్న యెడల మీ బైబిలులో దిగువ లేఖన భాగములను చదువండి; అవి ఎంత విపులమంటే వాటికి ఎవరు భావార్థము చెప్పనక్కరలేదు. మార్కు 16:16; యోహాను 3:5; అపొ.కా. 2:38; 8:26-40; 2 పేతురు 1:5-11.

యేసు ఇట్లు చెప్పెను: "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును. ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు, నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ ఇచ్చియున్నాడు, మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాను" (యోహా 12:48-50).

- జి.యఫ్. రెయిన్స్

# వాక్యమును ప్రకటించుట

## (Preaching the Word)

- Hans J. Dedercheck



సువార్తను వ్యాపింపజేయుటకు క్రైస్తవులు తమ సమయాన్ని వెచ్చించాలనేది దేవుని చిత్తము (మత్త 28:18-20). మన అనేక దైనందిన చర్యల మధ్య క్రీస్తు శుభవార్తను ప్రోత్సహించాలి (రోమా 12:7-8; 13:11). సమయాన్ని సద్వి నియోగం చేయాలని పౌలు వక్కాణించు చున్నాడు (కొలస్స 4:5).

దేవుని వాక్యము నూతన జీవము నిచ్చును. మొదటి శతాబ్ధపు సామాన్య క్రైస్తవులు సంచారము చేయుచు రోమా సామ్రాజ్యమంతటికీ క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని ఉపదేశించారు. నేటి క్రైస్తవులు కూడ అట్లే చేసిన యెడల ఊహించసంత ఫలితములు లభించును. పాపము శపించును. గాని క్రీస్తు మానవులను పాపశాపము నుండి మరణమునుండి స్వాతంత్ర్యము నిచ్చును. మానవులను రక్షించే విధానము ఇదొక్కటియే. దేవుని వాక్యము వినుటవలన క్రీస్తులో విశ్వాసము కలుగును (రోమా

10:14; వాక్యము వినుటవలన క్రీస్తులో విశ్వాసము కలుగును (రోమా 10:17; మార్కు 16:15-16).

సువార్త సంపూర్ణముగా ప్రకటింప బడాలి (అపొ.కా 20:26-27). దానికేమియు కలుపకూడదు, దాని నుండి యేమియు తీసివేయరాదు (ప్రకట 22:18-19). అనేకులు రకరకాల సువార్తలు బోధించిరి, ఒకే ఒక్క సత్య సువార్త యున్నది (గలతీ 1:6-9).

క్రైస్తవుడు ప్రకటించే వర్తమానము దేవుని మహిమ పరచునట్టిదై యుండాలి. ఎవరికీ నొప్పి కలిగించకుండా, రాజీపడుతూ చెప్పే వర్తమానము కాదది. ప్రజలను మభ్యపరచి ఆయాగుడులను నింపేయ వచ్చును గాని వారు దేవుని నిత్యరాజ్యమును నింపలేరు. క్రైస్తవులు ప్రేమను గూర్చి, ఆత్మనిగ్రహమును గూర్చి రాబోవు తీర్పును గూర్చి బోధించుదురు. నిష్పక్షపాతముగ బోధింతురు (కొలస్స 3:23 ,I థెస్స 5:6-11). ప్రేమతో సత్యవాక్యమును ఆయన షరతులను బట్టియే ప్రకటించుదురు.

సంపూర్ణ సువార్తను బోధించుటకు క్రైస్తవులు పరిశుద్ధ లేఖనములను వినియోగించాలి. దేవుని వాక్యము దైవజనుని ప్రతిసత్కార్యము చేయుటకు సన్నద్ధునిగా చేయును (2తిమో 3:11-17). సంపూర్ణ సువార్తయే మానవుని జీవముకు భక్తికి కావలసిన వన్నీ దయచేయును. (2పేతురు 1:3). అబద్ధ బోధకులు చెప్పు పాక్షికసువార్త సువార్తే కాదు ఏలయనగా అది నాశనమునకు నడిపించును.

క్రైస్తవులు సువార్త ప్రకటించుచుండగా, వారు క్రైస్తవ జీవితాన్ని, జీవించాలి. దేవునికి విధేయత చూపించుట కొరకు సువార్త బోధించాలి. మనుష్యులను సంతోష పెట్టుటకొరకు ఎన్నడు సువార్తచాటరాదు; లేఖనముల యధికారము చొప్పున ప్రేమ కలిగి సత్యము ను ప్రకటించాలి. ఈ లోకాశలు సువార్త వలన కలుగు ఆత్మీయ జీవితాన్ని నాశనం చేస్తాయి. "అంత్యదినములలో అపాయ కరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షలు బింకములాడు వారు, అహంకా రులు, దూషకులు, తల్లిదండ్రుల కవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు, అనురాగ రహితులు...." (2తిమో 3:1-5). "జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని కల్పనాకథల వైపు తిరుగుదురు" (2తిమో 4:3-4). మనం క్రీస్తు సువార్తను ప్రకటించాలి లేని యెడల ఆయనకు విరోధముగా పనిచేయువారమగుదుము.

హేన్స్ డెదర్షక్

# సువార్తతో వెళ్లు

## Go with the Gospel

- Max Patterson.



ఈ లోకం దేవుని పొలము. అందువలన ప్రతిచోట సువార్త బోధింపబడాలి. బైబిలులో స్వదేశ పని, విదేశ పని అంటూ యేమీలేదు.

గొప్ప మిషనరీలుగా కనబడుచున్న యిద్దరు వ్యక్తులు వివిధరీతులుగా పనిచేసారు. యేసు ప్రభువు తన స్వదేశము లోనే యుండి పనిచేసారు. ఆయన 140 మైళ్లు పొడవు 40 మైళ్ల వెడల్పు యున్న విస్తీర్ణంలోనే పని చేసారు. అపొ. పౌలు టర్కీ, గ్రీసు దేశములలోను, అనేక దేశములలోను పయనించి సువార్త చాటాడు. మొదటి శతాబ్దములో పనిచేసిన పౌలు, యితరులు కూడ సువార్త ప్రకటించుటకు మంచి ఉద్దేశ్యమును కలిగియుండిరి (రోమా 1:14-16). సువార్త బోధించాలనే ఆసక్తి బోధకులకే కాదు, సంఘ మంతటికీ యుండాలి.

సువార్త బోధించాలనే నిశ్చయత, ఆసక్తి లేకపోవడం వలన దేవుని పని ప్రతిచోట కుంటుబడుచున్నది. ప్రజలకు కావలసినంత

ఉత్సాహము లేకున్నది. ప్రపంచంలో యున్న అతి శ్రేష్టమైన పనికి సామాన్య సభ్యుడు తన ఆదాయంలో మూడవ వంతు మాత్రమే దేవునికి సమర్పించుచున్నాడు.

ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు బైబిలు ఒక మిషనెరీ గ్రంథముగా యున్నది. పాత క్రొత్త నిబంధనలలో మనకు కనబడుచున్న గొప్ప వ్యక్తులు బోధకులే, దేవుని పనివారే. సువార్తకుడు లేకుండా ప్రజలు వాక్యమును వినలేరు గనుక సువార్తకుని పని చాల ప్రాముఖ్యము.

ఆసక్తి స్థావరం బైబిలు. ఈలోకచరిత్ర అంతా మానవులు తమ పాపముల నుండి మారు మనస్సు పొంది దేవునివైపు తిరిగే చరిత్రయై యున్నది.

"మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి" యని యేసు ఆజ్ఞాపించినందున మనం సువార్త ప్రకటించాలి (మార్కు 16:15). అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నందునను, పాపమువలన వచ్చు జీతము మరణమై నందువలనను ప్రతివానికి సువార్త అవుసరం (రోమా 3:23; 6:23). నిత్య నాశనము నుండి మనుష్యులను రక్షించునది సువార్త మాత్రమే (రోమా 1:16; 2 థెస్స 1:7-9).

– మేక్స్‌పేటర్సన్

### Don't Quit Preaching

When things go wrong as they sometimes do
And you've preached your heart out the whole night through
People falling out of windows and screeching their chairs,
And looking up at you with big blank stares.

They shake your hand, saying, "Preacher, that's good"
You say, "Carry that message to your neighborhood"
And you see the shock in their bleary eyes.
If they remembered the topic, it would be a surprise.

But preach on, brother, 'cause you'll save a few,
And that's all the Good Lord exepcts of you.
You're in the company of some mighty men,
So take new courage, and preach again.

-Jessie Granville

# దానినుండి తొలగకూడదు

("Turn Not From it")

- Andrew S. Banjarnahor

దేవుని వాక్యము సర్వసత్యము. మన జీవిత మార్గానికి దోషరహితమైన మార్గదర్శి అదొక్కటే. ఈ లోకంలో జీవితవిధానాన్ని మనకు నేర్పుటకేగాక పరలోకమార్గమును చూపుటకును దేవుడు తన గ్రంథాన్ని మనకు యిచ్చారు. ఆయన వాగ్దానం చేసిన పరలోకానికి, నిత్యజీవితానికి మనలను చేర్చేది ఆయన వాక్యమే.

మోషే తరువాత దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయుల నాయకత్వాన్ని స్వీకరించిన యెహోషువాకు, దేవుడు తన శాసనములను నెరవేర్చు బాధ్యతను అతనికి ఇట్లు గుర్తు చేసారు: "నీవు నిబ్బరము కలిగి, జాగ్రత్త పడి బహుధైర్యముగా నుండి నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతిమార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దానినుండి కుడికిగాని యెడమకుగాని తొలగకూడదు. ఈ ధర్మ శాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు" (యెహోషువ 1:7,8).

వాగ్దాన దేశమునకు ఇశ్రాయేలీయులను నడిపించుటలో యెహోషువ కృతకృత్యుడయ్యెను. అతని విజయ రహస్యం? దేవుని గ్రంథాన్ని అతడు పాటించాడు! దాని నుండి కుడికి గాని యెడమకు గాని అతడు తొలగిపోలేదు. శ్రమ కాలమందు ఇశ్రాయేలీయులు సజీవుడైన దేవుని నుండి తొలగిపోగా, యెహోషువ యెహోవా దేవుని యందలి విశ్వాసాన్ని తన యొక్కయు, తనకుటుంబము యొక్కయు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించాడు: "మీరెవరిని సేవింపకోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" అని అతడు చెప్పాడు (యెహోషు 24:15).

మనం బైబిలు చేయు సత్యబోధనుండి తొలగక యుంటే, బలమైన క్రైస్తవులుగా యుంటాము. హెబ్రీ పత్రిక లేఖకుడిట్లనుచున్నాడు: "జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయము మీలో ఎవని యందైనను ఒక వేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి... నేడు అనబడు సమయముండగానే ప్రతిదినము ఒకని కొకడు బుద్ధిచెప్పుకొనుడి" (హెబ్రీ 3:13.15).


సహోదరులారా, ఈ హెచ్చరికను గమనించుదాం. సత్యము నుండి తొలగిపోక దేవుని మార్గమందే చలించుదాం.

– ఏండ్రూ బంజార్నర్.

# క్రొత్త నిబంధన లేఖకులు

## (New Testament Writers)

- Don Hatch



క్రొత్తనిబంధన లేఖకులు గొప్ప చరిత్రాత్మక లేఖకులు. తమ రక్షకుని నామము నిమిత్తమైన వారి హింసలు, బాధలు, మొదలగునవి గొప్ప స్మారకములుగా నిలిచిపోయాయి. దైవావేశము వలన ఈ మనుష్యులు వ్రాసిన వ్రాతలు మానవచరిత్రలో ఎవరు ఎన్నడు వ్రాయనటువంటి గ్రంథంగా మారాయి. తమ వ్రాతల ద్వారా తరతరాలకు దుష్టత్వముపై మేలుచేయుచు జయించే విధానాన్ని వారు బోధించారు (రోమా 12:21). దిగువ క్రొత్త నిబంధన లేఖకుల సంక్షిప్త సంగ్రహమున్నది.

**యూదా:**

ఇతన్ని గూర్చి బహుస్వల్పమే మనకు తెలుసు. అతడు యేసు క్రీస్తు యొక్క భక్తి పూర్వక శిష్యుడు; ఆయనను వెంబడించిన వాడు. అతడు ప్రభువు యొక్క సొంత సహోదరులలో ఒకడయి వుండవచ్చును (మత్తయి 13:55). అతని లేఖనా విధానం సూక్ష్మం; ఏకైకం.

**మార్కు:**

బర్నబా యొక్క బంధువుడు. పలు జనాంగములకు సువార్తను బోధించుటలో పౌలు యొక్క అనుసరుడు. అతనికి యోహాను అనే మారుపేరు కూడ కలదు (అపొ.కా. 12:12). అతడు వ్రాసిన సువార్తలో యేసు క్రీస్తును అన్యజనులకు గొప్పమాదిరిగా చిత్రీకరించాడు.

**లూకా:**

అ.పొ. పౌలు యొక్క మంచి మిత్రుడు, జతపనివాడు. అతడొకవైద్యుడు. అతడు లూకా సువార్తలో క్రీస్తు యొక్క జీవిత చరిత్ర ను, అపొస్తలుల కార్యముల గ్రంథములో

ఆదిమ సంఘము యొక్క అభివృద్ధిని గూర్చి వ్రాసాడు. ఈ రెండు గ్రంథములలో కూడ అతడు కాలక్రమాన్ని బట్టి జరిగిన చరిత్రను వ్రాసాడు.

**మత్తయి:**

రోమా ప్రభుత్వమునకు పన్ను వసూలు చేసే సుంకరి. యూదులకు ఇట్టి వృత్తి చేసే వారంటే పరమ అసహ్యం. అతడు ముఖ్యంగా యూదుల నుద్దేశించి తన గ్రంథాన్ని వ్రాసాడు. వారి బోధలనాధారంగా క్రీస్తు చరిత్రను వ్రాసాడు. క్రీస్తు నామము కొరకు అతడు ఐతియొపీయలో ఖడ్గధారను పడ్డాడు. హతసాక్షి అయ్యాడు. క్రొత్త నిబంధనలో మొదటి పుస్తకాన్ని అతడు వ్రాసాడు.

**యోహాను:**

ఇతడు హతసాక్షి అయిన యాకోబు సోదరుడు (అపొ.కా. 12:11-20). క్రీస్తుకు బహు సన్నిహితుడని భావింపబడ్డాడు. అతడు బాప్తిస్మమిచ్చు యోహాను కాదు. బాప్తిస్మ మిచ్చు యోహాను క్రొత్తనిబంధనలో ఏ గ్రంథమూ వ్రాయలేదు. ఈ యోహాను ప్రకటన గ్రంథాన్ని కూడ వ్రాసాడు. అపొస్తలులందరిలో కడవరిగ చనిపోయాడు.

**పేతురు:**

ఇతడు కేఫాయని, సీమోనని కూడ పిలువబడేవాడు. అతడు I పేతురు, II పేతురు పత్రికలను వ్రాసాడు. పేతురు తన సోదరుడైన అంద్రెయతో కలిసి మత్స్య వ్యాపారం చేసేవాడు. పేతురు యొక్క జీవన సందర్భాలు అపొస్తలుల కార్యములలోను, గలతీయులకు వ్రాయబడిన పత్రికలోను కనబడ్డాయి. అతడు తల క్రిందులుగా సిలువ వేయబడి మృతి జెందాడు.

**యాకోబు:**

యాకోబు అనుపేరు గల ముగ్గురు శిష్యులుండిరి (మార్కు 1:10; గలతీ 1:19; మత్తయి 10:3). ఈ యాకోబు మాత్రం యేసు యొక్క సహోదరుడు. యాకోబు వ్రాసిన పత్రిక అనుసరింపదగిన మంచి పుస్తకం. చరిత్రలో సవరణోద్యమ కాలంలో మతశాఖల వారు ఈ పుస్తకాన్ని ద్వేషించేవారు.

**పౌలు:**

క్రొత్త నిబంధనలో ఎక్కువ భాగాన్ని యితడే వ్రాసాడు. దానిలో మూడోవంతు భాగాన్ని వ్రాయుటకు పరిశుద్ధాత్ముడు పౌలు యొక్క కలాన్ని వినియోగించారు. ఆదిలో అతడు సౌలు అని పిలువబడ్డాడు. క్రీస్తు సువార్త నిమిత్తం అతడు రోమాలో శిరచ్ఛేదనం చేయబడ్డాడు. కాలం అంతటిలోను గొప్ప మిషనరీ పనిని పౌలుచేసాడు.

– డాన్ హేచ్.

# శ్రేష్ఠమైన వాగ్దానములు

## (Better Promises)

- John Thiesen

యేసు క్రీస్తు పరిచర్యలో కొందరు పాతనిబంధన వైపు మరలేవారు. అట్టివారు నేడు మనమధ్య కూడ వున్నారు. మోషే యూదుల కు చెప్పినట్లు నేడు మనం కూడా శనివారం ఆరాధనకు కూడుకోవాలని వారు చెబుతారు. మరల పాతనిబంధనలో నిషేధించబడిన మాంసాహారములను మనం తినరాదని వారంటారు.

దేవుడు తన ప్రజలకిచ్చిన రెండు నిబంధనల వ్యత్యాసాన్ని తెలిసికొనుటలో విఫలమైనందున సంఘములలో గొప్ప గందర గోళం వున్నది. అయితే పాత క్రొత్త నిబంధనలలో యున్న వాగ్ధానముల తారతమ్యాన్ని తెలుపుట ద్వారా బహుశా అట్టివారిని క్రొత్త నిబంధన యొక్క క్రీస్తు దగ్గరకు తీసికొని రాగలము.

**జాతీయ, అంతర్జాతీయ భేదములు:**

పాతనిబంధన, మోషేధర్మ శాస్త్రమని పిలువబడినను అది యూదులతో మాత్రమే చేయబడెనుగాని మరెవరితోను కాదు. మోషే యూదులకు ఇట్లు చెప్పాడు: "యెహోవా మన పితరులతో కాదు, నేడు ఇక్కడ సజీవులమై యున్న మనతోనే యీ నిబంధన చేసెను" (ద్వితీ 5:3). గాని సువార్త అందరికీ, యూదులకు అన్యజనులకు వర్తించును. "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి" యని యేసు తన శిష్యులతో చెప్పెను (మార్కు 16:15).

**భౌతికం, ఆత్మీయం:**

మొదటినిబంధన శారీరకం, భౌతికం. ఈ భూమి మీద ఇశ్రాయేలీయులకు ఒక దేశం, కానాను దేశం వాగ్దానం చేయబడింది. వారు భూమి మీద బ్రతుకు దినములన్నిటను దానిని స్వాధీనపరచుకొందురు (ద్వితీ 12:1). గాని సువార్త ఆశీర్వాదములైతే ఆత్మీయములు, నిత్యములు. క్రైస్తవుని స్వాస్థ్యమైతే అక్షయ మైనది, వాడబారనిది (I పేతురు 1:4).

**తాత్కాలికం, నిత్యం:**

ఇశ్రాయేలీయులు దేవుని నిబంధనను నెరవేర్చిన యెడల వారికి ఆరోగ్యము, సంతానము, ఫలవంతమైన భూములు, పశువులు వాగ్దానము చేయబడినను, దానిలో

నిత్య జీవమును గూర్చి యేమీ చెప్పబడలేదు. (ద్వితీ 7:13-15). క్రైస్తవునికి పునరుత్థానములో మహిమ శరీరమును, పరలోక స్వాస్థ్యము వాగ్దానము చేయబడినది (2 కొరింథీ 5:1; 2పేతురు 3:12). అందు వలననే క్రొత్త నిబంధనలో శ్రేష్ఠమైన వాగ్దానములున్నవని హెబ్రీ పత్రిక లేఖకుడు సెలవిచ్చాడు. (హెబ్రీ 8:6).

నేటి ప్రజలు తమ విశ్వాసానికీ, ఆచరణకు మోషేధర్మశాస్త్రము వైపుమరలుట లో ప్రయోజనం యేమీ లేదు. ఆ నిబంధన అన్య జనులకు గాక ఇశ్రాయేలీయులతో చేయబడినది గనుక దానిలో ఎవరైనను ప్రవేశించాలని చూస్తే అతనికి తావేలేదు. అయినను యేసు నందలి నిత్యజీవమును, పరలోకమును, పునరుత్థానమును వీడి కొద్ది రోజులు ఇశ్రాయేలు దేశములో యుండుటకు ఎందుకు కోరుకోవాలి?

– జాన్ థీసస్

## There is Naught this side of Haven

Earthly life is like a vision,
Men is fantasies extol,
But the earth has no provision
That will satisfy the soul.

Here the house the soul is wearing
May be nourished well with deeds,
Be content with earthly caring,
But the soul has greater needs.

Flesh may joy in worldly pleasure,
Happy on the earth to trod,
Count its thrills and trifles treasure,
But the soul must be with God.

On the earth cannot be given
What eternal it requires,
There is naught this side of Heaven
To fulfill the soul's desires.

- Harry Presley

# క్రీస్తు వాడవా?

## (Of Christ?)

- Ray Hawk

"సహోదరులారా మీరందరు ఏక భావముతో మాట్లాడవలెననియు మీలో కక్షలు లేక యేక మనస్సుతోను ఏకతాత్పర్యముతోను మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మీలోకలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారి వలన నాకు తెలియ వచ్చెను. మీలో ఒకడు – నేను అపొల్లోవాడను మరియొకడు – నేను కేఫా వాడను, ఇంకొకడు – నేను క్రీస్తువాడనని చెప్పుకొను చున్నారని నాతాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీకొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరని యెవరైనను చెప్పకుండునట్లు, క్రిస్పునకును, గాయియుకు ను తప్ప మరి యెవరికిని నేను బాప్తిస్మమియ్య లేదు" (I కొరింథీ 1:10-13).

ఈ లేఖన భాగాన్ని గూర్చి ఒక బోధకుడు భావార్థము చెప్పుచు పౌలు వాడను, కేఫావాడను అని చెప్పుకొనే వారు మాత్రమే కాదు గాని క్రీస్తువాడనని చెప్పుకొనువారు కూడ విభజించువారని అన్నాడు! అయితే క్రీస్తు వాడనని జెప్పుకొను వారు విభజించు వారైతే వారు కరెక్టుగా యుండాలంటే ఎవరివారు కావాలి?

క్రీస్తునామమున బాప్తిసము పొందిన వారు విభజించువారైతే వారు ఎవరి నామము న బాప్తిస్మము పొంది యుండాలి?

"మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులు గా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామము లోనికి వారికి బాప్తిస్మమియ్యుడి" యని యేసు తన శిష్యులకు చెప్పెను. (మత్తయి 28:18-19). ఒకడు యేసు నామములోనికి బాప్తిస్మము పొందాలి. పెంతెకొస్తునాడు (అపొ.కా. 2:38), సమరయులు (అపొ.కా. 8.16), కొర్నేలి తన యింటివారు (అపొ.కా. 10:48), ఎఫెసీయు లు (అపొ.కా. 19:2) ఈ గొప్ప ఆజ్ఞకు లోబడిరి. అట్లు చేయుటలో వారు క్రీస్తు వారైరి. కొరింధీయులు కూడ అట్లే చేసిరని పౌలు చెప్పినందునను (I కొరింధీ 12:13), లూకా దానిని సమర్థించి నందువలనను (అపొ.కా. 18:8), కొరింధులో యున్న దేవుని సంఘము క్రీస్తుకు

చెందినదని మనం గ్రహించుకొనవచ్చును. (I కొరింథీ 1:1,13).

ఈ బాప్తిస్మము ఒక సమాధియని, అది క్రీస్తు మరణ సమాధి పునరుత్థానములకు సాదృశ్యమైనదని పౌలు సూచించాడు (రోమా 6:3,4,17). ఒకడు బాప్తిస్మములో నీటిలో ముంచబడినప్పుడు క్రీస్తు మరణములోనికి ప్రవేశించును. దాని నుండి లేపబడినప్పుడు ఆయన పునరుత్థానమును చిత్రీకరించును (రోమా 6:2-7; గలతీ 3:27). కొరింథీయులు చేసినది యిదే. అందువలన వారు క్రీస్తువారు.

మనకొరకు సిలువ వేయబడినది యేసు క్రీస్తే గాని, పౌలు, పేతురు మొ॥గు వారు కాదు. ఏమానవుడు మన కొరకు సిలువ వేయబడలేదు. యేసు తప్ప మరెవరు మన కొరకు సిలువ వేయబడనందున కొరింథీయులు క్రీస్తుకు తప్ప మరెవరికి చెందుదురు?

క్రీస్తులో ప్రవేశించి ఆయనతో ఏకము కావాలనేవారు క్రీస్తు నామములోనికి బాప్తిస్మము పొందాలి (ఎఫెసీ 5:25-32). కొరింథీయులు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందారు గనుక వారు పౌలు, అపొల్లో, కేఫా శరీరమునకు చెందిన వారుకాదు. క్రీస్తు వారు ఆయన శరీరములో యుందురు.

కొరింథులో క్రీస్తు శరీరములో సభ్యులై యున్నవారు పౌలు సంఘమని, అపొల్లో సంఘమని, కేఫా సంఘమని తమ్మునుతాము ప్రత్యేకింపబడగోరినప్పుడు వారు హితబోధన నుసరించక అనారోగ్య ఆచారమును ప్రారంభించిరి.

"తనకు తానే వ్యతిరేకముగా వేరు పడిన ప్రతి రాజ్యమును పాడైపోవును; తనకు తానే విరోధమైన యిల్లు కూలిపోవునని" యేసు ప్రభువు చెప్పారు (లూకా 11:17). క్రీస్తు శరీరమును విభజింపజూచినవారు శరీర సంబంధులయ్యారు (I కొరింథీ 3:3). క్రీస్తు బోధించని, నిర్మించని ఒక సంస్థను వారు స్థాపింప బూనుకొని అపరాధులయ్యారు. క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించారు, అనేక మత శాఖలను కాదు.


పౌలు, కేఫా, అపొల్లోల పేరున క్రీస్తు శరీరమును విభజించుట పాపము. అట్టి శాఖలు మానవులను పాపము నుండి రక్షించలేవు. క్రీస్తుకు గాక వేరే దానికి, వేరే వానికి చెంద ప్రయత్నించువారు యితరులను వెంబడించి తమకు తామే రక్షింప బూనుకొనువారు. అట్టి పని జరిగించ కూడదు. విచారం యేమంటే మానవులు అట్టి దానినే జరిగించుచు వాని సంఘము, వీని సంఘము అని పిలుచు కొనుచున్నారు. నీవు క్రీస్తు వాడవా?

– రే హాక్స్

# మతశాఖల సంబంధించని క్రైస్తవ్యము

## (Undenominational Christianity)

Bobby Dockery



నేటి క్రైస్తవ్యము తన మార్గాన్ని కోల్పోయింది. మానవ సంప్రదాయాలతో నిండి పోయింది. అది మొదటి శతాబ్దపు క్రైస్తవ్యమునకు మరలాలి; లేఖనముల యొద్దకు తిరిగి వెళ్లాలని Dr. హాన్స్ కుంగ్ అను యూరోపియన్ వేదాంత పండితుడు వ్రాసాడు. మతశాఖలకు సంబంధించని క్రైస్తవ్యాన్ని మనం ఆచరించాలి.

మతశాఖలకు చెందని క్రైస్తవ్యము సాధ్యమేనని నేను నమ్ముదును. ఒకడు ఏ డినామినేషన్‌కు చెందకుండా క్రైస్తవునిగా యుండుట సాధ్యమే. 21వ శతాబ్ధములో మొదటి శతాబ్దపు క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించాలంటే దిగువ సంగతులు అవుసరం.

1. బైబిలు మాత్రమే ఆధారంగా విశ్వాసులందరి ఐక్యత.
2. మానవకల్పిత ప్రమాణ పుస్తకములను, విశ్వాస ప్రమాణములను విసర్జించి బైబిలు ఒక్కటి మాత్రమే విశ్వాస ప్రమాణముగా ఎంచాలి.
3. క్రీస్తు ఒక్కరు మాత్రమే సంఘ శిరస్సుగా భావించాలి.
4. ప్రతిస్థానిక సంఘము స్వయం ప్రతిపత్తి కలిగి స్వాతంత్ర్యము కలిగియుండాలి.
5. దేవుని ప్రజలకు బైబిలు పేర్లనే వినియోగించాలి.
6. క్రొత్త నిబంధన సంఘ పాలన పద్ధతి ఆరాధన, సభ్యత్వ షరతులు మొదలగునవి పునరుద్ధరించబడాలి.

శాఖోప శాఖలుగా విడిపోయిన డినామినేషనల్ ప్రపంచములో డినామినేషనల్ కాని క్రైస్తవ్యము నేడు సాధ్యమా? అది అసాధ్యమంటారు కొందరు. గాని బైబిలు చెప్పు సంగతులు గమచించుము.

1. క్రీస్తు స్థాపించిన క్రొత్త నిబంధన సంఘము మత శాఖలకు చెందినది కాదు. ఆయన తన అనుచరుల ఐక్యత కొరకు ప్రార్థించారు (యోహాను 17:17).
2. మొదటి శతాబ్ధములో నిజక్రైస్తవ్యమును వ్యాపింప జేసిన విత్తనమే మనము నేడు కలిగియున్నాము.
3. మానవకల్పిత శాఖలను, సిద్ధాంతాల ను, ఆచారములను ఆరాధనను, రక్షణ మార్గాన్ని విడిచి క్రీస్తు వైపుకు ఆయన క్రొత్తనిబంధన వైపునకు మళ్లిన యెడల మతశాఖలది కాని క్రైస్తవ్యము నేడును సాధ్యమే.

బైబిలు ఒక్కటి మాత్రమే క్రైస్తవులను చేయును. మొదటి శతాబ్ధపు క్రైస్తవులు ఏమి విశ్వసించారో దానినే విశ్వసించి, దేనికి లోబడ్డారో దానికే లోబడిన యెడల మనమును వారివలె క్రీస్తు సంఘముగానే యుండగలము.

– బాబీ డోక్రీ

# దేవుని ప్రజలను వర్ణించుట

## (Describing God's People)

R.H. Tex Williams

ఎక్కడున్నా, ప్రజలకు పేర్లంటే చాల పట్టింపు. మన పేరు మనలకు పలువిధాలుగా గుర్తింపు నిస్తాది గనుక మనపేరు మనకు ప్రాముఖ్యం. గతంలోను, ప్రస్తుతంలోను కూడ పేరుకు ప్రాముఖ్యత యున్నది. ఉదాహరణకు యేసు యొక్క శిష్యుడగు సీమోను కేఫాయని పిలువబడ్డాడు. కేఫాయ నగా రాయి యని అర్థం. ప్రభువు అతనిని కేఫాయని ఎందుకు పిలిచారో తదుపరిమనకు తెలుస్తోంది. ఏలయనగా విశ్వాసంలో అతడు దిట్టయై స్థిరుడుగా యున్నాడు.

క్రీస్తు యొక్క శిష్యులను ఆత్మావేశ లేఖకులు క్రొత్త నిబంధనలో పలు నామకరణములతో వర్ణించారు. ఆ నామ కరణములు పేరు మాత్రమే గాక పలు సంగతులు వివరిస్తాయి. ఉదా: నా పేరు విలియమ్స్. నన్నెరిగిన వారు నాపేరును బట్టి నన్ను గుర్తిస్తారు. గాని నన్నెరుగనివారికి పలు పదములతో నన్ను గూర్చి చెప్పవీలగును. నేను వివాహితుడనని చెప్పబడవచ్చును. అంటే నాకొక భార్య, కుటుంబము ఉన్నదని యర్థము. నేనొక తండ్రినని గూర్చికూడ చెప్పబడవచ్చును. అంటే నాకు బిడ్డలున్నారని యర్థము. ఇవ్విధములైన నామకరణములు ఒకని పేరు కంటే ఎక్కువ తెలియజేయును. క్రీస్తు శిష్యుల యొక్క ఒక నామకరణానికి ప్రత్యేక భావమున్నది. అపో.కా. 11:26లో "అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" యని లూకా వ్రాసాడు. వారు క్రీస్తును ఆయన బోధను నిశితంగా అనుసరించేవారు గాన వారు క్రైస్తవులనబడిరి. క్రైస్తవులు కానివారు క్రైస్తవులకిచ్చిన పేరు కాదది ఏలయనగా పరిశుద్ధాత్మావేశము వలన పేతురు "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ ననుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచ వలెనని" వ్రాసాడు (I పేతురు 4:16).

**దేవుని ప్రజలు** అనగాఎవరో, ఈలోకం లో వారేమి చేయాలో యను సంగతులు వర్ణించుటకుగాను దేవుడు వారికి పలు నామకరణములిచ్చారు. ఉదాహరణకు దేవుని ప్రజలను బైబిలు క్రీస్తు సంఘములని పిలుచు చున్నది. "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" యని రోమా 16:16లో వ్రాయబడి యున్నది. పౌలు మాసిదోనియ, అకయ, కొరింధులలో యున్న

సంఘములను దర్శించాడు. రోమాలో యున్న క్రైస్తవులకు ఒక పత్రికను వ్రాయుచున్నానని అతడు వారికి తప్పక తెలియజేసి యుండగా వారందరు రోమాలో యున్న సంఘమునకు తమ వందనములు పౌలు ద్వారా తెలియజేసారు.

క్రొత్త నిబంధనలో సంఘమను పదము క్రీస్తుకు చెందిన ప్రజలను ఎల్లవేళలా తెలియజేయును. "నా సంఘమును నేను కట్టుదునని" యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 16:18). క్రీస్తుకు చెందిన వారితో సంఘము సమకూర్చబడినది ఏలయనగా వారు క్రీస్తు స్వరక్తముతో కొనబడినవారు (అపొ.కా. 20:28). క్రీస్తు సంఘము అనగా క్రీస్తుకు చెందిన సంఘమని యర్థము గాని అదొక డినామినేషన్ అని కాదు. అది సంఘము యొక్క యాజమాన్యమును సూచించుటకు పయోగింపబడిన లేఖ నార్థనామము.

క్రొత్త నిబంధనలో క్రైస్తవులను బైబిలు పలు విధములుగా వర్ణించుచున్నది. ఉదా: I తిమో 3:15లో పౌలు తిమోతికి ఇట్లు వ్రాసాడు: "దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అదినీకు తెలియజేయలెనని యీ సంగతులునీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది". ఇక్కడ దేవుని ప్రజలు దేవుని మందిరము, జీవముగల దేవుని సంఘము అనగా దేవుని కుటుంబమని వర్ణించబడిరి. క్రైస్తవులు ఒండొరులతో కుటుంబ సంబంధము కలిగియున్నారు. వారు ఒకరికొకరు సహోదరులు, సహోదరీలు. క్రైస్తవుల దేవుడు సజీవుడు, గనుక ఆయనది జీవముగల సంఘము.

"సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునైయున్నది" యని పౌలు చెప్పాడు. క్రైస్తవులు, సంఘము దేవుని గూర్చి, యేసు క్రీస్తును గూర్చి, పరిశుద్ధాత్మునిగూర్చి, రక్షణ, పరలోకము మొదలగు అంశములను గూర్చిన సత్యాన్ని ప్రకటించాలి, పరిరక్షించాలి. సర్వసృష్టికి సత్యసువార్తను ప్రకటించే బాధ్యత సంఘానికి అప్పగింపబడినది.

క్రొత్త నిబంధనలో సంఘమును గూర్చి పరిశుద్ధాత్ముడు ఇంచుమించు 25 రకాలుగా వర్ణించారు. అవన్నియు లేఖనార్థమైన వర్ణనలే. దేవుని ప్రజలకు దేవుడిచ్చిన పేర్లనుపయోగిస్తు డినామినేషనల్ పేర్లు విసర్జించుట మంచిది.

– ఆర్. హెచ్. విలియమ్స్

# నీవు క్రైస్తవునిగా ఎందుకు వుండాలి?

## (Why should you Be a Christian)

- Jack Harriman

### ఆత్మీయాశీర్వాదముల వలన:

ప్రార్థించే ఆశీర్వాదము (I పేతురు 3:12). రక్షింపబడితిననే సంతోషము, సమాధానము (2 తిమో 2:10). దేవుడు తన జీవితంలో యుండి నడిపించుచున్నాడనే గ్రహింపు (రోమా 8:28). మరియు నిజ క్రైస్తవులు అనుభవించు ఆత్మీయాశీర్వాదముల కొరకు నీవు క్రైస్తవునిగా యుండాలి.

### అది సరియైన నిశ్చయత గనుక:

ఇక్కడ సమృద్ధి జీవమును (యోహాను 10:10), తదనంతరము నిత్యజీవితమును (మత్తయి 25:46) కలిగియుండుటకు చేయు నిశ్చయత సరియైనది. సర్వశక్తిమంతుడైన దేవునితో తండ్రి కుమారుల సంబంధము కలిగియుండే తరుణం గొప్పది. అందుకై నీవు క్రైస్తవుడవు కావాలి.

### క్రీస్తు జీవితానికి ప్రయోజనం చేకూర్చుతారు:

ప్రయోజనం లేని మానవుడు మరణిం చిన వానితో సమానము. క్రైస్తవుడు బ్రతుకు టకు సరియైన కారణం గలవాడు. అతడు దేవుని మహిమపర్చుటకు జీవిస్తాడు (మత్తయి 5:16), మరియు ఇతరులకు క్రీస్తును గూర్చి బోధిస్తాడు. (మార్కు 16:15).

### క్రైస్తవుడగుట నీ విధి:

మొదటిగా దాన్ని నీకు నీవే బాకీ పడ్డావు. రెండవది, నీ కుటుంబానికి నీవు క్రైస్తవునిగా యుండుట అవసరం. మూడవ దిగా, నీ పొరుగువానికొరకు, నీ దేశము కొరకు నీవు క్రైస్తవుడవుగా యుండుట అవసరం.

### దేవునికి నీ పరిచర్య అవసరం:

ప్రకటింపబడుటకు సువార్త మానవుల కీయబడింది (2 కొరింథీ 4:7). దేవుని ద్రాక్ష తోటలో పనిచేయువారు కొద్దిమందియే (మత్త 9:37). నీవు దేవునికి కావాలి.

### దేవుని ప్రేమ వలన:

దేవుడు నిన్ను ప్రేమించుచున్నారు (యోహాను 3:16). క్రీస్తు నిన్ను ప్రేమించు చున్నారు (రోమా 5:18). అందువలన క్రైస్తవుగాని నీవుండాలి. వేరే మార్గము లేదు (2కొరి 5:14).

**పరలోకమనే బహుమానము కొరకు:**

మాటలతో వర్ణింపనలవికాని శ్రేష్టమైన ప్రదేశం పరలోకం! దాన్ని నీవు పోగొట్టు కొనకూడదు. దాన్ని కోల్పోతే సమస్తము కోల్పోయినట్లే!

**నరకభీతి గొప్పది:**

నరకం యొక్క ఘోరస్థితిని కూడ మాటలలో వర్ణించలేము. అదికటిక చీకటి గల అగాధము. దానిలో అగ్ని ఆరదు, పురుగు చావదు. అక్కడ ఏడ్పును పండ్లుకొరకుటయు ఉండునని యేసు చెప్పారు. నేనక్కడికి వెళ్లదలచుకోలేదు. నీవు కూడా వెళ్లకూడదు.

అవును క్రైస్తవునిగా యుండుటకు అనేకమంచి కారణాలున్నాయి. ఈ జీవితం అస్థిరం; దేవుడు ఈ రోజే నీకు రక్షణను వాగ్దానం చేసారు (2కొరి 6:1,2) దేవుని సేవించుటకునీకున్న సమయం సంకుచితమే గనుక నీవు క్రైస్తవునిగా యుండాలి.

– జేక్ హేరిమన్.

# "I Have Finished the Race"


All of those workouts before the race;
Just remember to keep your pace.
The starter shouts, "Runners, get ready"
Your heart beats faster, your hands are unsteady.
The gun goes off, you starts to run,
By the end of the first lap you feel you are done.
They're closing in, you keep ahead;
Just try to remember what the coach has said
One more lap, it's the loughest one;
This is when you really must run.
As you finally finish the hardest mile,
On your worn-out face is a very tired smile.

- Author Unknown

# స్థానిక సంఘమునకై దేవుని నమూనా

## (God's Pattern for a local church)

Clarence De Loach. Jr.



అపో.పౌలు తాను చేసిన రెండవ సువార్త దండయాత్రలో థెస్సలోనికయలో క్రీస్తు సంఘమును స్థాపించెను (అపో.కా.18). కొంతకాలమైన తరువాత వారెట్లున్నారో తెలిసికొనుటకు తిమోతిని వారి యొద్దకు అతడు పంపెను. తిమోతి పౌలు దగ్గరకు తిరిగి వచ్చినప్పుడు వారి "విశ్వాసమును గూర్చియు ప్రేమను గూర్చియు సంతోష కరమైన సమాచారము" అతని యొద్దకు తెచ్చెను (I థెస్స 3:6). తరువాత పౌలు వారికి దేవుని సంఘము యొక్క లక్షణాలను తెలియజేస్తూ పత్రికలను వ్రాసెను.

**అది రక్షింపబడిన సంఘము**

"దేవునివలన ప్రేమింపబడిన సహోదరు లారా మీరు ఏర్పరచబడిన సంగతి" (I థెస్స 1:4): వారు క్రీస్తు యేసునందున్న వారు (1:1). వారి మార్పు యదార్థం. వారు విగ్రహములను విడిచిపెట్టి జీవముగల వాడును సత్యవంతుడునకు దేవునికి దాసులైరి (1:9). దేవుని వలన మార్పు చేయబడకపోతే, ఏ స్థానిక సంఘము దేవుని కొరకు ప్రజలను సంపాదించలేదు. స్థానిక సంఘము నిజంగా, యదార్థముగా మార్పు

జెండాలి. అది దేవుని నమూనా.

**అది రక్షింపబడిన సంఘము**

"దేవుని వలన ప్రేమింపబడిన సంహోదరులారా మీరు ఏర్పరచబడిన సంగతి" (I థెస్స 1:4): పౌలును తన జత పనివారును క్రీస్తును వారి మధ్య మాదిరిగా కనుబరచారు. మాదిరి శక్తివంతమైనది. వారు చూచినదానిని అనుకరించారు. వ్యక్తిగత క్రైస్తవులు క్రీస్తుకు సమర్పించుకొంటే, వారు క్రీస్తువలె ప్రవర్తిస్తారు. ఐక్యతకు అది ఆధారం. ప్రతివాడు క్రీస్తును వెంబడిస్తే ఒండొరులతో సరిగనే సహగమనం చేయగలరు.

**అది ఆత్మలకొరకు ఆసక్తి గల సంఘము**

ఆదిమ క్రైస్తవులు తమ మాదిరికరమైన జీవితముల వలన ఒక ప్రాంతమునంతా మార్చగలిగేవారు. వారి సంతోషాన్ని ప్రవర్తనను గమనించిన ప్రజలు క్రీస్తువైపు ఆకర్షితులయ్యేవారు. నిజక్రైస్తవ జీవితం మాటలేకాదు, చేష్టలు కూడాను. మనం వున్న దాన్ని బట్టి సువార్త వ్యాపిస్తాది. సువార్త నోటి ద్వారాను క్రియల ద్వారాను వ్యాపిస్తాది.

**అది పరిచర్యచేయు సంఘము**

వారు విగ్రహములను విడిచిపెట్టి జీవముగలవాడును సత్యవంతుడునగు దేవుని వైపు తిరిగిరి (I థెస్స 1:9). మనం కూర్చోడానికి కాదు. గాని పరిచర్య చేయడానికి రక్షింపబడ్డాము. మనం దాసులము! క్రీస్తు మన యజమాని. మన పరిచర్యకు మాదిరి యేది? యేసు వైపు చూడు! మత్తయి మార్కు లూకా, యోహానులను పఠించు! ఆయన నశించిన వారిని వెదికారు. చీకటిలో యున్న వారికి వెలుగును ప్రసాదించారు. వేదనలో యున్నవారికి నిరీక్షణ నిచ్చారు. ఆయన చిన్న పిల్లలను చేర్చుకొన్నారు. దుఃఖములో యున్న వారికి ఆదరణను, నిరాశలోయున్న వారికి నిరీక్షణను యిచ్చారు. ఆకలిగొన్నవారికి ఆహారమునిచ్చారు, లేఖనములను బోధించారు. "ఆయన మేలు చేయుచు సంచరించుచుండెనని" పేతురు చెప్పాడు (అపొ.కా. 10:38). ఆయన జీవితం, పరిచర్య తన సంఘానికి గొప్ప మాదిరి.

**అది కనిపెట్టు సంఘము**

వారు యేసు యొక్క రాకడకొరకు కనిపెట్టుచుండిరి. (1:10). యేసు పరలోకము నుండి వచ్చునని యెదురు చూచుచుండిరి. అదే వారి పరిచర్యకు గల కారణం. యేసు యొక్క రాకడను మనం ఎన్నడు విస్మరించరాదు. ఆయన వచ్చు పర్యంతం ఆ రాజు యొక్క సేవలో ముందుకు సాగిపోవుదము గాక!

**– క్లేరెన్స్ డిలోచ్**

# క్రొత్త నిబంధన సంఘము దాని ఆరాధన

## (The New Testament Church and its Worship)

— Dennies R. Smith

మొదటి శతాబ్దమునుండి కూడ యేసు క్రీస్తును ఆయన అపొస్తలులును సంఘమునకు ఉద్దేశించిన ఆరాధన క్రమము నుండి జనులు తొలగిపోయిరి. ప్రజలు దేవునికి తమ యిష్టము వచ్చిన సంగతులను అర్పించుచున్నారు. కొందరు నాటికలను, సంగీత కచేరీలను, వాద్యములను, క్రిస్మసు, ఈస్టరు అనుపండుగలను దేవునికి సమర్పించుచున్నారు. అయితే ఇవన్నీ చేయుటకు బైబిలు ఎక్కడ అనుమతినిచ్చుచున్నది? యనే ప్రశ్నను మనం అడుగవచ్చు.

బైబిలులో సూక్ష్మమైన ఆరాధనను మొదటి శతాబ్దములో ఆరంభమైన సంఘములో మనం చూడవచ్చు. వారి ఆరాధన అంతయు చాలమట్టుకు గృహాలలో జరిగేది (అపో. కా. 2:46; I కొరింథీ 16:19). సంఘచరిత్రయొక్క ప్రసిద్ధ ఆదిమ లేఖకులు సంమారాధన సూక్ష్మమైనదనుటలో ఏకీభావము కలిగి యున్నారు. ఆరాధనలో వారు ప్రార్థన, పాటలు, వాక్యోపదేశము, ప్రభురాత్రి భోజనము, కానుకలు యిచ్చుట చేసేవారని చరిత్రకారులు చెప్పుచున్నారు.

"బైబిలు మాట్లాడుచోట మేము మాట్లాడుదుము, బైబిలు మౌనియైన చోట మేము మౌనముగా యుందుము" అను విజ్ఞాపన అనేకులను ఆకర్షించుచున్నది. దేవుని వాక్యము "నాపాదములకు దీపమును, నాత్రోవకు వెలుగునైయున్నది" గనుక క్రీస్తు సంఘము బైబిలును మాత్రమే వినియోగించుటను బట్టి అనేకులు అభినందించుచున్నారు.

చాల కాలము నుండి ఆరాధనలో మానవ కల్పిత పద్ధతులు, సిద్ధాంతములు మిళితమై పోయాయి గనుక దైవారాధనలోని సూక్ష్మయతను ప్రజలు గ్రహించుకొనలేక పోయారు. ఆరాధనలోనికి ఆచార కర్మలనే కములను మానవులు ప్రవేశపెట్టుటచే అనేకులు బైబిలును గ్రహించుకొనలేమనే నిర్ధారణకు వచ్చేసారు. గనుక దానిని చదివి పరీక్షించుకొనడం మరచిపోయారు.

బైబిలు యిట్లు చెప్పుచున్నది: "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2తిమో 3:16-17). అందువలన ప్రతివిషయములోను మనం లేఖనములు చెప్పుచున్నట్లే చేయాలి.

– డెన్నిస్ స్మిత్

# నిజ సంఘము ఏది?

## (Which one is the Real Church?)

- Jimmy Jividen

రకరకాల సంఘాలు, విశ్వాస ప్రమాణాలు, బోధకులు ఉండుటవలన క్రైస్తవ లోకం గందరగోళంగా యున్నదనుటలో సందేహము లేదు. వారందరు ఒకే ప్రభువును వెంబడించుచున్నామని చెప్పుదురు. మానవుడేమి చేయగలడు?

తన ఊహప్రకారమున్న సంఘము కొరకు అతడు ప్రతి సంఘమును పరిశీలించవలెనా? తన పితరుల యొక్క సంఘమును, ఆచారమును అతడు గ్రుడ్డిగా వెంబడించవలెనా? అతడు పైనుండి కలిగే ఏదో భావోద్రేకమైన శక్తి కొరకు కనిపెట్టవలెనా? దానినే దేవుని బయల్పాటని అంగీకరించవలెనా?

రకరకాల ఆరోపణల మధ్య అతడు నకిలీల నుండి అసలును ఎట్లు కనుగొనగలడు? ఒకే ఒక్క సంఘమున్నదని చెప్పుట లేఖనార్థమైనదే. ఆమోదయోగ్య మైనదే. అట్లే ఒకే ఒక్క నిజ సంఘమున్నదని కూడ చెప్పుట లేఖ్యార్థమే (ఎఫెసీ 4:4-5).

అయితే, ఈ సంఘాన్ని ఎట్లు కనుగొనగలము? క్రీస్తు సంఘము మానవులచే స్థాపించబడలేదు. అది సాంస్కృతిక పరిణామము వలన ఉద్భవించ లేదు. సంఘము దైవికం, పరిశుద్ధం; మార్పు జెందనిది. అది దేవునిచే సంకల్పించబడి, యేసుక్రీస్తు రక్తముచే కొనబడినది. అది దేవుని మందిరము. పరిశుద్ధాత్మచే బైబిలులో వివరించబడినది. మనం బైబిలును తెరచి చూస్తే నకిలీనుండి అసలైన దానిని కనుగొనగలము. దానిని గూర్చి ఆలోచించుము!

**- జిమ్మా జివిడెన్.**

# పరలోకాశీర్వాదము

## The Blessing of Heaven

- Wayne Jackson

మనం ప్రస్తుతమున్న ప్రదేశమునుండి పరలోక రహస్యములను గ్రహించుకొనలేక పోయినను, పరలోకాశీర్వాదములను గూర్చి బైబిలు చెప్పు దానిని తప్పక గ్రహించుకొన వచ్చును.

**1. ఇహలోక సంబంధమైన సమస్యల ను వీడి పరలోకము ఒక విశ్రాంతి పొందు ప్రదేశము.** "ఇప్పటినుండి ప్రభువునొందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని; నిజమే వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రక 14:13). "కాబట్టి --మనలో ఎవడు పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్తపడుదము" (హెబ్రీ 4:11).

**2. పరలోకము కోతకోయు ప్రదేశము:**

మనము విధేయత చూపుచు జీవించు ప్రదేశము భూమి. ఇక్కడ కృషి చేస్తూ పరలోకంలో ధనం కూర్చుకోవాలి. అక్కడ అనుభవించాలి (మత్తయి 6:19). మనం పరలోక జనాభాను అభివృద్ధి చేయుటలో కృషి చేస్తే అక్కడ గొప్ప సంతోషము కలుగును (I కొరింధీ 3:14).

**3. పరలోకము ఆనందమయ ప్రదేశము:**

క్రీస్తుకు నమ్మకముగా యున్నవారిని ప్రభువు చూచి, "భళా, నమ్మకమైన మంచి దాసుడా నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోష ములో పాలు పొందుమని" చెప్పును (మత్త 25:21). పరలోకములో ప్రవేశించు వారందరు, దుష్టశక్తులపై తాము సాధించిన విజయం నిమిత్తం గొప్పగా సంతోషించెదరు (ప్రక 12: 12; 19:17).

**4. పరలోకం నీతి గల ప్రదేశము:**

"గొర్రెపిల్లయొక్క జీవ గ్రంథమందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురుగాని, నిషిద్ధమేదైనను, అసహ్యమైన దానిని అబద్ధమైన దానిని జరిగించువాడైనను

దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపదు" (ప్రక 21:27). "కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును, విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపట యుండును" (ప్రక 22:15).

**5. పరలోకం బాధ్యత గల ప్రదేశము:**

యేమి చేయకుండా చేతులు ముడుచుకొని కూర్చునే ప్రదేశం పరలోకం కాదు. అక్కడ "ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖ దర్శనము చేయుచుందురు" (ప్రక 22:4). యేసు చెప్పిన ఒక ఉపమానములో యజమానుడొకడు తన పదిమంది దాసులను పిలిచి వారికి పది మీనాలనిచ్చి నేను వచ్చువరకు వ్యాపారము చేయుడని చెప్పెను. ఆ యజమానుడు తిరిగి వచ్చి, వారి యొద్దలెక్క చూచుకొని, వారు సంపాదించిన నిష్పత్తిలో మరికొంత బాధ్యతను వారికప్పగించెను. (లూకా 19:17-19).

**6. పరలోకం ఒండొరులను గుర్తించి తిరిగి కలసికొనే ప్రదేశము:**

గోత్రకర్తలు మరణించి నప్పుడు వారు "తమ పితరుల యొద్దకు చేర్చబడిరి" (ఆది.కా. 25:8; 35:29). యాకోబు, దావీదులు తాము చనిపోయినప్పుడు తమ ప్రియులతో కలసికొందుమని తలంచారు. (ఆది.కా. 37:351 2సమూ 12:23). "అనేకులు తూర్పునుండియు, పడమట నుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతోకూడను, యాకోబుతో కూడను పరలోక రాజ్యమందు కూర్చుందురని" యేసు ప్రభువు చెప్పెను (మత్త 8:11). పరలోక ప్రయాణములో ముందుకు సాగుటకు తాను ప్రోత్సహించిన వారిని పరలోకంలో కలసికొనుట ఆనందమును అతిశయమునని పౌలు చెప్పాడు (I థెస్స 2:19-20). దీనిని బట్టి పరలోకంలో ఒకరినొకరు గుర్తుపట్టగలము అని గ్రహింపగుచున్నది.

ఇన్ని గొప్ప ఆశీర్వాదములు మన యెదుట ఉన్నవి గనుక, ఆ ఘనమైన గమ్యమును చేరుటకు మనం మరింత ఆసక్తి కలిగి కృషి చేయాలి.

**- వేయిన్ జేక్సన్.**

# నీవు రాజ్యవిత్తనము విత్తుచున్నావా?


(Are you sowing the seed of the Kingdom?)

- Maxie B. Boren

దేవుని రాజ్యము యొక్క విత్తనము వాక్యమని యేసు బోధించెను (లూకా 8:11). యోగ్యమైన మంచి హృదయాలలో దేవుని వాక్య విత్తనము విత్తబడితే అది ఆయన మహిమార్థమై మంచి ఫలములనిచ్చును. దేవుని వాక్యము నిష్ఫలముగా మరలక అది ఆయనకు అనుకూలమైన దానిని నెరవేర్చును (యెషయా 55:11). యాకోబు 1:18; I పేతురు 1:23 కూడ చూడుము.

అయితే నేటి క్రీస్తు సంఘము రాజ్య విత్తనము విత్తుచు పనిచేయుచున్నదా? యనే ప్రశ్నను మనం గమనించాలి. ఆయా వ్యక్తుల తో సంఘము సమకూడి యున్నందున ప్రతి క్రైస్తవుని "నీవు రాజ్యము యొక్క విత్తనము విత్తుచున్నావా"? యని మనం అడగాలి. చాల మంది క్రైస్తవులమని చెప్పుకొనేవారు, "నేను యితర పనుల తొందరలలో యున్నాను. వాక్యము విత్తుటకు నాకు సమయం, తీరిక దొరుకుట లేదని" చెబుతారు.

మొదట మనం దేవుని వాక్యాన్ని విత్తుటకు ప్రాధాన్యత యివ్వాలని ప్రతిచోట యున్న సహోదరులకు నేను విజ్ఞప్తి చేయు చున్నాను. మన బంధువులు, మిత్రులు,



సహచరుల మధ్య దేవుని వాక్యాన్ని మనం బోధించవచ్చును. యిది అత్యవసరం. ఏలయనగా ఆయా వ్యక్తులయొక్క నిత్య గమ్యము దీనిపై ఆధారపడియున్నది.


అపవాది కూడ గురుగులను విత్తుచు తీరిక లేకయున్నాడను సంగతి గ్రహించాలి. అపవాది గురుగులను విత్తుచుండగా సంఘ సభ్యులు నిద్రపోవు చున్నారా? (మత్తయి 13:24-30; 36-43). ఎంత విచారము! తీర్పునాడు అపవాదికి తన అనుచరులకు సంభవించేది శ్రమ, గాని నిద్రపోవుచున్న క్రైస్తవుల సంగతి యేమిటి? (ఎఫెసీ 5:14 చదువుము).

- మేక్సీ బోరెన్

# కుటుంబ విలువలు ప్రాముఖ్యమా?

(Are family Values Important?)

- Hardeman Nichols



కుటుంబ విలువలను గూర్చి అందరు చివరకు రాజకీయ వేత్తలు కూడ నేడు మాట్లాడుచున్నారు. ఈ సంగతులు రాజకీయాలలోనికి రాకూడదని కొందరంటారు. యివి చాలా ప్రాముఖ్య సంగతులని మరికొందరంటారు. ఈ అంశమును గూర్చి చాలా వాడిగా వేడిగా చర్చించుకోవచ్చు.

అనేకులు కుటుంబ విలువలను గూర్చి ప్రాముఖ్యముగా ఆందోళన చెందుచున్నారనుట నిర్వివాదాంశము. అందరు ఈ విషయంలో ఆసక్తి కలిగియుండాలి. రోజులు మారాయి గనుక కుటుంబవిలువలు మారాలనే వారు లేకపోలేదు. అయితే అట్టి వారు కోరే మార్పులను బట్టి సమాజము యొక్క నైతిక స్థాయి పతనమవుతుంది.

మానవులందరు దేవుని స్వరూపమున చేయబడినవారే. "యెహోవాయే దేవుడని తెలిసికొనుడి. ఆయనే మనలను పుట్టించెను. మనము ఆయనవారము. మనము ఆయన ప్రజలము. ఆయన మేపు గొర్రెలము" (కీర్త 100:3). మనం దేవుని బిడ్డలము గనుక. మన జీవితాలకు నియమాల నేర్పరచే హక్కు

ఆయనకేయున్నది. దేవుడు ఏర్పాటు చేసిన మూడు వ్యవస్థలలో మొదటిది కుటుంబము. కుటుంబ విలువల మార్పు కోరుచున్న తననాటి మతగురువులతో యేసు ఇట్లు వాదించారు: "పరిసయ్యులు ఆయనను శోధింపవలెనని ఆయన యొద్దకు వచ్చి - ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడుగగా ఆయన సృజించినవాడు ఆది నుండి వారిని పురుషునిగాను, స్త్రీనిగాను సృజించెననియు, ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుగాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను" (మత్త 19: 3-7). దేవుని కుమారుడిచ్చిన సూత్రమే ప్రతి కుటుంబ సూత్రమైయుండాలి.

బైబిలు ప్రకారము దేవుడొక పురుషునికి ఒకే స్త్రీని సృష్టించి వారు జీవితాంతము వరకు ఏకమైయుండాలని నిర్ణయించెను. ఈ సూత్రాన్ని బట్టి బహుభార్యలను/భర్తలను కలిగియుండుట నిషేధించడం జరిగింది. అట్లే స్వలింగసంపర్కము కూడ నిషేధించబడింది. ఏ చిన్న కారణానికైనా పరిత్యాగ పద్ధతిని కూడ యేసు నిషేధించారు. "వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరి యొకతెను పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు, విడనాడ బడినదానిని పెండ్లి చేసుకొనువాడు వ్యభిచారము చేయుచు న్నాడనియు" ఆయన చెప్పెను (మత్తయి 19:9).

విడనాడబడిన వారిని, అనాథలను ఇబ్బంది పెట్టే వారిని దేవుడు గమనిస్తాడు. బైబిలు ఇట్లు చెప్పుచున్నది: "తన పరిశుద్ధాల యమునందు దేవుడు తండ్రి లేని వారికి తండ్రియు, విధవరాండ్రకు న్యాయకర్త యునైయున్నాడు. దేవుడు ఏకాంగులను సంసారులుగా చేయువాడు. ఆయన బంధింపబడినవారిని విడిపించి వారిని వర్ధిల్లు జేయువాడు" (కీర్తన 68:5,6). మరల దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది: "పేదలకును, తల్లిదండ్రులు లేనివారికిని న్యాయము తీర్చుడి, శ్రమగలవారికిని, దీనుల కును న్యాయము తీర్చుడి. దరిద్రులను నిరుపేదలను విడి పించుడి. భక్తిహీనుల చేతిలో నుండి వారిని తప్పించుడి" (కీర్తన 82: 3-4).

కుటుంబవిలువలు, ప్రాముఖ్యమైనవి. వాటిని క్షణమాత్రముండు వినోదములకు, భౌతిక ఆనందము కొరకు అమ్మివేయరాదు. కుటుంబ విలువలు నీకు ప్రాముఖ్యమా?

**- హార్డిమన్ నికల్స్**

# ఒక కుటుంబ నిశ్చయత

## (A Family's Determination)

- Danny Cline

నిశ్చయత! అది కుటుంబములో ఎంతో అవసరం. అది విజయానికి సోపానం.

మోషే తండ్రి, లేవీయుడైనను, తన వంటి యాజక కుటుంబములోనున్న స్త్రీనే వివాహమాడెను (నిర్గామ 6:16-20). వారిద్దరు పరస్పర ఆదర్శాల నిమిత్తం జీవించుటకు నిశ్చయించుకొన్నారు. ఒక క్రైస్తవ స్త్రీని/పురుషుని పెండ్లాడాలంటే గొప్ప నిశ్చయత అవసరం.

ఆమె గర్భవతియై యొక కుమారుని కనెను (నిర్గమ 2). యిది సహజంగానే యున్నది. ఈ రోజులలో అనేకులు గర్భ విచ్ఛిత్తికి పాల్పడుచుండుట విచారకరం. పిల్లలను కనుటకు నిశ్చయత అవసరం.


ఫరోరాజు హెబ్రీ మగశిశులను చంపించుచున్నందున మోషే యొక్క తల్లి తన కుమారుడు బ్రతకాలని నిశ్చయించుకొన్నది. అందువలన జాగ్రత్తగా ఆ శిశువును దాచగలిగింది. అయితే నేడు అనేక కుటుంబాలు ముక్కలై పోతుంటే, నీ కుటుంబం సక్రమంగా యుండాలంటే నిశ్చయత అవసరం.

ఆ మగశిశువును ఫరో కుమార్తె కనుగొనగానే, మోషే యొక్క అక్క అతని తల్లినే దాదిగా ఏర్పాటు చేయబడేలాగున నిశ్చయించుకొన్నది. ఈ రీతిగా వారంతా తమ కుటుంబము విజయం సాధించాలనే నిశ్చయించుకొన్నారు.

మోషే బాల్యదశలోనికి వచ్చాడు. అతని కంటె గొప్ప నిశ్చయత గల వాడొకడు కనబడడు. అతని విశ్వాసము రాజభవనం నుండి అరణ్యమునకు నడిపించింది. గాని అతడు తట్టుకొన్నాడు, "అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు స్థిరబుద్ధి గలవాడై" యుండెను (హెబ్రీ 11:27).

గృహంలో నేర్చుకొనిన స్థిరబుద్ధి వలన ఒక జనాంగము సంరక్షించబడెను. దాని నుండి దేవుని కుమారుడు ఉద్భవించెను, మనకు రక్షణ లభించెను!!

- డేనీ క్లైయిన్



# పరలోక రాజ్యపౌరులు

- Joe Row

మన ప్రభువు లోతైన పాఠములను బోధించుటకు చాలా సామాన్యమైన ఉదాహరణలను ఉపయోగించారు.

యేసు ఆయన రాజ్యమును గూర్చి చెప్పెను. ఆయన శిష్యులు పరలోక రాజ్యమును గూర్చి అవగాహనలేనివారు మరియు పరలోకరాజ్యములో ఎవడు గొప్పవాడో తెలుసుకొనవలెననెడి ఆతృత కలిగి యుండిరి. ఆయన చిన్నపిల్లవాని పిలిచి పరలోక రాజ్యపౌరులు కాగోరువారు చిన్నపిల్లవాని గుణగణాలను కల్గియుండాలని జవాబిచ్చెను.

**1. వినయము: (Humility)**

చిన్నపిల్లవాడు వినయమునకు వారసుడు. పరలోక రాజ్యవారసులు కాగోరు వారివలె అతని స్వభావము యావత్తు నమ్మిక, నమ్రత లేక వినయములపై, ఆధార పడుటయై యున్నది. పరలోక రాజ్యములో ప్రవేశించవలెనన్న మన పెద్దల గర్వపు స్వభావమునుండి మార్పు చెందాలని ఈ చిన్న ఉదాహరణ ద్వారా యేసు బోధించారు. మన యొక్క స్వంత చిత్తాన్ని ప్రక్కన పెట్టి ఆయన వాగ్దానముల ఎడల నమ్మిక యుంచాలి మరియు మనము చేయు పనులన్నిటియందు ఆయనపై సంపూర్తిగా ఆధారపడాలి. ఆయన మన ప్రభువై యున్నాడు- ఆయన మనలను నడిపించుటకు గాను ఆయన ఎడల నమ్రత కలిగియుండాలి.

**2. నమ్మిక కలిగి యుండాలి: (Trust)**

చిన్న పిల్లవాడు తన తల్లి లేక తండ్రి యొక్క చేతిని పట్టుకొని ఏ భయమును ఏ సంశయమును లేకుండా యుంటాడు. తన యొక్క కాపుదల కొరకు, సౌఖ్యము కొరకు, అతని నమ్మిక కొరకు మరియు నడిపింపు కొరకు వారివైపు చూస్తాడు. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువైన యేసుతో కూడా క్రీస్తు రాజ్యపౌరులు అట్టి సంబంధాన్ని కలిగి యుండాలి.

**3. సాధారణత్వము: (Simplicity)**

పెద్దవారివలె ఒక చిన్నపిల్లవాడు తనమేలే చూచుకొనవలెనను కోరిక కలవాడు కాడు. అతి ఖరీదైన ఆట వస్తువుకు బదులు చిన్న అట్టపెట్టెతో ఆనందంగా ఆడుకొన గలడు. అతి సాధారణమైన విషయములలో ఆనందాన్ని మరియు స్వయం సమృద్ధిని పొందగలడు. అవసరతలో నున్నవారికి

సేవచేయడం ద్వారా, మన తోటి సహోదరులు శారీరక, ఆత్మ సంబంధమైన అవసరతలను తీర్చుట ద్వారా పరలోక రాజ్య సంబంధులు ఆనందాన్ని పొందవచ్చు. ఏ స్థితిలో ఉన్నప్పటికి ఎక్కడ యున్నప్పటికి స్వయం సమృద్ధిని కల్గియుండుటలో శాంతి కలదని అతడు తెలిసికొనవలెను.

**4. ఉపదేశమును అంగీకరించుట:**

**(Accepts Instructions)**

చిన్నపిల్లవాడు అడుగుటయే కాక ఉపదేశమును అంగీకరించును. నేర్చుకొనుటకు ఆశ కల్గియుంటాడు. కొన్ని సార్లు ఏదో ఒక విషయమై తన దృష్టిని కేంద్రీకరించి దానిలో ప్రావీణ్యాన్ని పొందువరకు ప్రయత్నం చేస్తాడు. ఎందుకనగా అతడు వేగముగా నేర్చుకొను గుణమును కల్గియుంటాడు. అందుచేత 3 సంవత్సరములలో అతడు తన తల్లిదండ్రులు మాట్లాడు భాషా పరిజ్ఞానమునంతటిని పెంపొందించుకుంటాడు. కాని పెద్దలు పరలోక రాజ్యమును గూర్చినటువంటి నిబంధనలను, జ్ఞానమును తమ జీవిత కాలమంతటిలో అభివృద్ధిపరచు కొనుటలో కృతార్థులు కాలేక పోవుచున్నారు. అందుచేత పరలోకపౌరులు చిన్నపిల్లవాని యొక్క గుణాలను తప్పనిసరిగా అభివృద్ధి పరచు కొనవలెను.

**5. ప్రేమ: (Love)**

చిన్నపిల్లవాడు ప్రేమించుటకు ప్రేమించబడుటకు సంసిద్ధంగా యుంటాడు. ఇతరులను ప్రేమించుటకు వెనుకాడడు. కాని ఇతరులు ఎంత ప్రేమను పొందగోరుదురో అంత ప్రేమను పంచి ఇచ్చుటకు సంసిద్ధముగా ఉంటారు. ప్రేమించుటకు ప్రేమించబడుటకు పెద్దలకు అవరోధముగా యున్నజాతి, కులము మొదలగు వానిని గూర్చి అతడు ఆలోచించడు. ఇవన్నియు పరలోక రాజ్యపౌరుల యొక్క గొప్ప గుణాలు.

యేసు ఈ విషయములనన్నిటిని విషదీకరించలేదు గాని ఆయన శిష్యులకు బోధించుటకు వీనిని ఉపయోగించారు. యేసు ఒక చిన్న బిడ్డను తనయొద్దకు పిలిచి వారి మధ్యను నిలువబెట్టి ఇట్లనెను "మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:2,3). వారు దానిని గ్రహించారు. మనము గ్రహించామా?

– జో రో



# దేవుడిచ్చిన బహుమానము
## ( A Gift from God)

Gary C. Hampton

బిడ్డలను సరిగ పెంచు విధానము నెరుగుటలో వారు దేవుడిచ్చిన బహమానమని ప్రతివారు గమనించాలి. కీర్తనకారుడిట్లు వ్రాసాడు: "కుమారులు యెహోవా అను గ్రహించు స్వాస్థ్యము. గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే. యౌవన కాలమందు పుట్టిన కుమారులు బలవంతుని చేతిలోని బాణముల వంటివారు. వారితో తన అంబుల పొదిని నింపుకొనినవాడు ధన్యుడు. అట్టివారు సిగ్గుపడక గుమ్మములో తమ విరోధులతో వాదించుదురు" (కీర్తన 127:3-5).

బిడ్డలు దేవుని నుండి కలిగిన బహుమానము గనుక వారిని మన చిత్తాను సారముగా గాక దైవచిత్తానుసారముగ పెంచాలి. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూప మందు వారిని సృజించెను; స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను" అని మోషే వ్రాసిన దానిని మనం గ్రహించాలి (ఆది.కా. 1:27).

ప్రతి బిడ్డ ప్రశస్తమైన వాడని, ప్రేమింప బడుచున్న వాడని గ్రహించుకోవాలి. తాను దేవుని చిత్తప్రకారము నడుచుకొన్నంత కాలము వృత్తిరీత్యా తన జీవన విధానము నెంచుకొనుటకు అతడు స్వేచ్ఛకలిగినవాడు.

హిజ్కియా చనిపోవుచున్నాడని దేవుడు ప్రవక్తయైన యెషయాద్వారా అతనికి తెలియ జేయగా దేవుని సన్నిధిలో తాను జీవించిన విధానమును దేవుడు జ్ఞాపకమునకు తెచ్చుకోవాలని హిజ్కియా ప్రార్థించాడు. దేవుడతని ప్రాణమును కాపాడగా రాజైన హిజ్కియా తన కృతజ్ఞత వ్యక్తపరుస్తూ ఒక గానము వ్రాసాడు. తన జీవితాన్ని దేవుని స్తుతించుట కొరకు వినియోగిస్తూ, "ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించు చున్నాను. తండ్రులు కుమారులకు నీ సత్యము తెలియజేతురు. యెహోవానన్ను రక్షించు వాడు" అని అతడు చెప్పాడు (యెషయా 38:19).

మనం దేవుని స్తుతించాలంటే మన బిడ్డలకు దేవుని సత్యాన్ని బోధించాలి. బిడ్డలు దేవుని వలన కలిగిన బహుమానమని గ్రహించాలి. వారిని ప్రభువు యొక్క బోధలోను శిక్షణలోను పెంచుటయే మన ధ్యేయం కావాలి (ఎఫెసీ 6:4). మన గృహాల్లో దేవుని వాక్యం మన జీవితాలకు వెలుగునిచ్చు దీపమై యుండాలి (కీర్తన 119:105).

– గేరీ హాంప్టన్

# బిడ్డలను పెంచుట ఎట్లు

## (How to Bring up Children)

- Ken Tyler

అన్నింటికంటే బిడ్డలను పెంచుట బహుశ కష్టమైన పని. మన పిల్లలందరు మంచిగా తయారవ్వాలని మనందరం కోరుకుంటాము. అయితే అందుకు జవాబును నేనెరుగుదునని చెప్పజాలను. నిజానికి నాకు వయస్సు వచ్చే కొలదీ నాకు తెలియనిది చాల వున్నదని నేనెరుగుదును. మన బిడ్డలను సరిగ పెంచువిధానములో కొన్ని సలహాలను దిగువ ఇవ్వాలని కాంక్షించుచున్నాను.

**1. మీ గృహాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దండి:**

పిల్లలు ఆనందదాయకమైన వాతావరణంలో పెరిగితే, వారు మంచి వ్యక్తులుగా తయారయ్యే అవకాశం మెండుగా యున్నది.

**2. మీ పిల్లలతో సమయం గడపండి:**

చాల మంది తల్లిదండ్రులు వృత్తిరీత్యా తమ పిల్లలతో సమయం గడుపుట లేదు. గాని పిల్లలకు తలిదండ్రుల ప్రేమ, ఆప్యాయత అత్యవసరం. మన పిల్లలు త్వరలో పెరిగి పెద్ద వారవుతారు. జీవితంలో స్థిరపడతారు. ఈలోగా వారితో మీరు, మీతో వారు సమయాన్ని పంచుకోవాలి.

**3. పిల్లలకు గృహసంబంధమైన బాధ్యతలు క్రమేపి అప్పగించాలి:**

యిది వారికి తమ బాధ్యతలను కృషి యొక్క ప్రాముఖ్యతను నేర్పును.

**4. డబ్బుకంటే మంచి పేరు ముఖ్యమని మీ పిల్లలకు నేర్పాలి:**

" గొప్ప ఐశ్వర్యము కంటే మంచి పేరును వెండి బంగారముల కంటె దయయు కోరదగినవి" (సామెతలు 22:1). మనుష్యులందరి దృష్టికి మేలైనవాటిని గూర్చి ఆలోచించాలని పిల్లలకు నేర్పాలి (రోమా 12:17).

**5. మంచి మాదిరి యొక్క ప్రాముఖ్యత గ్రహించాలి:**

మన మాదిరి యొక్క ప్రభావము మన పిల్లలపై చాల వుంటాది. క్రీస్తువలె మీ బిడ్డలు ఉండాలంటే మీరు వారియెదుట క్రీస్తువలె జీవించాలి.


మంచి తలిదండ్రులుగా మన పని కష్టమేగాని 'అసాధ్యం కాదు'. దేవుని సహాయం వలన మన బిడ్డలను మంచిగా పెంచగలం. "కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము. గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే" యని మనం ఎన్నడు మరువరాదు (కీర్తన 127:3-5).

- కెన్ టైలర్

# దేవుని ప్రత్యేక ప్రజలు

(God's Special People)

Don L. Norwood



యుక్త వయస్సు వచ్చినవాడు ఆత్మీయంగా తిరిగి జన్మిస్తే (యోహాను 3:3-5), అతడు దేవునితో సంబంధము కలిగి యున్న ప్రత్యేక వ్యక్తి అవుతాడు (I పేతురు 2:9-11). అతడు/ఆమె దేవుని ఆత్మీయబిడ్డ యగును, నిత్యజీవమునకు వారసులగును (గలతీ 3:26-29).

మానవులందరు పాపము చేసే సహజ గుణమును కలిగియున్నందున, పాపమును జయించి జీవించు విధానమును దేవుడు వారి కొరకు సంకల్పించాడు. తిరిగి జన్మించిన తరువాత కూడ మానవుని స్థితి దిగువ లేఖనాల్లో వర్ణించబడినది. రోమా 7:14-25, 8:1; గలతీ 5:16-18, 22-25, రోమా 8:5,6,14). మానవులందరు పాపమునకు లోనయ్యే వారే (రోమా 3:23; ఎఫెసీ 2:1-3).

మనం పరిశుద్ధాత్మని ఉపదేశమును

బట్టి, క్రొత్త నిబంధనను బట్టి నడుచుకొంటే పాపముపై విజయాన్ని తప్పక సాధించ గలము (I యోహాను 5:4; 2 పేతురు 1:3,4).

దేవుని ఆత్మీయ బిడ్డ ఎల్లవేళలా దేవుని కృపలోను దయలోను నిలుచును (1 పేతురు 2:9-10). అతని విశ్వాసమువలన దేవుని కరుణాపీఠమును సమీపించగలడు. అందు వలన దేవునికి, ఆయనకు విధేయులైన వారికి మధ్య సమాధానముండును (రోమా 5:1-5).

మారుమనస్సు పొందిన ఈ విశ్వాసికి రక్షణ అనుగ్రహించబడెను (తీతు 2:11-14). అందువలన అతడు భక్తిహీనతను ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభ ప్రదమైన నిరీక్షణ నిమిత్తము ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను బ్రదుకు చుండ వలెనని దేవుని వాక్యము అతనికి బోధించు చున్నది. అట్టివాడు సత్క్రియలు చేయుట యందు ఆసక్తిగలవాడై యుండాలి (ఎఫెసీ 2:8-10).

దేవుని ఆత్మీయ బిడ్డ ఆయన కృపా సింహాసనమునొద్దకు చేరుటకు అవకాశము గలవాడు (I తిమో 2:5; హెబ్రీ 4:14-16). ఈ తరుణం మరెవనికీ లేదు. యేసుచే స్వస్థ పరచబడిన వాడొకడు "దేవుడు పాపులమనవి ఆలకింపడని యెరుగుదుము. ఎవడైనను దేవభక్తుడైయుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" అని చెప్పెను (యోహాను 9:31). కొర్నేలీయే దీనికొక ఉదాహరణయై యున్నాడు (అపొ.కా. 10: 1-4). I యోహాను 5:14-15 కూడ చదువుము.

ఆత్మీయయావసరముల విషయమైతే దేవుని బిడ్డ ఆందోళన చెందనవసరం లేదు. ఏలయనగా దేవుడు వాటి విషయమై షరతుల తో కూడిన వాగ్దానము చేసారు (మత్త 6:33; హెబ్రీ 13:5,6).

దేవుని బిడ్డయైనవాడు పాపము చేస్తే అతడు దానిని గూర్చి మారు మనస్సు పొంది, దాన్ని ఒప్పుకొని క్షమాపణ కొరకు ప్రార్థించ వలెను. అట్టి వానికి క్షమాపణను దేవుడు వాగ్దానము చేసారు (అపొ.కా. 8:22; I యోహా 1:7-9; యాకోబు 15:16-20).

క్రైస్తవులు ఆత్మీయ సహోదరులను ప్రేమించాలి (I పేతురు 2:17; 2పేతురు 1:7-8). క్రైస్తవులు అందరికీ మేలు చేయాలి, ముఖ్యముగా విశ్వాస గృహమునకు చెందిన వారికి మేలు చేయాలి (గలతీ 6:10).

నీవు దేవుని ప్రత్యేక ప్రజలలో ఒకడవా? నీవాయనకు ప్రత్యేకంగా యుండాలని ఆయన కోరుచున్నారు (1 తిమో 2:1-6).

**- డాన్ నార్వుడ్**

# పరిశుద్ధపరచబడుట యనగా నేమిటి?

## (What does Sanctify mean?)

- Glenn Colley

పాతనిబంధనలోను క్రొత్త నిబంధన లోను కూడ పరిశుద్ధ పరచబడుటయను మాట వాడబడినది. ఈ మాట యొక్క అర్థమేమిటి?

పవిత్రమైనదిగా అంగీకరించుట, దైవసంబంధమైనదై మిగతా వాటినుండి ప్రత్యేక పరచుట. పాడై పోకుండా చూచుట, శుద్ధి చేయుటయని ఆమాటకు నిర్వచనం చెప్పబడింది.

**1. పాత నిబంధన కాలములో పలు సంగతులు 'పరిశుద్ధపరచ' బడినవి.**

బైబిలులో ఆదికాండము 2:3లో ఈ పదము మొదట వాడబడినది. "దేవుడు యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధ పరచెను. ఏలయనగా దేవుడు తాను చేసినట్టియు సృజించి నట్టియు తనపని అంతటినుండి విశ్రమించెను". అంటే ఆ దినమును దేవుడు ప్రత్యేక పరచెనని అర్థము. సాక్ష్యపుగుడారము పరిశుద్ధపరచబడెను (నిర్గమ 29:44), అహరోను అతని కుమారులు సేవార్థమై ప్రతిష్ఠింపబడిరి (లేవీ 8:30). యిర్మీయా తల్లి గర్భములో రూపింప బడకమునుపే ప్రవక్తగా ప్రతిష్ఠింపబడెను (యిర్మీయా 1:5).

**2. తన శిష్యులు ప్రతిష్ఠింపబడునట్లు యేసు ప్రార్థించెను.**

"సత్యమునందు వారిని ప్రతిష్ఠంచుము; నీ వాక్యమే సత్యమని" యేసు ప్రార్థించారు (యోహాను 17:17). ఈ యంశము యొక్క ప్రాముఖ్యతను ఈ వచనము వక్కాణించు చున్నది. యేసు అనుచరులు ఈ లోకము నుండి వేరుగా యుండాలని ఆయన కోరుచు న్నారు. యోహాను 17లో 'లోకము' అను మాట 18సార్లు వినియోగింపబడెను. అది అవిశ్వాసులను గూర్చి చెప్పబడినమాట. క్రీస్తు కొరకు సమర్పించుకొని ఆయన సంఘమైన శరీరములో యున్నవారు ఈ లోకస్థులకు భిన్నముగా జీవిస్తారు, నిరీక్షణ కలిగి యుంటారు.

**3. సత్యము వలన మనం ప్రతిష్ఠింప బడుదుము:**

"వారును సత్యమువలన ప్రతిష్ఠ

చేయుబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ట చేసికొనుచున్నాను" (యోహాను 17:19).

**4. మనం విశ్వాసము వలన ప్రతిష్టింపబడుదుము.**

"వారు నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు...." (అపొ.కా. 26:18).

**5. మనం బైబిలు బాప్తిస్మము వలన పరిశుద్ధపరచబడుదుము**

" క్రీస్తు సంఘమును ప్రేమించి.... వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి పరిశ్ధు పరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:26).

**6. మనం యేసు రక్తము వలన పరిశుద్ధ పరచబడుదుము**

"యేసు కూడ తన స్వరక్తము చేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట శ్రమ పొందెను" (హెబ్రీ 13:12).

**7. పరిశుద్ధపరచబడినవారే పరలోకము వెళ్లుదురు.**

"ఇప్పుడు దేవునికిని ఆయన కృపా వాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగ జేయుటకును, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యము అను గ్రహించుటకును శక్తిమంతుడు" (అపొ కా. 20:32).

**8. పరిశుద్ధ పరచబడుట యనగా పాపమును విసర్జించుట.**

క్రీస్తులో యున్నవారు ప్రత్యేక పరచబడిన వారు. "మోస పోకుడి. జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగి తనము గలవారైనను పురుష సంయోగులైనను దొంగ లైనను త్రాగుబోతు లైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టి వారై యుంటిరి గాని ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి పరిశుద్ధ పరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (I కొరింధీ 6:9-11). "మీరు పరిశుద్ధులుగా యుండుటయే అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము" (I థెస్స 4:3). "కాబట్టి మీ హృదయములందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్టించుడి" (I పేతురు 3:15)

– గ్లెన్ కాలే

# మన భవిష్యత్ శరీరము

## (Our Future Body)

- John Thiesen -



క్రైస్తవుని ముఖ్య నిరీక్షణ అంతయు మృతుల పునరుత్థానముపై ఆధారపడి యున్నది. నిత్యత్వములోఅది దేవుని వాగ్దానముల ద్వారమై యున్నది. యేసు క్రీస్తు మన కొరకై సిద్ధపరచిన పరలోక గృహమును చేరుకొనడానికి మనం పునరుత్థానముద్వారా వెళ్లాలి.

పునరుత్థాన దినమందు సమాధులలో నుండి లేపబడగా మన శరీరము లెట్లుండును? ఈ నిరీక్షణ కలిగియున్న వారందరికీ యిది ఆసక్తి జనకమైన అంశమే.

### క్రీస్తువంటి శరీరము

ప్రస్తుతము పరలోకములో క్రీస్తుకున్న శరీరము లాంటి దానినే మనమును కలిగి యుందుము. "ప్రియులారా, యిప్పుడు

మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్ష పరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము" అని యోహాను వ్రాసాడు (I యోహాను 3:2). "యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకులోపరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మనదీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గల దానిగా మార్చును" అని పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 3:20-21).

అయితే అది రక్తమాసంములతో యుండినదికాదు. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: " సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరవు; క్షయత అక్షయతను ధరించుకొనదు" (I కొరింథీ 15:50). క్షయమైన ఈ శరీరము సమాధి చేయబడినప్పుడది భౌతికము కాని ప్రదేశములో ప్రవేశించుటకు తగినట్లు మార్పు చేయబడును. "మనమందరము మార్పు పొందుదుము" (I కొరింథీ 15:52).

**ఆత్మీయ శరీరము**

ప్రస్తుతము మన శరీరము రక్తమాసంములతో కూడినట్టిది గాని మన భవిష్యత్ శరీరమైతే ఆత్మీయమైనట్టిది. అది "ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మ సంబంధమైన శరీరము కూడ ఉన్నది" (I కొరింథీ 15:44). అట్టి శరీరము, మహిమ గలది, అక్షయమైనది, శక్తివంతమైనదని పౌలు దానిని వివరించాడు (42,45,53 వచనాలు).

పునరుత్థానముండునని మనమెట్లు ఎరుగుదుమని కొందరు ప్రశ్నించెదరు. నిత్యము జీవించునట్లు మృతులలో నుండి యేసు పునరుత్థానుడగుటయే, మన పునరుత్థానము యొక్క గ్యారంటీ. "మృతులలోనుండి ఆయనను లేపి నందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగ జేసియున్నాడు". (అపొ.కా 17:31). యేసు సమాధిని జయించి లేచిన దాని కంటె గొప్ప రుజువు ఇంకేమీ లేదు. ఆయన సాధించిన విజయము వలన, యిచ్చిన నమ్మదగిన వాగ్దానముల వలన మనకొక గొప్ప ఆధారము నిరీక్షణ ఇయ్యబడినది. పునరుత్థానములో మనకొక క్రొత్త శరీరము అమర్చబడును. ఆయనను నమ్మినవారు ఆయనతో నిత్యముండుటకు కొని పోబడుదురు.

- జాన్ థీసన్

# దేవుడు పాపిని ఎట్లు ఆకర్షించును?

## (How Does God Draw the Sinner?)

- Grady Miller -

దేవుడు తన ఏకైక కుమారుడైన క్రీస్తు ద్వారా మనకు రక్షణ అనుగ్రహించెనని మనందరము ఎరుగుదుము. మనం ఆయన యందు పరిపూర్ణ విశ్వాసముంచితే ఆయన సంపూర్ణ రక్షణను మనకు ఉచితంగా అనుగ్రహించును. తండ్రియైన దేవుడు మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము కలిగి యుండాలని కోరుచున్నారు. (I తిమో 2:4). అందువలన ఆయన మానవులను రక్షణ నిమిత్తం తన యొద్దకు ఆకర్షించును. అయితే దేవుడు పాపిని తన యొద్దకు ఎట్లు ఆకర్షించుకొనును?

మత ప్రపంచములో ఈ ప్రశ్నను గూర్చి భిన్నాభిప్రాయములు న్నాయి. నిజానికి రెండు రకాల భావాలున్నాయి. పరిశుద్ధాత్ముడు పాపి హృదయంపై నేరుగా పనిచేసి, పాపమును గూర్చి ఒప్పింపజేసి, రక్షించునని కొందరు తలస్తారు. మరికొందరు దేవుడు, పరిశుద్ధాత్ముడు నేరుగా గాక ఒక మాధ్యము ద్వారా పనిచేయునని తలస్తారు. అయితే లేఖనము లేమి చెప్పుచున్నవి?

యోహాను 6:44లో యేసు చెప్పిన మాటలను గమనించు: "నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనేగాని యెవడును నా యొద్దకు రాలేడు. అంత్యదినమున నేను వానిని లేపుదును.'' అయితే తరువాత వచనంలో మనకు జవాబు దొరుకు చున్నది: "వారందరును దేవుని చేత బోధింపబడుదురు అని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడి యున్నది గనుక తండ్రి వలన విని నేర్చుకొనిన ప్రతివాడును నా యొద్దకు వచ్చును" (యోహాను 6:45). క్రీస్తు ద్వారా తండ్రి యొద్దకు మానవులు ఆకర్షింపబడు విధానం యిది. వారు సాక్ష్యమును వింటారు, తండ్రియైన దేవుని గూర్చి నేర్చుకొంటారు, యేసు రక్షకుడని ప్రభువని విశ్వసిస్తారు. దేవుడు పాపిని సాక్ష్యము ద్వారా అనగా వాక్యము ద్వారా తన యొద్దకు ఆకర్షించు కొంటారు.

ఈ సత్యాన్ని రోమా 10:13, 14లలో మరికొంత విపులముగా తెలిసికొనగలము. "ప్రభువునామమును బట్టి ప్రార్థన చేయు వాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రక

టించువాడు లేకుండ వారెట్లు విందురు?".
ఇక్కడ రక్షణ యొక్క క్రమపద్ధతిని పౌలు వివరించాడు:

1. సువార్తకుడు దేవుని కృపను, రక్షణ వర్తమానాన్ని, యేసు క్రీస్తును ప్రకటిస్తాడు.

2. పాపి సువార్త సాక్ష్యాన్ని వింటాడు, తన పాపమును గూర్చి ఒప్పింపజేయబడ్తాడు.

3. ప్రకటింపబడిన సువార్తను బట్టి అతడు యేసునందు విశ్వాసముంచుతాడు.


4. రక్షణ నిమిత్తము విశ్వాసముతో కూడిన విధేయత చూపుతాడు. రక్షింపబడ్తాడు.

అయితే సువార్త, దేవుని వాక్యము, లేకుండా అతడు రక్షింపబడలేడు. 17వ వచనములో పౌలు ఇట్లు చెప్పాడు: "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును". దేవుని వాక్యాన్ని వినుటవలన కలిగే ఫలితం విశ్వాసం. దేవుని వాక్యాన్ని తీసివేస్తే విశ్వాసము కలిగే విధానం నిర్మూలించబడ్తాది.

గనుక రక్షించే విశ్వాసము, అద్భుత రీతిగా నేరుగా కలిగేవరం కాదు. అది దేవుని వలన, వాక్యము ద్వారా కలుగును. పరిశుద్ధాత్ముడు నేరుగా పాపిని మార్చడు గాని ఆయన వాక్యము ద్వారా పనిచేయును. అందువలననే, "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానిని రక్షించుటకు అది దేవుని శక్తియై యున్నదని" పౌలు చెప్పాడు (రోమా 1:16). అందుచేత, "లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్విక ముతో అంగీకరించుడి" యని యాకోబు చెప్పాడు (యాకోబు 1:21).

పరిశుద్ధాత్ముడు అద్భుతరీతిగా నీకు దర్శనమిచ్చి రక్షణలోనికి నడిపిస్తారని ఎదురు చూడవద్దు. అట్టి దేదో సంభవించినదని నిన్ను నీవే మోస పుచ్చుకొనవద్దు. కలలు, దర్శన ములు, వింతస్వరములు మొదలగు వాటిపై ఆధారపడవద్దు. అట్లు గాక దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి తిరిగి జనింపబడుటకు ప్రయత్నించు. (I పేతురు 1:23).

- గ్రేడీ మిల్లర్.



# అపొస్తలులు ఎందుకు కనిపెట్టిరి?

## (Why the Apostles waited?)

O.P. Baird

యేసు మృతులలో నుండి లేచిన తరువాత అపొస్తలులు చేయవలసిన పనిని గూర్చి వారికి గొప్ప ఆజ్ఞ యిచ్చెను. వారు తమ పనిని ప్రారంభించక ముందు పై నుండి శక్తి పొందేవరకు యెరుషలేములో కని పెట్టాలని ఆయన వారికి చెప్పెను (లూకా 24:44-49).

యిందులో నాలుగు ప్రశ్నలుద్భ వించు చున్నాయి. 1. వారి పని యేమిటి? 2. ఆ శక్తి యేమిటి? 3. వారు కనిపెట్టాలని ఎందుకు చెప్పబడింది? 4. వారు యెరూష లేములోనే ఎందుకు కనిపెట్టాలి?

### వారిపని

యేసు తన శిష్యులకిచ్చిన గొప్ప ఆజ్ఞను గూర్చిన వివరములు మత్తయి, మార్కు లూకా సువార్తల ఆఖరి అధ్యాయాలలో మనకు కనబడ్తాయి. "అంతట ఆయన - మోషే ధర్మ శాస్త్రములోను ప్రవక్తల గ్రంథములోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనము లలో ఆయన పేరట మారు మనస్సు ను పాపక్షమాపణయు ప్రకటింప బడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నాతండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపు చున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను" (లూకా 24:44-49).

వారు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించాలనే పనిని యేసు వారి కప్పగించెను.

### శక్తి

యేసు వాగ్దానము చేసిన శక్తి పరిశు ద్ధాత్మయే. యేసు వారికి గొప్ప ఆజ్ఞ యిస్తూ, "పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూష లేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను, భూ దిగంతముల వరకు

నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపొ.కా. 1:8).

యేసు సిలువ వేయబడక ముందు అపొస్తలులకు పరిశుద్ధాత్మశక్తిని వాగ్దానము చేసెను. ఆదరణ కర్త అనగా పరిశుద్ధాత్మ వచ్చి సమస్తమును వారికి బోధించి ఆయన చెప్పిన సంగతులను వారికి జ్ఞాపకము చేయునని వారికి చెప్పెను. (యోహాను 14:25, 26; 16:12-14). ఈ శక్తి కొరకే అపొస్తలులు యెరూషలేములో కనిపెట్ట వలెనని చెప్పబడెను.

**వారు ఎందుకు కనిపెట్టిరి?**

రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అందువలననే అపొస్తలులు కనిపెట్టవలెనని యేసు చెప్పెను. పరిపూర్ణమైన వర్తమానము ప్రకటించుటకు పరిశుద్ధాత్మశక్తిని వారు పొందేవరకు వారు కనిపెట్ట వలసియుండెను. వారా పరిపూర్ణ వర్తమానమును ప్రకటించిరి. లిఖించిరి. తద్వారా తరతరాల ప్రజలు రక్షించుదేవుని శక్తిని పరిపూర్ణముగా పొందే అవకాశాన్ని కల్పించిరి. ప్రజలు తమ స్వంత జ్ఞానాన్ని బట్టి గాక లేఖనములలో ఉన్నది ఉన్నట్లుగా బోధించాలనే హెచ్చరిక ఇందులో యున్నది. పరిశుద్ధాత్ముని ద్వారా దేవుడిచ్చిన వర్తమానం లేఖనములలోనే యున్నది.

**యెరూషలేము ఎందుకు?**

యెరూషలేము నుండి దేవుని వాక్కు బయలు వెళ్లునని పాతనిబంధనలో ప్రవచింపబడినది. "ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రమును యెరూషలేమునుండి యెహోవా వాక్కు బయలు వెళ్లునని" యెషయా ప్రవచించాడు (యెషయా 2:3). సువార్త ప్రకటన యెరూషలేము నుండి ఆరంభమగునని యేసు చెప్పారు (లూకా 24:46-47).

వాగ్ధానము చేయబడినట్లే పరిశుద్ధాత్మ శక్తిని అపొస్తలులు యెరూషలేములో పొందిరి. సువార్త మొట్ట మొదటగా యెరూషలేములో ప్రకటింప బడెను. పాపక్షమాపణ షరతులు మొదటిసారిగా యెరూషలేములో ప్రకటింప బడెను. (అపొ.కా.2). యేసే క్రీస్తని, ప్రభువని ప్రజలు విశ్వసించాలని అక్కడ చెప్పబడింది. "మీరు మారుమనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు" అని చెప్పబడినది (అపొ.కా.2:38). ఆ మొదటి దినమందు మూడు వేలమంది బాప్తిస్మము పొందిరి. వారివలెనే నేడును ఒకడు విశ్వసించి, మారు మనస్సు పొంది, బాప్తిస్మము పొందిన యెడల, పాపక్షమాపణ పొంది రక్షింపబడును. ఒకే ఒక సువార్తయున్నది. అది ఎన్నడు మారదు.

-ఒ.పి. బెయిర్డ్

# అహంకారము యొక్క మూల్యము

(The Price of Arrogance)

- Godfried Kwao

"ఏలయనగా ఓర్పువలనను లేఖనముల వలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:4). పురాతన సంఘటనలు నేటి క్రైస్తవులకు గొప్ప పాఠములు బోధించుచున్నవి. అహంకారము మానవుని గొప్ప సమస్యయై యున్నది. దేవుడు అహంకారులను ఖండించి శిక్షించారు. దిగువ ఉదాహరణలను గమనించుము.

**1. యూదారాజైన్న ఉజ్జియా: (2 దినవృ 26).**

అతడు తన 16వ యేట రాజాయెను. అతని ఆత్మీయ సలహాదారుడైన జెకర్యా యొక్క నడిపింపువలన అతడు వివేకముతో దేవుని కిష్ట పూర్వకముగా పాలించెను. తన సృష్టికర్తకు అతడు నమ్మకమైన సేవచేసెను. తత్ఫలితముగా పలు విధములుగా దీవించ బడెను. "అతడు స్థిరపడువరకు (దేవుని నుండి) అతనికి ఆశ్చర్యకరమైన సహాయము కలిగెను గనుక అతని కీర్తి దూరముగా వ్యాపించెను" (2 దినవృ 26:15).

గాని అతడు పతనమయ్యెను! పేరు ప్రఖ్యాతుల వలన అతడు గర్వాంధుడాయెను. దేవుని ఎదురాడెను; అతడు ధూపపీఠము మీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి ద్రోహము చేసెను (16 వ). ఆ పనిచేయకుండా జెకర్యాతో సహా 81 మంది యాజకులు అతనిని ధైర్యముగా అడ్డుకొన ప్రయత్నించిరి. అతడు యాజకుల పనిని తానే చేయ బూనుకొన్నాడు. యాజకత్వ పనిని అహరోను సంతతికి మాత్రమే దేవుడప్పగించెను.

**ఉజ్జియా శిక్ష:**

1) దేవుని ఆశీర్వాదముల నతడు కోల్పోయాడు. ఘనత కోల్పోయాడు (18వ). 2). ధూపము వేయుచుండగా అతని నొసట భయంకర కుష్ఠరోగము పుట్టెను (19,21వ). అక్కడ నుండి వెళ్లగొట్టబడి మాలిన్యము గలవాడై జీవించవలసి వచ్చెను. 3. అతడు కుష్ఠ రోగియై చనిపోయినప్పుడు రాజులతో గాక రాజుల సంబంధమైన భూమిలోపాతి పెట్టబడెను (23వ).

**2. బబులోను రాజైన నెబుకద్నెజరు:**

**(దానియేలు 4)**

దానియేలు 4వ అధ్యాయములో నెబుకద్నెజరు కనిన రెండవ కలలో అతడు తాత్కాలికంగా ఎట్లు పతన మవునో తెలియజేయబడెను. నిత్యుడైన దేవుడతనికి ఘనత, శక్తి, సంపదలననుగ్రహించెను. గాని అతడు అహంకారుడై దేవుని ఘనపరచలేదు. సరిగదా అతడు "బబులోనను ఈ మహావిశాల పట్టణము నా బలాధికారమును నా ప్రభావ ఘనతను కనబరుచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించిది కాదా అని తనలో తాననుకొనెను" (దానియే 4:30). ఈ మాటలనతడు తలంచుట ముగించక ముందే పరలోకము నుండి ఒక శబ్దము వచ్చి అతడు అడవి జంతువులలో నొకదానిగా జీవించుటకు తరిమివేయబడెదవని పలికెను. ఆ గడియలోనే నెబుకద్నెజరుకు అది సంభవించెను (దానియే 4:31-32).

**అతని శిక్ష:**

1) మానవుల యొద్దనుండి అతడు తరిమి వేయబడెను. 2) ఘోరఅవమానము భరించెను. ఒక రాజు మతిభ్రమించి, వివేకము కోల్పోయి జంతువువలె ప్రవర్తించి జీవించుట కంటె ఘోరమైన అవమానము ఇంకొకటి యుండదు.

**3. గొలియాతు:(I సమూయేలు 17).**

గొలియాతు బాలుడైన దావీదును చూచి, "నా దగ్గరకు రమ్ము, నీ మాంసమును ఆకాశ పక్షులకును భూ మృగములకును ఇచ్చివేతునని" ప్రగల్భాలు పలికెను (I సమూ 17:44). బలిష్ఠుడైన గొలియాతు దావీదును చులకనగా చూచాడు. వారిద్దరి సంఘర్షణలో గొలియాతు దావీదుకు సమానుడు కాజాలక పోయెను. దావీదు ఆఫిలిష్తీయుని తల తెగనరికి బహుమతిగా దానిని యెరూషలేముకుకొని పోయెను (I సమూ 17:51-54). లూకా 18:9-14 కూడ చదువుము).

**ముగింపు:**

మన భౌతిక ఆశీర్వాదములన్నీ సృష్టికర్తయైన దేవునినుండే కలుగునని మనం గ్రహించాలి. ఎప్పుడైనా ఆయన వాటిని ఉపసంహరించవచ్చును. అహంకారము యొక్క మూల్యము చాల గొప్పది. దానిని విసర్జించు. అహంకారుడైన క్రైస్తవుడు మారు మనస్సు పొంది తన్ను తాను తగ్గించుకొంటే తన స్థానమును తిరిగి పొందవచ్చును.

*- గాడ్ ఫ్రయిడ్ కావో*

# బేషరతు ప్రేమ యొక్క పరిమితులు

(The Limitations of unconditional Love)

- David Chandwell

దేవుడు మానవుని బేషరతుగా ప్రేమించడం ఆశ్చర్యం. ఆదాము హవ్వలు దేవునితో గల తమ సంబంధములో విఫలమైనప్పటికీ కూడ దేవుని ప్రేమ వారి యెడల కొనసాగెను. (ఆది.కా. 3). నోవహుకాలము నాటి ప్రజలు ఘోరదుష్టత్వములో మునిగియున్నను దేవుని ప్రేమ కొనసాగుచుండెను (ఆదికా 6:5). ఇశ్రాయేలీయులు అరణ్య ప్రయాణములో దేవుని మరచినను, న్యాయాధిపతుల కాలములో ఘోరదుష్టత్వమును ప్రదర్శించినను, విభాగింపబడిన జనాంగముగా వారు విగ్రహారాధనలో కొనసాగినను, తత్ఫలితముగా అష్షూరు బబులోను దేశములకు బానిసలుగా కొనపోబడినను దేవుని ప్రేమ వారియెడల కొన సాగెను.

ఇశ్రాయేలీయులను మాత్రమే దేవుడు బేషరతుగా ప్రేమించలేదు. దుర్మార్గముతోను, విగ్రహారాధనతోను నిండియున్న అష్షూరు దేశమును కూడ దేవుడు బేషరతుగా ప్రేమించెనని యోనా అతి కష్టము మీద నేర్చుకొన్నాడు. దేవుడు ఇశ్రాయేలీయులను తన కొరకు ప్రత్యేక జనాంగముగా ఏర్పరచు కొన్నంత మాత్రాన ఆయన యితరులను ప్రేమించుట లేదని యర్థము కాదు, నిజానికి ఆయన ప్రజలందరిని ప్రేమించుట వలన ఇశ్రాయేలీయులను తన ప్రజలుగా చేసి కొనెను. ఇశ్రాయేలీయుల ద్వారా లోకమున కంతటికీ రక్షకుని ఆయన పంపబోవు చుండెను గనుక వారు బాధ్యత యుక్తులై ప్రవర్తింపబడవలసిన ప్రజలైరి.

దేవుడు లోకము నెంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెనని యోహాను 3:16 చెప్పుచున్నది. దేవుడు మానవులను ప్రేమించుచున్నాడనునది వాస్తవం. ఆయన అందరినీ ప్రేమించుచున్నాడు. నీతిమంతులను, అనీతిమంతులను కూడ ప్రేమించు చున్నాడు. ఆయన దృష్టిలో ఎవడు గొప్పవాడు, నీతిమంతుడు, ధనవంతుడు కాదు. ఆయన ప్రేమ ఎవరినీ బహిష్కరించదు.

సిలువ తరువాత, పునరుత్థానము తరువాత దేవుని బేషరతు ప్రేమ యొక్క వర్తమానం యేమిటి? ఆవర్తమానం

యే మంటే ఒకడు ఎంత దుష్టుడైనను, ఘోరపాపియైనను అతడు మారుమనస్సు పొందితే దేవుడతన్ని క్షమిస్తాడు. తప్పిపోయిన కుమారులు తిరిగి వస్తే వారిని ప్రేమించ డానికి, ఆహ్వానించడానికి సంసిద్ధుడైన తండ్రి ఆయనే. ఆయన తన కుమారుని యొక్క పాపపరిహార బలిని అంగీకరించి ఆయనకు లోబడువారిని ఆయన క్షమించును. ఆయన సంపూర్ణ క్షమాపణ దేవుడు; పరిపూర్ణంగా శుద్ధిచేయువాడు.

షరతులు లేకుండా యున్నదేవుని ప్రేమ మానవుని పాప భారాన్ని, బాధ్యతను తొలగించదు. మారు మనస్సు పొందని మానవునికి ఆయన బేషరతు ప్రేమ నిష్ప్రయోజనము. ఒకడు మారు మనస్సు పొందక పోయినను దేవుడతడిని ప్రేమిస్తూనే యుండును. దేవుని బేషరతు ప్రేమ మారు మనస్సు పొంది క్రీస్తులో ప్రవేశించువానికి ప్రయోజనకరం. క్రీస్తులో ప్రవేశింప నిరాకరించు వానికావరం నిష్ప్రయోజనం.

*- డేవిడ్ చాడ్వెల్*

## Christ is...

Christ is the way-
men without Him are like
Cain, wanderers and vagabonds.
Christ is the way-
men without Him are liars, like the devil.
Christ is the life-
men without Him are dead in sin.
Christ is the light-
men without Him walk in darkness and know
not whither they go.
Christ is the vine-
men who are not in Him are withered
branches prepared for the fire
Christ is the Rock-
men not built on Him are carried
away by the flood of judgment.

- Author Unknown

# కొర్నేలీ: "దేవుని యెదుట ఇక్కడ కూడి యున్నాము"

## (Cornelius: "Now Here We are")

- Jack W. Carter

కొర్నేలీ కథనం ఆసక్తికరం. ఈ లోకంలో గొప్ప వ్యక్తులున్నారని అది నాకు తెలియజేయుచున్నది. వారు ప్రేమించుచు సేవించుచున్న దేవుని నిజంగా తెలిసికొనుటకు ప్రయత్నించుదురు.

కొర్నేలీది ఒక కథనం కంటె ఎక్కువ. కొందరు కొర్నేలీ దేవున్ని ఆకర్షించిన విధంగా తమ విశ్వాస జీవితాన్ని జీవిస్తుయుండవచ్చు. యూదుల వలన వారి బోధ వలన దాన ధర్మము చేస్తే దేవునికి యిష్టుడై యుండవచ్చని బహుశ అతడు గ్రహించుకొని యుండవచ్చును. ఆ రీతిగా అతడు దేవుని సేవించ నెంచుకొన్నాడు. తద్వారా కలిగిన విశ్వాసము వలన అతడు ఎల్లప్పుడు దేవునికి ప్రార్ధన చేయుచుండేవాడు.

చెప్పుకోదగ్గ విషయం యేమంటే అతడు తన కుటుంబ సభ్యులనందరినీ ప్రభావితం చేయగలిగాడు. అంటే అతని భార్య బిడ్డలు మాత్రమే కాదు. అతని పనివారు మిత్రులు మొదలైన్నవారు. "అతడు తన యింటి వారందిరితో కూడ దేవునియందు భయ భక్తులుగలవాడైయుండి ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్ధన చేయుచుండువాడని" బైబిలు చెప్పుచున్నది (అపొ.కా 10:2)


దేవుని చేత హెచ్చరింపబడినవాడై పేతురు అతని యింటికి వచ్చినప్పుడు కొర్నేలి తన బంధువులను ముఖ్యస్నేహితులను పిలిపించి అతని కొరకు కనిపెట్టుకొని యుండెను (10:24). పేతురు అతని యింటికి రాగానే కొర్నేలీ "నీవు వచ్చినది మంచిది. ప్రభువు నీకు ఆజ్ఞాపించిన వన్నియు వినుటకై ఇప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని" అతనితో చెప్పెను (అపొ.కా. 10:33). ఈ మాటలు నాకెంతో యిష్టము. దేవుని వాక్యాన్ని వినుటకు లభించే ప్రతి సందర్భములోను ప్రతి కుటుంబ యజమాని, ఇట్టి మాటలు చెప్పగలిగితే ఇంకెంత మంచిదో గదా!

*- J.W. కార్టర్*

# జాలరియైన పేతురు

## (Peter, the Fisherman)

- O.P. Baird



పేతురు అతని సహోదరుడైన అంద్రెయ జాలరులు. జెబెదయి కుమారులైన యాకోబు, యోహానులు వారి సహచరులు. ఒకనాడు యేసు గెన్నెసరతు తీరమున పేతురు యొక్క దోనెలో కూర్చుండి బహుజన సమూహములకు బోధించెను (లూకా 5). అది గలిలయ సముద్రమని కూడా పిలువ బడెను.

"ఆయన బోధించుట చాలించిన తరువాత – నీవు దోనెను లోతునకు నడిపించి చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని సీమోనుతో చెప్పగా, సీమోను ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు. అయినను నీ మాట చొప్పున వలలు వేతుమని చెప్పెను. వారాలాగు చేసి విస్తారమైన చేపలు పట్టిరి. అందుచేత వారి వలలు పిగిలిపోవుచుండగా వారు వేరొక దోనెలోనున్న తమపాలివారు వచ్చి తమకు సహాయము చేయవలెనని వారికి సంజ్ఞలు చేసిరి; వారు వచ్చి రెండు దోనెలు మునుగునట్లు నింపిరి" (లూకా 5:4-7).

## విశ్వాసము వలన కలుగు ఆశీర్వాదములు

యేసు పేతురుతో చెప్పినది మానవ జ్ఞానమునకు భిన్నమైనది. రాత్రి చేపలు పట్టే సమయం. ఒక రాత్రంతయు చేపలు పట్టే పని చేసి యేమీ దొరకనందున జాలరి మరల అదే ప్రదేశమునకు మరునాడు వెళ్ళడు. రాత్రంతయు మేము ప్రయాస పడితిమి గాని మాకేమియు దొరుకలేదని పేతురు యేసుతో చెప్పెను. గాని తరువాత తన విశ్వాసమును కనబరచు మాటనొకటి అతడు చెప్పాడు. "అయినను నీ మాట చొప్పున వలలు వేతుము!". యేసు దేవుని కుమారుడని పేతురు నమ్మాడు. గనుక ఆయన యేమి ఆజ్ఞాపించినా అది సరియే. దానిని అతడు చేస్తాడు.

యిది విశ్వాసము యొక్క నిజ స్వభావము. క్రీస్తు ఆజ్ఞాపించినది యేమైనా చేయుటకు విశ్వాసము నడిపించును. అట్టిది విశ్వాసక్రియయగును. అది మానవా లోచన లకు భిన్నముగాయున్నను విశ్వాసము దేవుని మాటలకు లోబడును. యేసు పునరుత్థానుడైన తరువాత పేతురు చేసిన మొదటి ప్రసంగము లో అట్టి ఆజ్ఞయున్నది. దేవుడు యేసును మృతులలో నుండి లేపి ప్రభువుగాను క్రీస్తుగాను ప్రతిష్టించెనని ప్రజలకు పేతురు ఉపదేశించెను. "వారీ మాట విని హృదయ ములో నొచ్చుకొని - సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు - మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురని" చెప్పెను (అపో.కా. 2:37-38).

మానవ జ్ఞానము వలన మాత్రమే ఒకడు నడిపించబడిన యెడల మారు మనస్సు అంగీకరిస్తాడు గాని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము అవుసరం అనుకోడు. దేవుడు దానిని ఆజ్ఞాపించాడు గనుక బాప్తిస్మము అవుసరం.

## పేతురు యొక్క భయం

"సీమోను పేతురు అది చూచి, యేసు మోకాళ్ళ యెదుట సాగిలపడి - ప్రభువా, నన్ను విడిచిపొమ్ము. నేను పాపాత్ముడనని చెప్పెను". అందుకు యేసు "భయపడకుము" అని చెప్పెను. యేసులో దేవుని శక్తిని పేతురు చూచాడు. అతడు పాపాత్ముడు గనుక భయపడ్డాడు. మానవుడు తాను పాపాత్ముడ నని తెలిసికొని దేవుని శక్తిని గమనిస్తే భయపడ్తాడు. దయ్యములు దేవుని శక్తిని ఎరిగి వణుకును (యాకోబు 2:19).

గాని మనం దేవుని ప్రేమను ఎరిగి క్షమాపణ పొందియున్న యెడల, భయం తొలగించబడి ప్రేమ సంతోషము సమాధానము పొందుదుము.

యేసు మృతులలోనుండి లేచిన తరువాత ఈ చేపల అద్భుతాన్ని మరొక మారు చేసారు. ఆయన శిష్యులు చేపలు పట్టుచుండగా దోనెకు ఆవల తమ వలలు వేయాలని ఆయన చెప్పారు. వారాయనకు లోబడినప్పుడు వారి వలలు నిండా చేపలు పట్టిరి. ఆయన 'ప్రభువుసుమా' యని అపో యోహాను గుర్తించాడు (యోహాను 21:7). పేతురుతో చెప్పాడు. ఈసారి పేతురు నేను పాపాత్ముడనని చెప్పి ఆయనను విడిచి పొమ్మన లేదుగాని పై బట్టవేసికొని సముద్రము లో దుమికి దరిని ఉన్న ఆయన యొద్దకు వచ్చెను.


తమ పాపములను గూర్చి అవగాహన కలిగియున్నవారు తమ యెడల దేవునికున్న ప్రేమను గుర్తించి వినయ విధేయతలతో ఆయన యొద్దకు వచ్చి క్షమాపణ పొందవలెను.

**పేతురుకు యేసు వాగ్దానము**

భయపడకుమని యేసు పేతురుతో చెప్పి "ఇప్పటి నుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువనెను" (లూకా 5:10-11). పేతురు అతని సహచరులు చేపలు పట్టుచుయుండిరి గాని వారు ప్రభువును వెంబడించినప్పుడు మనుష్యులను పట్టిరి. మనుష్యులను పట్టుటకు వారు క్రీస్తు సువార్తయనే వలను విసిరిరి.

యేసు పునరుత్థానుడైన తరువాత ఆయన తన శిష్యులతో "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామము లోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితివో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్త 28: 19-20). పాపములో బడి నశించిపోవుచున్న అనేకులు నేడు లోకములో యున్నారు. ఆయనయందు విశ్వాసులైనవారు వెళ్ళి యితరులకు సువార్త బోధించి వారిని క్రీస్తు కొరకు సంపాదించాలని క్రీస్తు కోరుచున్నారు.

- ఓ.పి.బైర్డ్



# యోనా

## (Jonah)

- Frances Parr



"యెహోవా వాక్కు అమిత్తయి కుమారుడైన యోనాకు ప్రత్యక్షమై యిలాగు సెలవిచ్చెను. నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను. గనుక నీవు లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటింపుము" (యోనా 1:1-2).

యోనా ఒక దైవజనుడు. భూమ్యాకాశములకు సృష్టికర్తయైన యెహోవా యందు భయభక్తులు గలవాడు. గాని అతడొక అవివేకపని చేసాడు. దేవుడు చెప్పిన పని చేయకుండా పారిపోజూచాడు.

నహూము గ్రంథము 3వ అధ్యాయము ప్రకారము నీనెవె ఒక ఘోరమైన పట్టణము. అది దుర్మార్గతతో నిండి యుండెను. లక్షా ఇరువై వేలమంది జనాభా గల ఆ పట్టణము అబద్ధము, దొంగతనము, జారత్వము, అక్రమము, హింస, నరహత్యల తో నిండి యుండెను.

దేవుడు ఆజ్ఞాపించిన రీతిగా యోనా నీనెవెకు వెళ్లుటబదులు అతడు తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను. అతడు ఓడ దిగువ భాగమునకు పోయి గాఢ నిద్రపోవుచుండెను. దేవునికి కనబడకుండా దాగుకొనుటకు అది ఒక మంచి ప్రదేశమా? కానే కాదు!

అప్పుడు సముద్రము మీద ఒక గొప్ప

తుఫాను చెలరేగెను. ఓడ ప్రమాదములో చిక్కు కొనెను. నావికులు తమతమ దేవుండ్లకు ప్రార్థించిరి, గాని ప్రయోజనము లేక పోయెను. ఓడ నాయకుడు గాఢ నిద్రపోవు చున్న యోనాను చూచి, ఓయీ, నిద్రపోతా, లేచి నీ దేవుని ప్రార్థించుమని చెప్పెను. తన వలననే ఆ తుఫాను వచ్చినదని యోనా గ్రహించి నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి అప్పుడు సముద్రము మీ మీదకి రాకుండ నిమ్మళించునని వారితో చెప్పెను. ఆ పని చేయుటకు ఇష్టము లేకపోయినను యోనాను వారు సముద్ర ములో పడవేయగానే సముద్రము పొంగ కుండ ఆగెను. యిది చూచి ఆ మనుష్యులు మిగులు భయపడి, యెహోవాకు బలి అర్పించి మ్రొక్కుబళ్ళు చేసిరి.

యోనా సముద్రపు అడుగు భాగము లలోనికి మునిగిపోసాగాడు. సముద్రపు నాచు అతనితలకు చుట్టుకొని యుండెను. తనకు ప్రాణాంతము సంభవించెదని తలంచాడు. అయితే యోనాను మ్రింగవలెనని గొప్ప మత్స్యము నొకటి దేవుడు నియమించి యుండగా యోనా మూడుదినములు ఆ మత్స్యము యొక్క కడుపులో ఉండెను. ఆ మత్స్యము కడుపులో నుండి యోనా మారుమనస్సుతో కూడిన స్తుతి ప్రార్థన చేసెను. నిస్పృహ అగాధములో యుండగా తనకు ఎవరు సహాయము చేయగలరో అతడెరుగును. యోనా పాపము చేసినను, అతడు మారు మనస్సు పొందగా అతని క్షమించి రక్షించుటకు దేవుని కిష్టమాయెను.

అయితే యోనా చేయవలసిన పనిని మాత్రము దేవుడు అతని నుండి తప్పించలేదు. దేవుని ఆజ్ఞ చొప్పున ఆ మత్స్యము యోనాను నేల మీద కక్కివేయగా దేవుడు "నీవు లేచి నీనెవెకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటన చేయుమని చెప్పెను".

నీనెవె మూడు దినముల ప్రయాణ మంత ప్రమాణముగల మహానగరము. యోనా ఆ పట్టణములో ఒక దినమంత దూరము ప్రయాణం చేయుచు "ఇంక నలువది దినములకు నీనెవె నాశనమగునని ప్రకటన చేసెను". బైబిలులో రికార్డు చేయ బడిన అతి చిన్న ప్రసంగము యిది. దానిలో పెక్కు మాటలు లేవుగాని వాటి ప్రభావము ఎంత గొప్పదో! నీనెవె వారు రాజు మొదలు కొని ఘనులేమి అల్పులేమి దేవుని యందు విశ్వాస ముంచి ఉపవాసదినము చాటించి అందరును గోనెపట్ట కట్టుకొనిరి. ఈ నీనెవె వారు తమ చెడునడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై వారికి చేయుదు నని తాను మాట యిచ్చిన కీడు చేయక మానెను.

యోనా యొక్క కృషి విజయవంత మాయెను. నిజానికి దానిని బట్టి అతడు

సంతోషించియుండాలి. అతడొక అబద్ధికుడని నీనెవె వారు అనుకొందురేమోయని అతడు భయపడి యుండవచ్చును. యోనా ఇక బ్రదుకుట కంటె చచ్చుట మేలని తలంచాడు. యోనా ఆ పట్టణము వెలుపలికి పోయి తాను బసచేయుట కొక పందిరి వేసికొనెను. దేవుడొక సొరచెట్టు ఏర్పరచి అతని తలపై నీడగా యుండుటకు నియమించెను మరియు ఎండకాయగా దేవుడు వేడిమిగల తూర్పు గాలిని రప్పించెను. యోనా తలకు ఎండదెబ్బ తగులగా అతడు సొమ్మసిల్లి - బ్రదుకుట కంటె చచ్చుట నాకు మేలనుకొనెను.


అప్పుడు దేవుడు ఈ సొర చెట్టును గూర్చి నీవు కోపించుట న్యాయమా? యని యోనాను అడుగగా ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమేయని అతడనెను (యోనా 1-4 అధ్యా).

యోనా యొక్క కధనము అకస్మాత్తుగా అంతమాయెను. అయితే తదుపరి అతని కేమాయెను? అతడు బుద్ధితెచ్చుకొని దేవుని సేవిస్తూ యుండెనా? నీనెవె వారు నిజదేవుని సేవిస్తూ జీవించిరా?

యోనా గ్రంధములోని ఆఖరి వచనమును బట్టి నీనెవె ప్రజలను గూర్చిన దేవుని చింత ఎట్లుండెనో మనం గ్రహించుకోగలము; వారు కుడి ఎడమలు ఎరుగని బహు జనము. వారిని కూడ దేవుడు అమితింగా ప్రేమించారు. మనము ఆయనకు అవిధేయులమై పాపములో యుండినను ఆయన మనలను ప్రేమించును. ఆయనకు మన హృదయాల్లో ప్రధమస్థానం యిస్తే మనకు సహాయం చేయుటకు ఎల్లవేళలా సంసిద్ధుడై యుంటారు.

నీనెవెలాంటి సందర్భాలను, యోనా లాంటి తత్వమును మనం మన జీవితాల్లో ఎదుర్కొంటాము. గాని "నీ సన్నిధి నుండి నేనెక్కడికి పారిపోవుదును? నేను ఆకాశమున కెక్కినను నీవు అక్కడ ఉన్నావు. నేను పాతాళమందు పండు కొనినను నీవు అక్కడను ఉన్నావు" అని దావీదు చెప్పిన మాటలను జ్ఞాపకముంచుకోవాలి (కీర్తన 139: 7-10).


- ఫ్రాన్సెస్ పార్



# "అది నీ యిష్టం"

(It is up to you)

- Charles R. Rose



**పరిచయము:**

1. పైనుదహరించిన లేఖన భాగంలో ఇశ్రాయేలీయులు దేవునిగాని, సాతానునిగాని ఎంచుకోవాలని మోషే హెచ్చరించాడు.

A. ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము ఎక్కడో దూరప్రాంతమున లేదు. వారు ప్రయాణము చేయలేనంత దూరములో లేదు. దానిని వారు చదివి గ్రహించుకోగలరు.

B. "నీవు దానిననుసరించుటకు ఆ మాట నీకు బహుసమీపముగానున్నది (14వ).

**(ద్వితీ 30:11-20)**

C. దేవుడు జీవమును, మేలును, మరణమును, కీడును వారి యెదుట ఉంచియున్నాడు (15వ).

D. వారు దేనినెంచుకోవాలో,అది వారి యిష్టం!

E. భూమ్యాకాశములు వారి నిశ్చయానికి సాక్షులు.

2. ప్రతియుగంలోను దేవుడు మానవునికి ఆ రెండు నిశ్చయతలనిచ్చాడు. నేడు కూడా అది వేరుగా లేదు.

A. యోహాను 12:48-50.

B. ద్వితీ 30:11-20 నేడు కూడ వర్తించును.

C. దేవుని వాక్యం మనకు అంత్య దినమున తీర్పు తీర్చును. (యోహాను 12:48)

**ఏది నిశ్చయించుకొంటావో, అది నీ యిష్టం:**

1. సరియైన జీవితం జీవిస్తావో లేదో?

A. యాకోబు 1:22-25

B. నీవు జీవమును మేలును ఎంచుకొంటే, క్రీస్తు వాక్యాన్ని విని దాని ప్రకారం చేయాలి.

1. మత్తయి 7:24-28

2. బుద్ధిగలవాడు జీవమును, మేలును ఎంచుకొన్నాడు, బుద్ధిహీనుడు మరణాన్ని, కీడును ఎంచుకొన్నాడు. వ్యత్యాసం? ఒకడు క్రీస్తు వాక్యాన్ని పాటించాడు, మరొకడు పాటించలేదు.

2. నీ జీవితం మేలో, కీడో?

A. గలతీ 6:7-10; I యోహాను 2:15-17.

B. యోహాను 14:23.

1. జీవితం బాగోవాలనుకొంటే, క్రీస్తు వాక్యము విని దానిచొప్పున చేయాలి. అప్పుడు మాత్రమే, దేవుడైన తండ్రి కుమారులు అతనితో బస చేస్తారు.

3. నీవు దేవుని సేవిస్తావో, లేక సాతానినో?


A. "యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవరిని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే, వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను, నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువ 24:15).

B. మీరు నశించాలనుకొనుచున్నా, రక్షింపబడాలనుకున్నా అది మీ యిష్టం అని యెహోషువ అన్నాడు.

C. యోహాను 8:24; లూకా 13:3,5; మత్తయి 10:32; మార్కు 16:16లలో యేసు చెప్పిన మాటలను గమనించుము.


నీవాయన మాటలకు లోబడుటకు నిశ్చయించుకొందువా? అది నీ యిష్టం!!!

- చార్ల్స్ రోజ్.



# మానవుని ఆకలి

- Avon Malone



అనేకులు ఖాళీ కడుపుతో రాత్రి గడుపు దురనుట విచారం, కాని వాస్తవమే. అలాగే ఆత్మీయాకలి దప్పులు గలిగి వాక్యోపదేశం కొరకు ఎదురుచూచుచున్న వారు కోట్లకొలది యున్నారనుట వాస్తవమే. వారి ఆత్మీయ ఆకలిదప్పికలను వారు గ్రహించుకొనలేరు.

**జీవాహారము**

మన ఆకలి తీర్చగల ఒకే ఒకాయన, "జీవాహారమును నేనే" యని చెప్పారు (యోహాను 6:35). అందుకే పౌలు, "మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తుయేసును గూర్చి ఆయన ప్రభువనియు మమ్మును గూర్చి ... మేము మీ పరిచారకులమనియు ప్రకటించు చున్నాము" అని అన్నాడు (2 కొరి 4:5). ఆత్మల సంపాదనకై గొప్ప కృషి చేసిన యతడు, "నేను యేసుక్రీస్తును, అనగా సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించు కొంటినని" చెప్పాడు (I కొరి 2:2).

**ప్రకటించు వర్తమానము**

ఈ వర్తమానమునందించుటలో క్రైస్తవులందరు పాలుపంచుకోవాలి. ఆత్మీయాకలి గల వారి దగ్గర నుండి జీవాహారమును మనము తొలిగించరాదు.

క్రీస్తును, ఆయన సిలువయు ఆత్మలను రక్షించు శక్తియై యున్నవి (I కొరి 1:18; 2:2; 15:3,4; రోమా 1:16). రక్షించు క్రీస్తు సువార్తను ప్రతివాడు తన పరిధిలో యున్న వారితో పంచుకోవాలి. నిన్ను గౌరవించేవారు కొందరుండవచ్చును. నీవు తప్ప మరొకరు బోధించలేని కొందరు వ్యక్తులుండవచ్చును. గనుక అట్టి ఆత్మలు రక్షించబడు నిమిత్తము నీ తరుణములను సద్వినియోగం చేసికొనుము!

- ఏవన్ మలోన్

# విశ్వాస మూలికలు

## (Elements of Faith)

- Jerry L. Davidson

**పరిచయం:**

1. బైబిలులో విశ్వాసము అను మాట సంగ్రహమైనది.

2. సాధారణంగా అది, మానవజాతి కందించబడిన సర్వసత్యాన్ని సూచిస్తాది మరియు దేవుని రక్షణ షరతుల కొరకు ఒక వ్యక్తి యొక్క స్పందనను సూచిస్తాది (యోహాను 3:16; 8:24; హెబ్రీ 11:6).

3. వ్యక్తిగత విశ్వాసంలో పలు ప్రాముఖ్య మూలికలుంటాయి.

**I. విశ్వాస మూర్తి:**

A. విశ్వాసము గ్రుడ్డిది కాదు. అదొక మూర్తిని వీక్షిస్తాది.

B. బైబిలు విశ్వాసం ఉంటే యేసును వీక్షిస్తాము (యోహాను 8:27-30).

C. "మన విశ్వాసమునకు కర్తయు, దాని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు....." (హెబ్రీ 12:2)

D. "ఆయన దూతల కంటే కొంచెము తక్కువ వాడుగా చేయబడిన .... వానిగా ఆయనను చూచుచున్నాము" (హెబ్రీ 2:9).

**II. విశ్వాసంలో నిజస్వరూపం:**

A. "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును అదృశ్యమైన వి యున్నవనుటకు ఋజువునై యున్నది" (హెబ్రీ 11:3).

B. విశ్వాసం నిర్ధారణనిస్తుంది.

C. మనం భౌతిక నేత్రాలతో చూడలేని నిజస్వరూపాన్ని విశ్వాసం మనకు గోచరింప చేస్తుంది. దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు, పరలోకం మొ॥నవి.

అందువలననే, "మనం వెలిచూపు వలన గాక విశ్వాసము వలన" నడుచు చున్నామని పౌలు చెప్పాడు (2 కొరి 5:7).

**III. విశ్వాసంలో నమ్మికయున్నది:**

A. అబ్రహాము యొక్క విశ్వాసము పరీక్షింపబడినప్పుడు అతడు తన దేవుని యందు నమ్మికయుంచాడు (హెబ్రీ 11: 17-19).

B. “అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను” (రోమా 4:20-21).

C. అబ్రహాము కుమారుడైన ఇస్సాకు, “నిప్పును కట్టెలును ఉన్నవిగాని, దహన బలికి గొర్రెపిల్ల ఏదని అడుగగా” (ఆది.కా. 22:7).

C. అబ్రహాము విశ్వాసమువలన “దేవుడే దహనబలికి గొర్రెపిల్లను చూచు కొనునని” చెప్పెను (ఆది.కా. 22:8).

**IV విశ్వాసములో ఒప్పుకోలు ఒక మూలికయైయున్నది:**

A. ఒప్పుకోలు లేకపోతే విశ్వాసము వ్యర్థము.

B. “అయినను అధికారులలో కూడా అనేకులు ఆయన ముందు విశ్వాసముంచిరి గాని సమాజములోనుండి వెలివేయబడుదు మేమో యని పరి సయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి” (యోహాను 12:42-43).

C. సరియైన విశ్వాసం ఉంటే యేసును ఒప్పుకొంటాము (మత్త 10:32-33).

**V విధేయతలో విశ్వాసం ప్రదర్శింప బడ్డాది:**

A. సువార్త ద్వారా విశ్వాసమునకు విధేయత కనబడును (రోమా 16:26).

B. క్రియల వలననేగాక, విధేయత చూపు విశ్వాసము వలన రక్షింపబడ్డాము (రోమా 3:28).

C. సిలోయమను కోనేరు దగ్గర గ్రుడ్డి వాడు ఎప్పుడు చూపు పొందాడు? ప్రభువు మాటలకు లోబడకముందా? దాని తరువాతనా? (యోహా 9:1-7).

D. “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లనివానికి శిక్ష విధింపబడునని” యేసు చెప్పెను (మార్కు 16:16).

E. క్రియలు లేని విశ్వాసము మృతము (యాకోబు 2:14-24).

**VI విశ్వాసము పట్టుదల కలిగియుండును:**

A. విశ్వాసములో పట్టుదల కలిగి యుండాలి (2 పేతురు 1:5-8).

B. పట్టుదల కలిగిన విశ్వాసము పరలోక బహుమానమునకు నడిపించును (I పేతురు 1:3-9).

**VII విశ్వాసములో ప్రేమయున్నది:**

A. విశ్వాసము, ప్రేమ రెండు కలిసే

యుంటాయి. "క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై నీవు నా వలన వినిన హితవాక్య ప్రమాణమును గైకొనుము" (2 తిమోతి 1:13).

B. "ఎవరైనను - నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును. తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొందియున్నాము" (I యోహాను 4:20-21).

**ముగింపు:**

- నిజ విశ్వాసమునకొక మూర్తి యున్నాడు. దానికి నిజస్వరూపమున్నది.

- యేసు క్రీస్తును ఒప్పుకొంటూ, ఆయనకు విధేయత చూపుచూ అది కొనసాగును.

- అది పట్టుదల కలిగి, దేవుని యెడల, ఇరుగుపొరుగు వారి యెడలను నిస్వార్థ ప్రేమ కలిగియుండును.

- జెర్రీ దేవిడ్సన్

## A Father's prayer

Dear God, my little of three
Has said his nightly prayer to
thee.
Before his eyes were closed
in sleep
He asked that Thou his soul
Would keep.
And I, still kneeling at his bed,
My hand upon his tousled
head,
Do ask with deep humility
That Thou, dear Lord,
remember me.
Make me, kind Lord,
a worthy dad,
That I may lead this little lad
In pathways ever fair and
bright,
That I may keep his steps aright.
O God, his trust must never be
Destroyed or even marred by me
So for the simple things he
prayed
With childish voice so unafraid,
I, trembling, ask the same from
thee
Dear Lord, kind Lord,
remember me.

-Author Unknown

# ఎవరు గమనించుచున్నారు?

## (Who is Watching?)

- Frances Parr

కొన్ని సంవత్సరముల క్రితము మేము ఒక గ్రామ ప్రాంతములో ఇల్లు కట్టు కొనుచున్నాము. ఒక రోజు పనివారంతా వారి వారి పనులలో నిమగ్నమైయున్నప్పుడు మాకు కొంత దూరములో ఉన్న ఒక పొరుగింటా యన మా వద్దకు వచ్చాడు. "నేను ఇక్కడ ఏమి జరుగుతున్నదో చూచుటకు వచ్చాను. నా బైనాక్యులర్లు దీనిని చూచుటకు శక్తి వంతము గా లేవు" అని చిరునవ్వు నవ్వుతూ చెప్పెను.

నీవు ఎవరివైనను, లేక నీవు ఏమి చేయుచున్నను నిన్ను ఎవరో ఒకరు గమనించుచున్నారన్నది నిజము. ఆయన కొరకు మంచి కార్యములు చేయుటకు ఇతరులను ప్రేరేపించుటకు మనలను ఏవిధముగా వాడుకొనవలెనో దేవుడు సూచించుచున్నారు.

### అపవాది గమనించుచున్నాడు

మొట్టమొదటిగా సాతాను ఆదాము హవ్వలను ఏదేను వనములో వారిని శోధించుటకు సమయము కొరకు కనిపెట్టు చున్నప్పుడు జరిగినది. అప్పటి నుండి సాతాను దేవుని ఆజ్ఞలను అనుసరించి జీవించు ప్రజల కొరకు నిద్రపోకుండా యున్నాడు

సాతాను అపోస్తులులను కనిపెట్టి చూచినాడు. యేసుపేతురును ఈ విధముగా హెచ్చరించియున్నాడు: "సీమోను, సీమోను, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమల వల్లె జల్లించుటకు మిమ్మును కనిపెట్టు కొనెను" (లూకా 22 : 31). యూదా దేవుని కుమారుని ముప్పది వెండి రూకలకు శత్రువులకు అప్పగించుటకు సమర్థుడని సాతాను బాగుగా ఎరిగెను. ఇప్పుడు క్రీస్తు అనుచరులను సాతాను కనిపెట్టుట లేదు అనుటకు ఏమైనా కారణమున్నదా?

బైబిలు అంతటి యందు దేవుని ప్రజలు ఆయా సమయములందు గమనింపబడిరి అనుటకు అనేక ఉదాహరణలు గలవు. ఎస్తేరు గ్రంథములో మొర్దెకై యూదుడైనందున హామాను అతనిని గమనించి అతడు హామానుకు నమస్కరించనందు వలన మొర్దెకైను అసహ్యించుకొని మొర్దెకైకొరకు ప్రణాళి కను వేసెను. ఆ ఉద్దేశము

నెరవేరలేదు. కాని మొర్దెకై బదులు హామాను ఉరి తీయబడెను.

## ప్రజలు గమనించుచున్నారు.

దానియేలు మరియు అతని స్నేహితులు ప్రతిమకు నమస్కరించుమనే ఆజ్ఞకు లోబడుటకు బదులుగా వారు నిజదేవునికి ప్రార్థించిరి. సింహముల గుహగాని, భయంకరమైన అగ్నిగుండముగాని వారికి హాని కలుగజేయలేదు. ప్రతీసారి హెబ్రీయులైన ఈ ప్రజలు దేవుని యందు నమ్మికయుంచుట వలన, ఆ రాజులు విశ్వాసులుగా మారిరి.

యేసు వెళ్ళిన ప్రతీచోట ప్రజలు ఆయనను గమనించుచుండిరి. కొందరు ఆయనను ఎలాగైనను పట్టుకొనవలెనని చాలా మంది ఆయన ప్రతి కదలికను జాగ్రత్తగా గమనించుచుండిరి. చాలా మంది జన సమూహము ఆయనను గూర్చి తెలిసికొన వలెనని కోరిక కలిగియుండిరి. "నన్ను చూచినవాడు నా తండ్రిని చూచి యున్నాడని" యేసు చెప్పెను (యోహాను 14:9). యేసు శాంతము, దయ, ప్రేమ గలవాడు మరియు ప్రతీ ఒక్కరికొరకు జాగ్రత్త వహించినవాడు ఆయనను అనుసరించు వానికి ఈ లోకమందు మంచి జీవితమును, పరలోక మందు నిత్యజీవమును అనుగ్రహిస్తా నని వాగ్దానము చేసెను.

యేసు చనిపోయి, తిరిగిలేచి పరలోకమునకు ఆరోహణమయిన తరువాత అపోస్తులులు ఆయన మానవుల కొరకు చేసిన గొప్ప కార్యమును గూర్చి ప్రచురించుచుండిరి. వారి జీవితము, వారి బోధలు అనేక మంది రక్షణ పొందుటకు దోహద పడినవి.

## క్రైస్తవులు గమనించబడాలి

క్రైస్తవులు గమనించబడవలెనని యేసు కోరుచున్నారు. ఆయన కొండ మీాద ప్రసంగములో (మత్తయి 5వ అధ్యా) ఈలాగు చెప్పుచున్నారు: "మీరు లోకమునకు వెలుగై యున్నారు". క్రైస్తవుని వెలుగు యొక్క ఉద్దేశమేమనగా ప్రకాశింపబడుట మాత్రమే గాక పరీక్షింపబడవలెను. "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోక మందున్న మీ తండ్రిని మహిమ పరచు నట్లు వారి ఎదుట మీ వెలుగును ప్రకాశింపయుడి" అని ఆయన చెప్పెను.

అవిధేయుడైన భర్తగల స్త్రీకి పేతురు ఈ విధముగా సలహా ఇచ్చుచున్నాడు "స్త్రీలారా మీరు మీస్వ పురుషులకు లోబడి యుండుడి. అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ ప్రవర్తన చూచి వాక్యము లేకుండానే తమ భార్యల (1పేతు 3:21) నడవడి వలన రాబట్టబడ వచ్చును".

చాలా కాలమునుండి తల్లిదండ్రులు వారి పిల్లలకు క్రమశిక్షకులుగా యుండుట కంటే వారితో స్నేహితులుగా ఉండుట

మంచిదని నమ్ముచున్నాము. పిల్లలను మంచిగా పెంచుట అనునది ప్రశ్నార్థకమై యున్నది. తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి మాదిరిగా యుండవలసిన అవసరతను వారు గుర్తించాలి.

పౌలు తిమోతి యొక్క తల్లి మరియు అవ్వయొక్క మాదిరిని పొగడుచున్నాడు. II తిమోతి 1:5 లో పౌలు ఈలాగు వ్రాయుచున్నాడు: "ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను, నీ తల్లియైన యూనీకే లోను వసించెను. అది నీయందు సహా వసించుచున్నదని. దీనిని నేను రూఢిగా నమ్ముచున్నాను."

తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచుటలో పొరపాట్లు చేసినప్పటికి, వారు మరి శక్తివంతముగా వారిని ప్రభావితం చేయాలి. పాత నిబంధన గ్రంథములో దావీదు యొక్క పాపములు ఎన్నో అందరు గమనించగల్గునట్లు లిఖింపబడియున్నది. కాని నిజానికి అతడు ఎల్లప్పుడు నిజదేవుని వెంబడించిన వాడని మనము జ్ఞాపకము చేసికొనవలెను. అతని కుమారుడైన సొలోమోను, అతని వంశీకుడైన యెహోషాపాతు ఆయన మాదిరిని అనుసరించారు గనుక వారు శ్లాఘించబడినారు. I రాజు 9:4 మరియు II దిన వృతా 17:3 ఈ సత్యాన్ని రూఢి పరచుచున్నది.

## నీ మాదిరి యెట్టిది?

క్రైస్తవులకు క్రీస్తు మాదిరి యైనట్లయిన మనము ఇతరులచే ప్రేరేపింపబడుదుము. అదే సమయములో మనము మాదిరిగా యుందుము. ఆత్మలను వెదుకుటలో మన మాదిరి వారిని ప్రేరేపించుచున్నాదా? లేక నిరుత్సాహపరచుచున్నాదా?

ఈ మధ్య నేను ఒక స్నేహితురాలికి ఒక సమాచారము పంపితిని. ఆమె యొక్క భక్తి, ప్రభువు పనికై ఆమె పడు ప్రయాస నన్ను ప్రేరేపించినది అని వ్రాసితిని. ఆమె చాలా ఆశ్చర్యపడినది. ఏ ఒక్కరికీ తాను ప్రేరణగా యున్నట్లుగా తాను గమనించలేదు.

సహోదరులారా, మీరు ప్రేమయందు మరి ఎక్కువగా అభివృద్ధి చెందవలెననియు, సంఘమునకు వెలుపటి వారి యెడల మర్యాదగా నడుచుకొనుచు మీకేమియు కొదువలేకుండునట్లు మేము మీకాజ్ఞాపించిన ప్రకారము పరుల జోలికి పోక, మీ సొంత కార్యములను జరుపుకొనుట యందును మీ చేతులతో పని చేయుట యందును ఆశ కలిగియుండవలెననియు మిమ్మును హెచ్చరించుచున్నాము (I థెస్స 4:11,12)

-ఫ్రాన్సిస్ పార్ (Vot)

# గొప్ప ఆజ్ఞ

## The Great Commission

Bill Keele

క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞను ఎందుకు అట్లు పిలవడం జరిగింది? దిగువ అంశములను గమనించుము:

మొదటిగా, పరము నుండి దేవుని కుమారుడు యేమి తీసికొని వచ్చినా అది గొప్పదే. మానవుడు ఈ భూమిపై సమయానికీ స్థలానికీ పరిమితి చేయబడ్డాడు, గాని పరలోకమునందే ఈ గొప్ప ఆజ్ఞ వెలువడింది.

రెండవది. అది లోకమున కంతటికీ వర్తించును గనుక గొప్ప ఆజ్ఞ యనబడింది. అందరికీ వర్తించే సంగతులు చాలా తక్కువే. పురాతన గ్రీకు, రోమా ప్రజల దేవుళ్ళు ప్రాంతీయ దేవుళ్లే. భౌగోళికంగా సాంఘికంగా వాటి ప్రభావము సంకుచితమే. అయితే ఒక వర్తమానము సర్వజనాంగములకు, సర్వ సృష్టికీ వర్తిప జేయబడుట గొప్పసంగతే!

మూడవదిగా, అది పాపక్షమాపణను, అపరాధ పరిహారార్థమును, పరలోకనిరీక్షణను అనుగ్రహించుచున్నది. గనుక అది గొప్ప ఆజ్ఞ అనబడింది. ద్రవ్య లాభమును భౌతిక ఆరోగ్యమును అది వాగ్దానము చేయక పోయినను, అంతకంటే శ్రేష్టమైనదానిని అది యిచ్చుచున్నది. మానవుని ఆత్మకు పాపము నుండి నిత్య రక్షణను వాగ్దానము చేయుచున్నది.

నాల్గవదిగా, దానిని ప్రకటించుటకు దానికి లోబడుటకు సామాన్య ప్రజలకే అప్పగించబడినది గనుక అది గొప్ప ఆజ్ఞయైనది. అది విద్యావంతులకే, లేక విద్య లేనివారికే పరిమితం చేయబడలేదు. జనాంగమును బట్టి గాని లింగభేదమును బట్టి గాని పరిమితం చేయబడలేదు. ప్రతి క్రైస్తవుడు యితరులకు సువార్త బోధించే అవకాశము కల్పించుచున్నది గనుక అది గొప్ప ఆజ్ఞయైనది.

అది ఉన్న అధికారముల కంటే ఉత్కృష్ఠ మైన అధికారము మీద ఆధారపడి యున్నది గనుక గొప్ప ఆజ్ఞయైనది. ఆజ్ఞను మత్తయి 28:18 లో యేసుక్రీస్తు ఆ యాజ్ఞను జారీచేయకముందు ఇహమందును పరమందును ఆయనకు సర్వాధికార మీయ బడినదని చెప్పారు. ఆ మాటలు చెప్పి గొప్ప ఆజ్ఞను జారీ చేసారు.

ఈ రీతిగా మనం ఎన్నో సంగతులు చెప్పుకోవచ్చును. అయితే ఒక ప్రశ్న : గొప్ప ఆజ్ఞలో యున్న పాపక్షమాపణ తరుణాన్ని వినియోగించుకొన్న తరువాత, ఆ సువార్తను యితరులకు బోధించుటకు అది ప్రోత్సహించు చున్నది గనుక అది గొప్ప ఆజ్ఞయైనదా?.

-బిల్ కీల్

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Speakers: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

---

All of these Programmes are sponsored by

**Churches of Christ**

When you were small and just a touch away
I covered you with blankets against the cold night air;
But now that you are tall and out of reach
I fold my hands and cover you with prayers

* * *

Lord, Make my life a window for your light to shine through,
And a mirror to reflect Your love to every one I meet.

* * *

An elderly man astounded every one by his cheerfulness in the Face of physical ailments, family troubles and deferred pleasures. When asked the secret of his cheerful disposition, he replied, "Well, you see, it is like this. The Bible says often, 'And it shall Come to pass, 'never, 'It came to stay.'"

* * *

Hate is like an acid. It can damage the vessel in which it is stored As well as destroy the object on which it is poured.

**-- Selected**